21-02Pg1exHMNWJQEBPR:Layout 1 2/21/23 12:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

21-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 21, పేజీలు : 10+6 వెల : 6.50

తారకరత్నకు కన్నీటి వీడ్కోలు
మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు



5లో

## మోడీకి షాకిచ్చిన మేఘాలయ ముఖ్యమంత్రి



### ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరణ..

**షిల్లాంగ్, ఫిబ్రవరి 20:** ప్రధాని నరేంద్ర మోడీకి మేఘాలయ ప్రభుత్వం షాకిచ్చింది. ఫిబ్రవరి 24న టురలో పిఎం సంగ్మా స్టేడియంలో నిర్వహించే ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరించింది. ఈ స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కాలేదని, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ కూడా అక్కడే ఉందని పేర్కొంది. ప్రధాని సభకు జనం భారీగా తరలివస్తారు కాబట్టి ఈ స్టేడియానికి ఆ సమర్థ్యం లేదని, మెటీరియల్‌కు కూడా భద్రతా ఉండదని వివరణ ఇచ్చింది.
మోడీ సభకు వేదికను మార్చుకుంటే అనుమతి ఇస్తామని మేఘాలయ క్రీడా శాఖ చెప్పింది. అలోత్‌గ్రే క్రికెట్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించు కోవచ్చని పేర్కొంది. ఈ వ్యవహారంపై బిజెపి జాతీయ కార్యదర్శి ఈశాన్య రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ రితురాజ్ సిన్హా స్పందించారు. మోడీ ఎన్నికల ర్యాలీ అనుకున్న తేదీనే జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అయితే వేదిక ఎక్కడనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. మేఘాలయ ప్రజలతో మోడీ మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాక ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. అయితే రెండు నెలల క్రితమే ప్రారంభోత్సవం జరిగిన స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కకపోవడం ఏంటని రితురాజ్ ప్రశ్నించారు.
బిజెపిని చూసి సిఎం కోన్రాడ్ సంగ్మాకు భయమే స్తోందా? అని ఎద్దేవా చేశారు. సభన జరగకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, ఈ సారి ఎన్నికల్లో బిజెపి వేవ్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మేఘాలయతో పాటు నాగలాండ్‌లో ఫిబ్రవరి 27న అసెంబ్లో ఎన్నికలు జరుగను న్నాయి. మరో రాష్ట్రం త్రిపురలో ఫిబ్రవరి 16నే ఓటింగ్ పూర్తయింది. ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు మార్చి 2న వెల్లడికానున్నాయి.

# 'గ్రామకంఠం' ఇళ్లకు పట్టాలు

### ● 2078 గ్రామాల్లో డ్రోన్ సర్వే ● 205 గ్రామాల్లో 8058 మందికి ఆస్తిహక్కు పత్రాలు ● వచ్చే నెలలోనే తొలివిడత పంపిణీ: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామకంఠం పరిధిలో ఇంటి స్థలం, ఇల్లు ఉండి ఎటువంటి హక్కు పత్రాలు లేని యాజమానులకు సిఎం జగన్ ఇచ్చిన హామీని అను సరించి ప్రయోజనం కలిగించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వాటికి కొత్తగా యాజమాన్య హక్కుతో కూడిన ఆస్తి హక్కు ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు సంసిద్ధమవుతుంది. దశలవారిగా ఈ ఏడాది డిసెంబరునాటికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ కంఠాల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసి ఆ పరిధిలోని ఉండే ఇళ్లు, ఇళ్ల స్థలాలకు ఆస్తి ధృవీకరణ పత్రాలు ఇస్తారు.ఇందుకు అనువుగా పంచాయతీ రాజ్‌శాఖ సిఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి ప్రణాళికను సిద్ధం చేసుకుంది. వచ్చే నెల నుంచి గ్రామకంఠం భూముల్లోని ఉన్న హక్కుదారులకు ఆస్తి ధృవీకరణ పత్రాలు అందజేస్తారు. తొలి విడతలో ఇప్పటి వరకు బాపట్ల మినహా25 జిల్లాల పరిధిలోని 205 గ్రామాల్లో 80,58 మంది ఇళ్ల యాజమానులకు ఆస్తి ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు కార్యచరణ రూపొందించింది.
ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఆయా అంశాల్లో పంచాయతీరాజ్ అధికారుల నుంచి సిఎం జగన్ అప్డేట్ సమాచారాన్ని తీసుకుం టున్నారు. గ్రామాల్లోని ఇళ్ల యాజమానుల వారిగా ఆర్ఓఆర్ నోటిఫికేషన్ జారీ ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు అధికారుల నివేదికను అనుసరించి సిఎం జగన్ వెల్లడించారు.ఆ వెంటనే తొలి విడుతగా ఆయా గ్రామాల్లోని సంబంధిత యాజమానులకు ప్రభుత్వ ఆస్తి సర్టిఫికేట్లు జారీ చేస్తుందన్నారు.వచ్చే నెల్లో సిఎం జగన్ చేతుల మీదుగా ఈ పట్టాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు స్పష్టమైన సమాచారాన్ని అందించారు. వైఎస్సాఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమంలో భాగంగా సర్వే అనంతరం గ్రామ కంఠాల్లోని ఇళ్ల సంబంధించి వాటి యాజమానులకు స్థానిక తహసీల్దార్ ద్వారా ఆస్తి ధృవీకరణ పత్రాల జారీకి గత ఏడాదే రాష్ట్ర ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 2,078 గ్రామాల్లోని గ్రామ కంఠాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. ఇందులో 987 గ్రామాల్లో డ్రోన్ సర్వే మ్యాప్ ఆధారంగా క్షేత్రసాయి పరిశీలన(గ్రౌండ్ ట్రూథింగ్) ప్రక్రియ కుడా ముగిసింది.
ఒక్కో ఆస్తికి సంబంధించి సంబంధిత యాజమాని ధృవీకరణ, తదితర ప్రక్రియలన్ని పూర్తియినట్లు సిఎం జగన్‌కు ఇచ్చిన నివేదికల్లో అధికారులు వివరించారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు (మొబైల్ ట్రిబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసు కుని రావాలని అధికారులను ఆదేశించారు. వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు, గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై అధికారుల నుంచి ≫2

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

### ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యం : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలి అభ్యర్థుల ఎంపికలో సమతూకం,సామాజిక న్యాయం పాటించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీల ఎంఎల్‌సీ అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.మొత్తం 18 ఎంఎల్‌సి అభ్యర్థులకుగాను 14 మంది బిసి, ఎస్సీ, ఎస్టీల వర్గాలను ఎంపిక చేసామన్నారు.వారిలోను వర్గాల వారిగా న్యాయం చేసామన్నారు.నలుగురు ఒసి అభ్యర్ధులకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. పదవులు పొందిన వారంతా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో స్థానిక సంస్థలు, ఎంఎల్‌ఎలనుంచి, గవర్నర్ కోటాల నుంచి భర్తీ చేసేందుకు ఎంఎల్‌సి అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.వారిలో 13 మంది బీసీ వర్గాలకు చెందిన వారు కాగా,ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు.మిగిలిన నలుగురు ఓసీ వర్గాల వారున్నారు. వారిలోను ఒక్కో సామాజిక వర్గానికి ఒక సీటు ఇచ్చారు. ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన వారంతా సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో ఒక్కొక్కరుగా కలిసి ధన్యవాదుల తెలిపారు.
ఈ సందర్భంగా వారందరితో సమావేశమైన సిఎం జగన్ మాట్లాడుతూ ఎప్పుడు జరగనంతగా సామాజిక న్యాయాన్ని దేవుడి దయతో మనపార్టీలో మనం చేయ గలుగుతున్నామన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.
అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాముసాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆరు కేటగిరీలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగాల్లో మనం సంచలనాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. వ్యవసాయం.వైద్యరంగాల్లో మనం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాం.గ్రామ సచివాలయ వ్యవస్థ గ్రామీణ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పు అన్నారు.ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనార్టీలకు,మహిళలకు ప్రభుత్వంలోను, మండలి ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.మరో 13,14 నెలల్లో ఎన్నికలు జరగున్నాయి. ఎంఎల్‌సి అభ్యర్థులంతా గెలిచిన తరువాత తమ నిర్దేశిత ప్రాంతాల్లో గడప,గడపకు వెళ్లి పార్టీ చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించాలన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో మనం ≫2

## 18 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక



**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు పోటీ చేసే వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. స్థానిక సంస్థల కోటా నుంచి 9 స్థానాలు, ఎమ్మెల్యే కోటా నుంచి 7, గవర్నర్ కోటా నుంచి రెండు స్థానాలకు పేర్లను వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి సోమవారం వెల్లడించారు.
సామాజిక సమీకరణలు, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీ అధినేత, సిఎం జగన్ ఈ పేర్లు వారిని అభ్యర్థులుగా ఖరారు చేసారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ సాధికారత సాధించాలన్న లక్ష్యంతోనే జగన్ ముందుకు వెళ్తున్నారన్నారు.
వైఎస్సార్సీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సంస్థల కోటా నుంచి నర్తు రామారావు (శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పు గోదావరి), వంకా రవీంద్రనాథ్ (పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్ (పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్ (శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్రహ్మణ్యం (చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బా ≫2

## ఎస్పీ కార్యాలయం ముందే తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

**కడప క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తమను తమ కుటుంబ సభ్యులను తాళ్లప్రొద్దుటూరులో పనిచేస్తున్న హోంగార్డు తిరుపాల్ కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడడంతో పాటు మానసికంగా వేధిస్తున్నాడంటూ రైల్వే కొండాపురం బుక్కపట్నం గ్రామానికి చెందిన రొద్దంగాళ్ల చిన్న బాలయ్య(35), అతని తల్లి మేరి, భార్య, అతని పిల్లలు సోమవారం స్థానిక పోలీసు కార్యాలయం ఆవరణలో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలోకి సోమవారం ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులతో పాటు వచ్చారు. కుమారుడు చిన్నబాలయ్య, అతని తల్లి మేరీ కిరోసిన్ శరీరంపై పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా అక్కడే విధులను నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారిని అడ్డుకున్నారు. నీళ్లు పోసి వారి ప్రయత్నాలను విరమింపజేశారు. వెంటనే వారిరువురిని ఎస్పీ అన్బురాజన్ వద్దకు తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు మొదట కడప శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుడు చిన్న బాలయ్య మీడియాతో మాట్లాడారు. తాను కొండాపురం మండలం సుగుమంచిపల్లెలో నివాసం ఉంటానని, తమకు కేటాయించిన స్థలాన్ని చూసుకునేందుకు ఈనెల 12న తాను వెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న హోంగార్డు తిరుపాల్, ≫2

## టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరుల వీరంగం

### రాళ్ల దాడిలో గన్నవరం సిఐకి గాయాలు



టిడిపి కార్యాలయం ఆవరణలో కారుకు నిప్పు పెట్టిన దృశ్యం

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే కృష్ణాజిల్లాలోని గన్నవరం పట్టణం సోమవారం సాయంత్రం వైఎస్సార్సీ శ్రేణుల దాడులతో ఒక్కసారిగా రణరంగంగా మారిపోయింది. సోమవారం సాయంత్రం కొందరు వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరులు టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేయటంతోపాటు కార్యాలయం అవరణలో నిలిపి ఉన్న కార్ల అద్దాలను పగులగొట్టి ఓకారుకు నిప్పుపెట్టారు. ప్రశాంతతకు మారుపేరైన గన్నవరంలో ఒక్కసారిగా జరిగిన ఈఘటనలతో ప్రజలు భయాందోళనలకు లోనయ్యారు. దీంతో గన్నవరంలో తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకు ఆరోపణలు ప్రత్యారోపణలు, దూషణలతో సాగుతున్న గన్నవరం రాజకీయం ఒక్కసారిగా టిడిపి కార్యాల ≫2



## యుద్ధభూమి ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన

**క్యీవ్, ఫిబ్రవరి 20:** రష్యా దండయాత్రతో రక్తమోడుతున్న దేశంలో హటాత్తుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు జోబైడెన్ పర్యటించడం ప్రపంచ దేశాలను ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. హఠా త్తుగా ఉక్రెయిన్ అధ్యక్ష భవనంలో ప్రత్యక్షం అయిన జోబైడెన్ జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అంతేకాకుండా 50కోట్ల డాలర్ల అమెరికా సాయం ప్రకటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా జోబైడెన్ పర్యటించి జెలన్‌స్కీకి తమ మద్దతును ప్రకటించడంతోపాటు భవిష్యత్తులో కూడా ≫2





సోమవారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతంపలుకుతున్న కళాకారులు

# వ్యూహాత్మకంగా వైఎస్సార్సీ అడుగులు

## స్థానిక సంస్థల కోటాలో మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో దివంగత నేత మాజీ ఎంపి గంగాధర్‌కు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంతో చరిత్ర ఉంది. బోయ సామాజిక వర్గానికి చెందిన గంగాధర్ పలు సార్లు హిందూపురం ఎంపిగా ఎన్నికై సంచలనమైన విజయాలు సాధించారు. ఎంపిగా ఒకవైపు అనంత కరువు నివారణకు పోరాడుతూ మరోవైపు టిడిపి నేత దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్రపై పోరాటాలు చేశారు. టిడిపి హయాంలో దౌర్జన్యాలను అడుగడుగునా ఎండగట్టేందుకు తన శక్తినంతా సమీకరించి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉద్యమాలు చేసి అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఇతర కుటుంబ సభ్యులు ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపిలో ఉన్నారు. ఒకవైపు గంగాధర్ పోరాటాలను గుర్తిస్తూ రాయలసీమ జిల్లాల్లో వాల్మీకులకు అండగా నిలిచేందుకు మాజీ ఎంపి గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను స్థానిక సంస్థల కోటాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన సానిపల్లి గంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్సీ ఎంపికచేయడంపట్ల ఆ సామాజికవర్గంలో ఆనందం వ్యక్తమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలు, కడప జిల్లాల్లో వాల్మీకుల బలమైన ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ భర్త గంగాధర్ హిందూపురం లోక్ సభ స్థానం నుంచి పలు సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచారు.మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హవా జరిగిన సమయంలో కూడా గంగాధర్ తనదైన శైలిలో పోరాడి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షులుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1989, 1991, 1998లలో ఎంపిగా గంగాధర్ గెలుపొందారు. దివంగత ఎంపిలు గంగాధర్, అనంత వెంకటరెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ హయాంలో అనంతపురం జిల్లాలో కరువు నివారణ పథకం అమలు అయ్యే విధంగా కేంద్రం నుంచి కోట్లాది రూపాయలు వచ్చే విధంగా గట్టిగా కృషి చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో మంచి సంబంధాలు పెట్టుకుని ఎస్.గంగాధర్ తదితర ప్రజా ప్రతినిధులు అనంత కరువు నివారణ కోసం ఇతర అభివృద్ధి పథకాలు అమలు అయ్యేందుకు గట్టిగా పని చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి గంగాధర్, ఎంతో ఘనచరిత్రను దృష్టిలో ఉంచుకుని వాల్మీకుల్లో ఆ కుటుంబానికి ఉన్న పేరును దృష్టిలో ఉంచుకుని ప్రసు_తం ఎమ్మెల్సీ కోటాలో స్థానిక సంస్థల తరుపున వైసీపీ తరుపున పోటీ చేసేందుకు సానిపల్లి మంగమ్మను ఎంపిక చేశారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ, ఇతర కుటుంబ సభ్యులు చురుగ్గా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికచేయడంపట్ల వైఎస్సార్సీ నాయకులు, బోయ సామాజిక వర్గాల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

# 'గ్రామకంఠం' ఇళ్లకు పట్టాలు

>>సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంబర న్యాయస్థానాలంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు. దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి, వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు. సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు. వివాదాల పరిష్కారంలో కూడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్నీ ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందే అన్నారు. దీనివలన పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కూడా వస్తుందన్నారు.సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు.ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 150కిపైగా డ్రోన్లు సర్వేయమన్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటి వరకు సుమారు 7500లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు.డ్రోన్లు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలికాప్టర్లు, విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా సుమారు 2000 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్టు అధికారులు నివేదించారు. ప్రతినెలా 13,335 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఈ నెలలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు అధికారులు,సర్వేసిబ్బందికి సంపూర్ణంగా సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.ఇందులో ఇప్పటికే 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని ప్రాంతాలు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దుల నిర్ధారణ యజమానులకు హక్కుపత్రాలు అందించడం ద్వారా భూ రికార్డుల ప్రక్షాళనకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈసర్వే కోసం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధులకొరత లేకుండా చూడాలన్నారు. సర్వే తరువాత అన్ని టికి పక్కగా హద్దులు చూపాలన్నారు. గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.

రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్ఓ, ఒక వీఆర్ఏతో కూడిన బృందాలను ఏర్పాటుచేయాలన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి వచ్చేవిధంగా ప్రభుత్వం యోచిస్తోందన్నారు.ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్తిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాల గురైతే యజమాని ఎలాంటి బాధలను అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. యుద్ధం చేసినట్టుగా రాష్ట్రము, దేవుళ్ల ఆదుర్తలేకున్న పస్తాయని, అలాగే ఈభూరుజులను సాగనివ్వకుండా చేసేందుకు కొన్ని శక్తులు వస్తాయని అవి ఏమిటో మీకు వివరంగా చెప్పనవసరం లేదంటూ చమత్కరించారు. ఈ ఏడాది జూలైనాటికి 51 గ్రామ సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ సేవలు అందుబాటులోకి చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా 1.26లక్షల కిలో మీటర్ల ఏరియా రాష్ట్రంలో 17,460 గ్రామాలు,47,861 ఆవాసాల(హ్యాబిటేషన్స్)కు సంబంధించి సమగ్ర సర్వేకు ప్రామాణిక యాజమాన్య విధానం(ఎస్ఓపీ)ని రూపొందించినట్లు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు.



నాగ్‌పూర్‌లో సోమవారం పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# జోబైడెన్ పర్యటన

>> అగ్రరాజ్యం అండదండలుంటాయని వెల్లడించారు. అంతేకాకుండా అమెరికా మద్దతు తోపాటు ఇతర మిత్రదేశాలనుసైతం ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేలా బైడెన్ చేసిన కృషితో జెలెన్‌స్కీతన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉక్రెయిన్ నేలపై జెలెన్‌స్కీతో కలిసి నడవడం రష్యాకు ఎంతమాత్రం మింగుడుపడనిఅంశం. రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత గడచిన ఏడాదిలో వేలాదిగా ఉక్రెయిన్ దళాలు పౌరులు చనిపోయారు. లక్షలాదిమంది శరణార్థులుగా ఇతర దేశాలకు తరలిపోయారు. అంతేకాకుండ ఆఉక్రెయిన్‌కు వేల కోట్ల డాలర్ల మౌలికవనరుల నష్టం జరిగిం దని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. యుద్ధం ఆరంభం అయిన తర్వాత మొదటిసారిగా అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌నేలపై అడుగు పెట్టడం ఉక్రెయిన్‌కు నైతికమద్దతును ఇచ్చినట్లయింది.

క్యీవ్ నగరాన్ని సత్వరమే స్వాధీనంచేసు కోగలమన్న రష్యా అధ్యక్షుడి పుతిన్ వ్యాఖ్య లకు ధీటుగా పోరాటంచేసేందుకుగాను ఇపుడున్న వనరులతోపాటు నిరంతరం వనరులు అందించేందుకు అమెరికా సంసిద్ధత వ్యక్తంచేస్తోంది. అగ్రరాజ్యాల్లోని బూమినుంచి గగనతలానికి ప్రయోగించే వ్యవస్థలను ఉక్రెయిన్‌కు అందిస్తున్నా యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో అమెరికా అధ్యక్షుడు స్వయంగా పర్యటించడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేయ డంతోపాటు తీవ్ర చర్చలకు తావిస్తోంది. ఎలాంటి ముందస్తుప్రకట నలు లేకుండా ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటనకు వచ్చిన బైడెన్ అక్కడిపరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకున్నారు.

## సంక్షేమ హాస్టళ్లు,గురుకుల ఆశ్రమాల

# విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమ హాస్టళ్లు,గురుకుల ఆశ్రమాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.బీసీ,ఎస్సీ.ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళ. గురుకుల ఆశ్రమాల్లో విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ డైట్‌పెంపు చార్జీల ఉత్తర్వులను జారీ చేసారు.3,4 తరగతుల డైట్‌చార్జీలు నెలకు రూ.1150కి పెంచారు.5 నుండి 10వ తరగతివిద్యార్థులకు రూ.1400లకు పెంచారు. ఇంటర్ ఆపై విద్యార్థులకు డైట్ చార్జీలు రూ.1600లకు పెంచారు.డైట్ చార్జీలతో పాటు విద్యార్థులకు నెల,నెల ఇచ్చే కాస్మోటిక్ చార్జీలను పెంచారు.

# అభ్యర్థుల ఎంపిక

>> రెడ్డి (కడప), ఎ.మధుసూదన్ (కర్నూలు), ఎస్.మంగమ మ్మ(అనంతపురం)లను అభ్యర్థులుగా ప్రకటించారు. ఎమ్మెల్యే కోటా నుంచి పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం),పోతుల సునీత (బాపట్ల),కోలా గురువులు(విశాఖపట్టణం),బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ),జయమంగళ వెంకటరమణ (ఏలూరు), చంద్రగిరి ఏసురత్నం (గుంటూరు), మర్రి రాజశేఖర్(పల్నాడు) అభ్యర్థులుగా ప్రకటించారు, గవర్నర్ కోటా నుంచి కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు), కర్రి పద్మశ్రీ (కాకినాడ)లను నామి నేట్ చేస్తారు.

# సామాజిక న్యాయం

>>175కి 175 స్థానాల్లో గెలవాలన్నారు.మనమంతా కలిసి పనిచేస్తే ఇది సాధ్యమన్నారు.ప్రజలు మనతో ఉన్నారన్నారు.ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన నర్తు రామారావు(శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పుగోదావరి),వంకా రవీంద్రనాథ్( పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్(పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్(శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్రహ్మణ్యం(చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి (కడప),ఎ.మధుసూదన్(కర్నూలు),ఎస్.మంగమ మ్మ(అనంతపురం),పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం), పోతులసునీత(బాపట్ల), కోలా గురువులు(విశాఖపట్టణం),బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ), జయమంగళ వెంకటరమణ(ఏలూరు),చంద్రగిరి ఏసురత్నం(గుంటూరు),మర్రి రాజశేఖర్(పల్నాడు), కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు),కర్రి పద్మశ్రీ(కాకినాడ) తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

>> ఇంకా ఇద్దరు డిపార్ట్‌మెంటు వారు వచ్చి తనపై దాడి చేశారన్నారు. పోలీసు వారు తన సెల్‌ఫోన్‌ను లాక్కొని దాడి చేయడమే కాక తమను బెదిరించారన్నారు. తనకు, తన కుటుంబానికి జరిగిన అన్యాయంపై తట్టుకోలేక కడపకు వచ్చి ఉన్నతాధికారులతో చెప్పుకుందామని ఆవేదన చెందాననీ, ఈనెల 13న తన భార్యతో పాటు కొండాపురం నుంచి రైలులో కడప రైల్వేస్టేషన్‌కు వచ్చి అక్కడ తాను వాస్మోల్ సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డానని తన భార్య గమనించి రిమ్స్‌కు 108 వాహనంలో తీసుకెళ్లి చేర్పించిందన్నారు. తరువాత ఈనెల 17న పోలీసు అధికారులు రిమ్స్‌కు వచ్చి విచారించుకుని వెళ్లారన్నారు. తరువాత తాళ్ల ప్రొద్దుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారన్నారు. తిరుపాల్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేయాల్సింది ఉండగా కేవలం హోంగార్డు తిరుపాల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. తమకు అన్యాయమే జరుగుతుందని భావించి తాను, తమ కుటుంబ సభ్యులతో పాటు వచ్చి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకునేందుకు ప్రయత్నించామన్నారు. సంఘటన జరిగిన వెంటనే వారిని రిమ్స్‌కుతరలించారు. రిమ్స్‌కు కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్‌విచ్చేసి వార్డులో చికిత్స పొందుతున్న చిన్న బాలయ్య, అతని తల్లి మేరీ కుటుంబసభ్యులను విచారించి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# వంశీ అనుచరుల వీరంగం

>>యంపై దాడుల వరకు వెళ్ళింది. ఈగోడవల్లో ఇరువర్గాలు రాళ్లదాడికి దిగటంతో గన్నవరం సిఐ కనకరావు తలకు గాయం కాగా మరో పాత్రికేయునికి గాయాలు అయ్యాయి. గత మూడు నాలుగు రోజులుగా టిడిపి నాయకులు ఎమ్మెల్యే వంశీమోహన్‌ల మధ్య రాజకీయ విమర్శలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఆదివారం టిడిపి నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి వంశీమోహన్‌పై పలు ఆరోపణలు చేసారు. దీంతో సోమవారం ఉదయం గన్నవరంలోని టిడిపి రాష్ట్రకార్యదర్శి దొంతు చిన్నా ఇంటిపైకి కొందరు వైఎస్సార్సీ కార్యకర్తలు, వంశీ అనుచరులు వెళ్లి తమ నాయకుడిపై ఆరోపణలు చేస్తావా అంటూ కేకలు వేసి, బూతులు తిట్టి వెళ్లిపోయారు. ఈఘటనపై సోమవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు పట్టాభి, కొల్లు రవీంద్రలు టిడిపి కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి వంశీ అనుచరుల అగడాలను సహించేది లేదని, రాజకీయ విమర్శలకు వ్యక్తిదాడులకు దిగటం సరికాదంటూ ఖండించారు. అనంతరం కొల్లు రవీంద్ర వెళ్లిపోగా, ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పట్టాభి ఇతర నాయకులు గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు బయలుదేరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగానే సుమారు 50మందికి పైగా వంశీ అనుచరులు కర్రలు, రాళ్లు చేతపట్టుకుని వచ్చి టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తుండగా గన్నవరం సిఐ కనకారావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని విధ్వంసకాండకు పాల్పడుతున్న వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న మూడు కార్ల అద్దాలను పగులగొట్టడంతోపాటు, సందీప్ అనే నాయకుడికి కారుకు నిప్పు పెట్టి వెళ్లిపోయారు. పార్టీ కార్యాలయంపై దాడులు జరుగుతున్న విషయం గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పట్టాభి తదితర నాయకులకు తెలియటంతో తిరిగి టిడిపి కార్యాలయానికి చేరుకుని కార్యాలయాన్ని పరిశీలిస్తుండగా గన్నవరం డిఎస్పీ విజయపాల్ వచ్చారు. దీంతో పోలీసులు డౌన్ డౌన్ అంటూ ఆయనను కార్యాలయంలోకి రావద్దంటూ నినాదాలు చేసారు. అనంతరం టిడిపి కార్యాలయం ఎదురుగా జాతీయరహదారిపై భైటాయించి నిరసన తెలిపారు. పోలీసులు టిడిపి నాయకులను కార్యకర్తలను అక్కడి నుండి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా వై.సి.పి కార్యకర్తలు, వంశీముఖ్య అనుచరులు, ఇతర అనుచరులు రాడ్లు, కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్డుపై ధర్నా చేస్తున్న టిడిపి నాయకులపైకి రాళ్ల దాడికి దిగారు. ఈరాళ్ల దాడిలో గన్నవరం సిఐ కనకారావు తలకు గాయం కావటంతో పోలీసులు మోటారు సైకిల్‌పై ఆయనను వైద్యశాలకు తరలించారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు పట్టాభిని బలవంతంగా కారులో ఎక్కించి ఎస్కార్టు సాయంతో విజయవాడ తరలించారు. ఈతతంగం జరుగుతుండగానే పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పట్టాభి కారుని కొందరు ధ్వంసం చేసారు. కాగా పోలీసుల సమక్షంలోనే టిడిపి కార్యాలయం ధ్వంసం చేయటం దారుణమని పలువురు టిడిపి నాయకులు పోలీసుల వైఖరిని ఖండించారు. విధ్వంస కారులు కార్యాలయంలోని ఫర్నిచర్, అద్దాలు పగుల గొడుతుంటే పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేయకుండా బతిమాలాడి పంపించటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరావు విమర్శించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆయన గన్నవరం చేరుకుని వంశీ అనుచరుల ఆగడాలను ఖండించారు. పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ జరిగిన విధ్వంసం సంగతి తెలిసిన వెంటనే హుటాహుటిన గన్నవరం చేరుకున్నారు. వంశీ అనుచరుల ఆగడాలను సహించేది లేదన్నారు. పోలీసుల తీరును ఖండించారు. గన్నవరం నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగటం ఇదే తొలిసారి.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 667114
2nd Prize Rs.7000/- 38641
3rd Prize Rs.3500/-
12701 13430 21623 21691 47989
48337 60080 67808 80297 98889
4th Prize Rs.200/-
0520 2200 3576 4363 5039 6564 7032
7279 7850 9145
5th Prize Rs.100/-
0376 1055 1641 1938 2052 2352 3219
3973 4206 4343
6th Prize Rs.50/-
0086 1665 3597 4909 5836 7587 9227
0093 1924 3635 4922 5862 7863 9327
0216 1928 3700 4976 6008 7982 9515
0346 1952 3842 5024 6042 8191 9637
0648 2233 4050 5072 6406 8423 9769
0659 2260 4080 5319 6630 8456 9801
0665 2502 4163 5379 6745 8527 9830
0754 2642 4229 5426 6803 8572 9884
0823 2844 4342 5487 7196 8649 9904
0910 2865 4451 5504 7229 8810 9965
0937 3130 4555 5524 7278 8856
1076 3292 4725 5570 7318 9074
1255 3347 4745 5649 7354 9108
1355 3485 4892 5670 7569 9192
1634 3586 4902 5817 7583 9197

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 329697
2nd Prize Rs.7000/- 88499
3rd Prize Rs.3500/-
25761 28495 37455 45408 45416
59417 76810 79303 85778 95823
4th Prize Rs.200/-
1930 2565 2714 5088 5413 5598 6866
6924 7299 9325
5th Prize Rs.100/-
1135 1624 2557 3858 5151 5203 7618
8404 8618 9216
6th Prize Rs.50/-
0035 1371 3189 4898 6398 7213 8938
0047 1446 3228 5020 6462 7246 9137
0049 1593 3240 5234 6491 7255 9195
0055 1659 3432 5244 6548 7314 9226
0078 1879 3471 5317 6566 7507 9333
0440 2092 3565 5322 6576 7546 9370
0736 2115 3589 5535 6609 7567 9432
0800 2279 3739 5648 6676 7596 9763
0942 2570 3783 5729 6790 7687 9972
0960 2664 4023 5868 6848 7757 9995
1084 2768 4273 5908 6925 7888
1299 2853 4283 5917 6935 7904
1325 2938 4429 5966 6974 8158
1335 3030 4628 6006 6988 8373
1355 3075 4892 6327 7193 8379

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 878529
2nd Prize Rs.7000/- 27626
3rd Prize Rs.3500/-
08430 14690 24156 34231 50063
53346 57736 92055 92346 92600
4th Prize Rs.200/-
0894 1242 1693 2203 3012 3446 3920
3988 4212 6957
5th Prize Rs.100/-
0275 0326 0765 3450 6767 6959 7066
7106 7318 7895
6th Prize Rs.50/-
0078 1617 2603 3816 5731 7749 8826
0195 1746 2659 3859 5820 7782 8879
0218 1761 2749 4009 6329 7903 9074
0450 1774 2762 4084 6346 8184 9175
0478 1782 2812 4188 6464 8204 9224
0626 1861 2873 4221 6734 8252 9378
0716 1904 2892 4423 6748 8260 9393
0730 2011 3042 4440 6754 8290 9742
0794 2067 3059 4692 6869 8351 9859
0823 2297 3266 5197 6883 8368 9931
0830 2404 3387 5230 7003 8532
1045 2476 3497 5435 7015 8563
1197 2488 3571 5499 7020 8611
1438 2502 3604 5573 7253 8638
1614 2519 3671 5669 7331 8733

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 645172
2nd Prize Rs.7000/- 72977
3rd Prize Rs.3500/-
10832 29816 35915 40600 42776
60650 70111 73454 84391 86439
4th Prize Rs.200/-
1236 1969 2990 4266 4416 5162 6425
6572 6903 9024
5th Prize Rs.100/-
1195 1509 1909 2775 4563 5153 6788
6812 7337 9876
6th Prize Rs.50/-
0205 1429 2783 4423 6369 7551 9258
0371 1540 3044 4522 6394 7618 9287
0374 1606 3249 4570 6418 7863 9443
0499 1642 3273 4634 6422 8069 9495
0528 1668 3404 4636 6604 8106 9544
0657 1741 3537 4824 6749 8162 9564
0719 1934 3548 5042 6758 8299 9618
0799 1957 3727 5123 6770 8320 9620
0980 2045 3802 5209 6781 8510 9836
1020 2065 3824 5420 6828 8554 9957
1113 2107 3896 5621 6913 8640
1134 2201 3931 5720 7087 8799
1190 2308 4122 5907 7251 8942
1229 2568 4207 6260 7468 9034
1235 2748 4396 6347 7531 9068

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 234781
2nd Prize Rs.7000/- 74621
3rd Prize Rs.3500/-
01896 12441 21470 27112 27589
38952 54254 78983 79726 93443
4th Prize Rs.200/-
2977 3845 4675 5126 6783 8096 9037
9452 9782 9940
5th Prize Rs.100/-
0229 1605 2718 3165 4958 5464 6143
6507 9232 9985
6th Prize Rs.50/-
0038 1383 2794 4527 5349 7476 9171
0045 1409 2820 4699 5485 7503 9207
0115 1526 3076 4790 5567 7565 9218
0130 1575 3399 4832 5610 7795 9296
0371 1634 3558 4837 5866 7942 9392
0626 1707 3614 4918 6100 7944 9511
0713 1733 3690 4933 6184 7954 9543
0747 1767 3737 4985 6541 8054 9775
0757 1987 3818 5008 6579 8307 9923
0791 2114 3972 5009 6721 8499 9937
0935 2174 3990 5093 6800 8626
1002 2258 4125 5122 6937 8665
1210 2303 4191 5254 7222 8826
1244 2591 4292 5325 7253 8861
1255 2645 4436 5331 7361 9046

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 457936
2nd Prize Rs.7000/- 53109
3rd Prize Rs.3500/-
12108 33318 60548 61673 68137
72376 75520 84165 95204 95501
4th Prize Rs.200/-
1634 1796 1868 3850 3923 3943 7610
7836 9495 9516
5th Prize Rs.100/-
2284 2655 5868 6132 6270 6637 6840
8119 8718 9418
6th Prize Rs.50/-
0067 1153 2559 4323 6038 7417 8648
0137 1371 2725 4449 6245 7532 8672
0440 1376 2759 4537 6266 7579 8721
0684 1426 2863 4582 6371 7602 9027
0696 1435 3158 4717 6376 7704 9157
0701 1441 3360 4751 6523 7770 9165
0803 1457 3377 4896 6656 8029 9273
0882 1674 3544 4923 6671 8045 9347
0907 1778 3553 5070 6904 8152 9994
0926 1783 3576 5321 6997 8214 9997
0947 1851 3939 5567 7070 8438
1025 1931 3950 5630 7082 8487
1045 2213 4001 5754 7228 8624
1060 2394 4197 5796 7249 8633
1106 2521 4207 5967 7303 8644

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 251912
2nd Prize Rs.7000/- 48462
3rd Prize Rs.3500/-
14610 26946 33935 38244 39202
52787 70416 74311 76212 85196
4th Prize Rs.200/-
0667 0890 1744 2392 2662 3872 4058
8253 8820 9567
5th Prize Rs.100/-
0065 1874 2017 2865 6084 6698 7839
8038 8214 9235
6th Prize Rs.50/-
0052 1890 3774 5400 7013 8618 9273
0225 2070 3850 5410 7173 8696 9353
0231 2089 3851 5431 7249 8705 9389
0250 2113 3984 5519 7378 8892 9410
0355 2261 3997 5660 7459 8953 9415
0433 2368 3999 5702 7465 8973 9516
0499 2735 4252 5727 7682 9006 9547
0668 2847 4421 5785 7959 9047 9837
0745 3066 4456 5907 7993 9070 9848
0762 3097 4544 6042 8028 9095 9870
0769 3127 4786 6175 8181 9129
0849 3182 4821 6380 8202 9150
1223 3185 4844 6649 8233 9190
1486 3275 5128 6709 8495 9221
1879 3631 5235 6981 8605 9239

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 679983
2nd Prize Rs.7000/- 84050
3rd Prize Rs.3500/-
06702 09284 24050 25339 50682
51997 73781 82577 92233 95533
4th Prize Rs.200/-
1271 4077 4983 6252 6948 7778 7852
9124 9784 9916
5th Prize Rs.100/-
1007 1817 1927 1948 3171 4183 5324
5672 6041 8268
6th Prize Rs.50/-
0035 1841 3810 5052 6867 7819 9457
0335 1918 3892 5064 6954 8049 9536
0365 2103 4006 5252 6988 8110 9649
0491 2146 4011 5390 7007 8151 9753
0695 2347 4040 5461 7052 8181 9863
0766 2615 4255 5731 7163 8214 9886
0801 2846 4302 6138 7323 8256 9891
0930 2890 4320 6192 7385 8273 9904
1207 3142 4359 6210 7479 8293 9915
1391 3236 4427 6298 7609 8350 9925
1648 3241 4430 6347 7631 8372
1660 3305 4567 6429 7644 8433
1689 3443 4722 6559 7710 8628
1706 3532 5009 6583 7795 8864
1787 3739 5021 6795 7814 9349

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 946719
2nd Prize Rs.7000/- 35207
3rd Prize Rs.3500/-
21991 33591 37559 38136 45937
50711 55614 69442 72165 80365
4th Prize Rs.200/-
1085 1767 1795 2300 3626 4265 6410
7717 7868 8722
5th Prize Rs.100/-
0801 0860 0927 1568 3842 3850 5589
5891 6107 9668
6th Prize Rs.50/-
0089 1468 2606 3776 4983 7378 8594
0293 1540 2648 3971 5049 7474 8629
0357 1590 2661 4037 5766 7498 8881
0381 1665 2671 4079 5912 7646 9032
0402 1700 2729 4118 6133 7660 9136
0501 1721 2774 4172 6294 7809 9453
0523 1883 2860 4191 6390 7860 9657
0770 2013 2883 4299 6508 7968 9779
0874 2024 2964 4322 6523 7971 9888
1124 2151 3051 4331 6541 8046 9977
1128 2242 3075 4433 6678 8057
1217 2316 3429 4561 6939 8173
1291 2347 3619 4582 7113 8273
1341 2370 3638 4667 7201 8520
1444 2378 3653 4906 7298 8591

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 965813
2nd Prize Rs.7000/- 42103
3rd Prize Rs.3500/-
00997 10148 16500 18527 23894
47211 71948 76470 94229 97604
4th Prize Rs.200/-
0104 1527 1546 2119 5365 5962 6452
6935 8149 9381
5th Prize Rs.100/-
0592 0619 0885 1166 1273 1753 3659
4632 4735 7416
6th Prize Rs.50/-
0059 1654 3076 5082 6591 7331 8823
0091 1688 3212 5166 6619 7629 9139
0128 1732 3503 5191 6623 7713 9211
0251 1751 3597 5228 6634 7761 9236
0326 1858 3623 5565 6704 8056 9258
0510 1892 3626 5578 6759 8140 9304
0533 2029 3767 5618 6767 8151 9429
0800 2144 3922 5624 6809 8253 9662
0841 2405 4043 5682 6873 8270 9838
1177 2537 4494 5772 6954 8334 9891
1251 2543 4517 5900 6960 8366
1262 2690 4533 6091 7007 8388
1422 2823 4761 6134 7255 8553
1511 2980 4799 6517 7313 8564
1579 3071 4875 6577 7328 8694

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 527744
2nd Prize Rs.7000/- 62826
3rd Prize Rs.3500/-
16110 27210 38423 49341 49563
51644 73700 84896 84976 95763
4th Prize Rs.200/-
0512 0788 3122 4586 5078 6339 7668
7837 8563 9965
5th Prize Rs.100/-
0227 0694 1196 2958 3061 3617 5101
5981 7394 7935
6th Prize Rs.50/-
0004 1543 3199 4158 5837 7496 8829
0061 1709 3261 4358 5908 7529 9096
0417 1776 3343 4450 6045 7671 9138
0434 1931 3381 4459 6177 7735 9143
0456 1958 3518 4461 6229 7751 9164
0606 1983 3546 4635 6267 7774 9180
0651 2138 3550 4704 6290 7778 9263
0667 2145 3585 4733 6498 7852 9346
0668 2336 3720 4806 6573 7993 9881
0843 2350 3799 4823 6774 8051 9920
1123 2514 3826 4901 6779 8122
1151 2566 3827 4949 6931 8584
1191 2800 3961 5375 7317 8699
1292 2804 3975 5611 7427 8748
1394 3179 4038 5646 7442 8791

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 126128
2nd Prize Rs.7000/- 94910
3rd Prize Rs.3500/-
15230 15879 26538 37295 48621
59838 61521 72250 83544 94218
4th Prize Rs.200/-
0804 4185 4339 5639 6210 7300 7589
7804 8449 9808
5th Prize Rs.100/-
0150 0205 1270 2155 2476 3095 6007
7050 8456 9148
6th Prize Rs.50/-
0003 1507 3781 5057 6621 7861 9258
0177 1533 3803 5092 6626 7976 9449
0183 1709 3858 5102 6885 8054 9655
0355 1794 3980 5277 6891 8117 9667
0415 1825 4051 5293 6897 8318 9676
0577 2515 4195 5294 7292 8359 9726
0619 2614 4292 5644 7318 8384 9821
0825 2701 4311 5741 7356 8395 9875
0846 2937 4404 5796 7366 8417 9923
0894 3201 4501 5853 7430 8484 9958
0991 3241 4616 6101 7440 8582
1249 3381 4658 6250 7518 8611
1262 3427 4853 6330 7577 8812
1362 3463 4866 6349 7620 8990
1374 3717 4930 6365 7746 9042

## వారం - వర్జ్యం

21-2-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం
పాడ్యమి ఉ.11-15; శతభిషం ఉ.11-14
వర్జ్యం సా.05-17 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సౌఖ్యం. శారీరక, మానసిక అలసట ఉంటుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వృథా ఖర్చులుంటాయి. ఓర్పు అవసరం.

**మకరం:** కుటుంబ ఖర్చులు అధికం. ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

21-02Pg3exHMNWJQER:Layout 1 2/21/23 12:18 AM Page 1





## త్రిశూలస్నానంతో ముగిసిన కపిలేశ్వర బ్రహ్మోత్సవాలు

### భక్తులు పుణ్యస్నానాలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం వైభవంగా త్రిశూలస్నానంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ పవిత్ర సమయంలో పెద్దసంఖ్యలో భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు.

బ్రహ్మోత్స వాల్లో చివరగా శాస్త్రోక్తంగా స్వామి వారికి త్రిశూలస్నానం చేయడం సాంప్రదాయం. ఉదయం 7గంటల నుంచి 9వరకు శ్రీనటరాజ స్వామి సూర్యప్రభ వాహనంపై నగరంలోని అన్నారావు కూడలి వరకు వెళ్ళి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులిచ్చి పూజలు చేశారు. ఉదయం 9గంటలకు త్రిశూలస్నానం చేయించారు. ఇక్కడ త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు.

పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కళశాభిషేకం నిర్వహించారు. చివరగా రాత్రి రావణాసుర వాహనసేవలో సోమస్కంద మూర్తి ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ ఎఇఒ పార్థసారథి, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, భక్తులు పాల్గొన్నారు.



## కొండపై రాజకీయాలు మాట్లాడను!

### హోంమంత్రి డాక్టర్ వనిత

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని, ఆశీస్సులందుకోవడానికి వచ్చానని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఆధ్యాత్మికక్షేత్రంలో కొండపై రాజకీయాలు మాట్లాడబోనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారన్నారు. ఎంతోమంది పేదలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, జగనన్న ప్రభుత్వానికి మరింత సహకారం అందించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. పూర్తిగా రెండురోజులు తన పర్యటన దైవదర్శనానికేకేటాయిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి డాక్టర్ వనితకు టిటిడి అధికారులు,పోలీసు అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ఆమె తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆమె వేకువజామున స్వామి వారి సుప్రభాతసేవలోనూ పాల్గొని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# షార్ నుంచి మార్చిలోనే ఒన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం

## ఇది రెండవ ఎల్‌విఎం3 వాణిజ్య రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మార్చి నెలలో 36 ఒన్‌వెబ్ సంస్థకు చెందిన ఉపగ్రహాల ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎల్‌విఎం3 భారీ రాకెట్ ద్వారా ఈ కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. గత ఏడాది అక్టోబర్ 23న మన ఎల్‌విఎం3 ద్వారా 36 ఒన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను మొదటి విడతగా విజయవంతంగా కక్ష్యకు చేర్చారు. ఆ ఉత్సాహంతో మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ప్రయోగించనున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ (ఒన్‌వెబ్) సంస్థ లోఎర్త్ ఆర్బిట్‌లోకి ఏకంగా 648 ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని కంకక్షం కట్టుకుంది. అందులోభాగంగా ఇప్పటికి పలు అంతరిక్ష ప్రయోగ కేంద్రాలనుంచి తమ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించి ఉంది. ఆ మధ్య ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పలు దేశాల నుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కొన్న కారణంగా యుకెకు రష్యావారి అంతరిక్ష ప్రయోగ సేవలు నిలిచిపోయాయి. అనంతరం 72 ఉపగ్రహాలను యుకె వారి కక్ష్యలోకి ప్రవేశ



పెట్టేందుకు ఒన్‌వెబ్ సంస్థ ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించే విధంగా, తద్వారా ఇస్రో, ఎన్ఎస్ఐఎల్‌కు వాణిజ్య లాభాలు అందేలా ఈ ఒప్పందం ఉంది. ఇందులో భాగంగా గత అక్టోబర్‌లో ప్రయోగించిన 36 ఉపగ్రహాల ప్రయోగ విజయంతో మరో 36 ఉపగ్రహాలను మన ఎల్‌విఎం3 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ద్వారా మార్చిలో ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఇటీవల ఎస్ఎస్ఎల్‌వి సిరీస్‌లో తొలి విజయాన్ని అందుకున్న ఇస్రో రెట్టించిన ఉత్సాహంతో భారీ రాకెట్ ఎల్‌విఎం3 ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ ప్రయోగ విజయం తర్వాత షార్ నుంచి ఈ ఏడాది మరిన్ని ఉపయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగాలు వెంటవెంటనే జరగనున్నాయి. ఇప్పటికే చంద్రయాన్-3 ల్యాండర్‌కి సంబంధించిన కీలక పరీక్షలను ఇస్రో విజయవంతంగా కొనసాగిస్తోంది. బెంగళూరులోని యుఆర్ఎస్‌సిలో చంద్రయాన్-3 ల్యాండర్‌కు సంబంధించిన పరీక్షలను విజయవంతంగాపూర్తిచేసినట్లు ఇస్రోప్రకటించింది. మరిన్ని భూస్థిర పరీక్షలుకూడా జరిపి చంద్రయాన్-3ని ప్రయోగానికి సిద్ధం చేయడంతో పాటు గగన్‌యాన్ ముందస్తు పరీక్షలకు రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలకు ఇస్రో వడివడిగా అడుగులు వేస్తోంది.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ దంపతులు సోమవారంనాడు శ్రీశైలంకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా ఉదయం 9.54 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి రోడ్డుమార్గంన వాహనంలో శ్రీశైలంలోని భ్రమరాంబా అతిదిగృహం వద్ద కాసేపు సేదతీరిన అనంతరం శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు.కాగా గంగధర మండపం వద్ద గవర్నర్‌కు,సతిమణి సుప్రభ హరిచందన్‌కు,కుమారుడు ప్రశంజిత్ హరిచందన్‌కు, కొడలు సరోజిని హరిచందన్‌కు మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఆలయ ఇఒ ఎస్.లవన్న, మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ వెంట నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు ఉన్నారు.అనంతరం రత్నగర్బ గణపతిస్వామి వారిని దర్శించుకోని హారతిని స్వీకరించారు.తదుపరి మల్లికార్జున స్వామివారిని దర్శించుకోని రుద్రాబిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం గవర్నర్ కుటుంబానికి అర్చక స్వాములు, వేదపండింతులు,ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూప్రసాదాలను మరియు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని ధర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,దేవస్థానం ఈఒ లవన్నలు అందజేసారు.అనంతరం వారు శ్రీశైలం నుండి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగుప్రయానం అయ్యారు.



గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం

# సంప్రదాయాలకు పెద్దపీట

## శివయ్యకు పట్టు వస్త్రాలు

## ఇది పూర్వజన్మ సుకృతం

## టిటిడి ఇఒ ధర్మారెడ్డి



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** టిటిడి సంప్రదాయాలకు, సంస్కృతికి, ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన వేదపండితులు, పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌తో కలసి శివయ్య పట్టు వస్త్రాలు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా టిటిడి కళ్యాణోత్స వానికి సారెఅందించే సంప్రదాయం ఉంది.ఈ నేపథ్యంలో సోమవారం టిటిడి ఇఒ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు.

**మేళ తాళాలతో స్వాగతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్స వాలలో అత్యంత కీలకమైన ఉత్సవం కళ్యాణోత్సవం.ఈ కార్యక్రమాలకు టిటిడిచే పట్టువస్త్రాలను అందించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో టిటిడి వేదపండితులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ సతీమణి వెంటరాగా పట్టువస్త్రాలను తెచ్చారు. వారికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం వద్ద స్వాగతం పలికారు.మేళ తాళాలు, మంగళవాయిద్యాలు తాళాలు తప్పెట్లతో స్వాగతం ఏర్పాటు చేసారు. మండుటెండలో కూడా భక్తులు ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టువస్త్రాలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌లు తట్టల్లో పట్టు వస్త్రాలను తీసుకోగా బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవినాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు.అక్కడ ఆలయ అర్చకులు,అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

**పూర్వ జన్మ సుకృతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టు వస్త్రాలను అందించిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి విజయస్థంభం వద్ద మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుందన్నారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం.దీని ప్రకారం నేడు పట్టు వస్త్రాలు అందించామన్నారు.రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భోళాశంకరుని ప్రార్థించామన్నారు. భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అందిస్తున్న చైర్మెన్‌కు అభినందించారు.



జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం

# వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్ధ స్నానం

## జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం


## అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**శ్రీకాకుళం/ఎల్ఎన్‌పేట, ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం భక్తులతో పులకించింది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా నుంచి సుమారు రెండు లక్షల మంది పైగా భక్తులతో వంశధార నదీతీరం, మిరియాపల్లి జనసంద్రంగా మారింది. మహా శివరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 1.45ని॥లకు శ్రీముఖలింగేశ్వరుడు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయ గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాలతో ఉత్తర దిశగా తిరువీది కార్యక్రమం చేస్తూ మిరియాపల్లి రేవుకు 2.15గం॥ల సమయానికి చేరుకుని విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు చక్రతీర్ధ స్నానమాచరించారు. చక్రతీర్ధ స్నానాలను ఆచరిస్తే సర్వ పాపహరణ జరుగుతుందని భక్తుల విశ్వాసం...

చక్రతీర్ధ స్నానాలకోసం హిరమండలం గొట్టా బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని వంశధార అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. చక్రతీర్ధ స్నానాలకు వచ్చే భక్తులకు దబ్బపాడు, వాడవలస గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఎల్ఎన్‌పేట, మిరియాపల్లి, పెద్దకోట, ధనుకువాడ తధితర గ్రామాల వద్ద భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదాన సంతర్పన కార్యక్ర మాలు, సీతలపానీయాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిఎస్పీలు శివరామరెడ్డి, ఎం.మహేంద్ర, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ హరిసూర్యప్రకాష్, ఆలయ నిర్వాహణాధికారి పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల ఏరివేతకు ఇకపై ముఖగుర్తింపు



## ముందే చెప్పిన 'వార్త'!

## మార్చి 1నుంచి అమలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు వసతి పొందడంలో, దర్శనం, లడ్డూప్రసాదాల్లో ఎక్కడా దళారుల బారిన పడకుండా సులభంగా సేవలందుకునేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ విధానం పనితీరు, వసతి కల్పన విషయంలో డిపాజిట్ చెల్లింపులు, గది ఖాళీచేసిన తరువాత రీఫండ్ నగదు అందుకునే విషయాల్లో మరింత పారదర్శకంగా తిరుమల తిరుపతి దేవస్థానం సేవలందించేందుకు వీలుగా ముఖగుర్తింపు సాంకేతికత వినియోగం (ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ) అమలు చేసే దిశగా అడుగులేస్తోంది. ఈ విధానం అందుబాటులోకివస్తే భక్తులు గదినిపొందినపుడు గుర్తింపు ఫోటో తీసుకున్నవారే ఖాళీచేసే సమయంలో కూడా ఫోటో తీయడం వల్ల గదులు ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) ఇతరులకు కేటాయించే అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ నూతన సాంకేతికతను అమలుచేస్తు న్నారు. దళారీవ్యవస్థ నిర్మూలించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగం అమలుచేస్తున్నట్లు ఇప్పటికే పదిరోజుల క్రిందట 'వార్త' ప్రచురించింది. ఈ సాంకేతికతను రానున్న మార్చినెల 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలుచేయాలని ఆదేశించారు. సర్వదర్శనం కాంప్లెక్స్‌లో ఒకే భక్తుడు అధిక లడ్డూ టోకెన్లు పొందకుండా నివారించడానికి ,గదులకేటాయింపు కేంద్రాల వద్ద, కాషన్ డిపాజిట్ కౌంటర్ల వద్ద ఈ టెక్నాలజీని వినియోగిస్తారు. ఇది అందూబాటులోకి వస్తే భక్తులకు మరింత పారదర్శకంగా సేవలందుకునే వీలుంటుంది. ప్రస్తుతం తిరుమలలో గదులు పొందేసమయంలో ఆయా కౌంటర్ల వద్ద భక్తుడి ఫోటోను తీసుకుంటున్నారు. తిరిగి ఖాళీ చేసేసమయంలో ఎస్ఎంఎస్ కోడ్‌నంబర్‌తో సరిపెట్టేస్తున్నారు. ఇలా కొన్ని సమయాల్లో గదులు తిరిగి వేరే భక్తులకు కేటాయిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఈ విధానం అమలుచేస్తున్నారు.

# అధికారనంది, కామధేనువు వాహనాలపై స్వామిఅమ్మవార్లు



అధికార నందిపై స్వామి,కామధేనుపై అమ్మవారు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం భోళాశంకరుడు అధికార నందివాహనంపై, అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాధారణంగా ఉదయం 10 గంటలకు ఉత్సవం ప్రారంభం అయ్యింది. సుమారు మూడు గంటలపాటు పట్టణంలో ఉత్సవం సాగి భక్తుల పూజలు అందుకుంది. ఆదివారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించిన అధికారులు సోమవారం అధికార నంది,కామధేను వాహనాలపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. త్రినేత్రుని ఎంతో చక్కగా అలంకరించారు. శాస్త్రోక్తంగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో శివయ్యగోపురంగుండా స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చారు.దివ్యాలంకార భూషితురాలైన అమ్మవారిని కామధేనువాహనంపై ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. మండుటెండలో వాహన సేవ సాగింది. అయితే ముందుగా దేవస్థానం ట్యాంకర్‌తో రోడ్లమీద నీటిని చల్లుకుంటూ ముందుకు సాగారు.ఉత్సవాల్లో ఏడవ రోజు స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేష్ గురుకుల్,సురేష్‌గురుకులు, ఎంతో చక్కగా అలంకరించారు.

ఉత్సవానికి ముందు వివిధ నాట్యబృందాలు, కోలాటాలు, గెరిగే, పంచవాయిద్యాలు, బ్యాండు మేళాలు వెళుతుండగా బాణసంచాను కాలుస్తూ ముందుకుసాగించారు.పట్టణంలో తన భక్తుల నుంచి నైవేద్యాలు, హారతులందుకుంటూ కైలాస నాధుడు సాగారు. ఉత్సవ ఉభయదారులు వెంట రాగా ఉత్సవం ముందుకు సాగింది. ఉత్సవంలో ఎన్నో మెలుకువలతో టెంపుల్ సూపరిటెండెంట్ లోకేష్‌బాబు,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ దఫేదారు సుబ్బయ్యలు పర్యవేక్షించుకుంటూ సాగించారు. ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూఅగ్రహారం, నగరి వీధి, బజారువీదుల మీదుగా సాగింది.

# బందోబస్తు, పర్యవేక్షణ అద్భుతం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పని చేస్తున్న పోలీసు అధికారులు ఎంతో జవాబుదారి తనంతో సేవే పరమావధిగా క్రమశిక్షణే విధి నిర్వహణగా ఆచరిస్తూ ఈ ఏడాది శివరాత్రికి జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి అదనపు సిబ్బంది రాకున్నా ఉన్న సిబ్బందితోనే డివైయస్‌పి విశ్వనాథ్, అర్బన్ సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్యలు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిర్వహించారు.వారిని దిశ నిర్దేశం చేయటంలో అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎఎస్‌పి సుప్రజ కృషి అభినందనీయం.

**విమర్శలను ఛాలెంజ్‌గా తీసుకొని**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గత ఏడాది పోలీసులు తమ బంధువుల దర్శనాలకే ప్రాధాన్యత ఇచ్చారని ఈ సారి అలా జరిగితే అంగీకరించేది లేదని ముక్కుసూటిగా వ్యాఖ్యానించారు.ఈ విమర్శలను స్థానిక పోలీసులు ఛాలెంజ్ తీసుకొని వ్యవహరించారు.

శివరాత్రి పర్వదినాన డివైయస్‌పి గత ఏడాది అనుభవంతో ప్రవేశం బయటకువెళ్లు దారులను వేర్వేరుగా ఉండాలని సూచించారు.అయితే శివరాత్రి పర్వదినాన నాల్గవ గేటువద్ద తాళాలు తగిలించారు. దాంతో సగం సమస్య పరిష్కారమైంది.ఆ రోజు ఎంతో పటిష్టంగా బందోబస్తును ఏర్పాటు చేసారు.దాంతో ప్రతి ఒక్కరు సుదర్శనం చేసుకున్నారు. పోలీసుల్ని అభినందించారు.

**ట్రాఫిక్ సిబ్బంది పని తీరు అద్భుతం:**

వారి విజయానికి క్రమశిక్షణతో పని చేసే ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ సిఐ వెంకటప్ప,ఎస్ఐ విజయ కుమార్,ఎఎస్ఐలు రియాజ్ జనార్ధన్‌నాయుడు వారి సహచరులు బాలాజి,వెంకటేశ్వరరావులుసేవే పరమావధిగా, క్రమశిక్షణ,జవాబుదారి తనంతో వ్యవహరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో పోలీసు పని తీరు ఒక ఎత్తు అయితే ట్రాఫిక్ పని తీరు మరో ఎత్తు అని చెప్పవచ్చు. శివరాత్రి రోజు ఆలయంలోనే తిష్టవేసిన పోలీసులు పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు పట్టువదలని విక్రమార్కుల్లా పట్టుబట్టారు.

ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించారు. ఇక మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో అర్బన్ ఎస్‌పి ఆదేశాలతో డివైయస్‌పి విశ్వనాథ్ ప్రణాళికాబద్ధంగా వ్యవహారించారు. వెయ్యిమంది అవసరమైన చోట ఎలాంటి వివాదాలు, విమర్శలు లేకుండా డివిజన్‌లో ఉన్న సిబ్బందితోనే పక్కాగా నిర్వహించారు. ఆయనకు సిఐలు అంజూయాదవ్, రూరల్ సిఐ అజయ్ కుమార్,విక్రమ్, ఆరోహణ రావు, శివరాముడు ఎంతో సహకరించారు. ఇక కానిస్టేబుల్స్ రేయంబవళ్లు విధులను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారుల సమయపాలన భేష్‌గా సాగింది.ఇక మున్సిపాలిటి సహకారం అద్భుతం అని చెప్పవచ్చు. వారం రోజులుగా శివరాత్రి బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో నాలుగురోజులుగా ప్రధాన ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ ఉత్సవాల్లో దేవస్థానం సహాయకుల్లో మొదటి జాబితాలో మున్సిపాలిటి ఉంది. ముఖ్యంగా నాలుగు మాడావీధులు, సన్నిధి వీధికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్, రేయింబవళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన సూచనలతో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బంది రేయింబవళ్లు పరుగులు తీసారు.రోడ్డు మీద ఒక్క చెత్తముక్క కూడా లేకుండా శుభ్రం చేసారు.శివభక్తులు ఒక్కరోజు జాగరణ చేస్తే కమిషనర్ బ్రహ్మోత్స వాలు ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతి రోజూ జాగరణే. వారి సిబ్బందికి శివరాత్రి చూపించారు. క్రమశిక్షణను తాను ఆచరించి తన సిబ్బందికి మార్గదర్శకం కావాలనే లక్ష్యంతో ఆయన ప్రతి రోజూ వేకువ జామున 5గంటలకే వీధుల్లో హాజరై కార్మికుల్ని ఉత్తేజపరచారు. అంతేకాక ప్రణాళిక బద్ధంగా వ్యవహారించారు. ఎక్కడ చెత్తగాని ప్లాస్టిక్ గ్లాసులు గాని కవర్లుకాని కనబడకుండా చర్యలు తీసుకున్నారు.

# ఆయుర్వేద వైద్యానికి ప్రపంచవ్యాప్త ఆదరణ

## ఇష్టపడి చదివితే మంచిభవిష్యత్తు: టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టిటిడి జెఇఒ సదాభార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో 2022-23బ్యాచ్ నూతన విద్యార్థులకు 15రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామి పాదాలచెంత చదువుకోవడం విద్యార్థుల పూర్వజన్మ సుకృతమన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలన్నారు. ఎంబిబిఎస్ సీటు వదులుకుని ఆయుర్వేద వైద్య కోర్సులో చేరుతున్న వాళ్లు చాలామంది ఉన్నారన్నారు. భారతీయ సనాతన వేదాలతో మిళితమైన ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచమంతా ఆదరిస్తోందన్నారు. కోవిడ్ సోకిన వారు, కోవిడ్ సోకకుండా ముందుజాగ్రత్తలు పాటించిన వారు ఆయుర్వేద కషాయాలు,మందులు వాడిన విషయం అందరికీ తెలుసునన్నారు. భారతీయుల వంటిల్లే పెద్ద ఔషధాలయం అని అమె చెప్పారు.

21-2Pg4 :Layout 1 2/21/23 12:16 AM Page 1



వార్త

మంచి పనిని మించిన పూజ లేదు,
మానవతను మించిన మతం లేదు
-అంబేద్కర్

# రాణాల్లో పెరుగుతున్న హింస!


ఆదుకోవాల్సిన చేతులే అరాచకానికి, హింసలకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలు తీస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? పోలీసుల్లో మార్పులు తీసుకురావాలని ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులుగా తయారు చేయాలని ఒకపక్క ప్రయత్నాలు చేస్తుంటే మరొక పక్క కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పోలీసు శాఖప్రతిష్టకు మచ్చ తీసుకువస్తున్నది. పోలీసుస్టేషన్‌లలో పెరుగుతున్న హింసపట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన, వ్యవహారశైలి కారణంగా మొత్తం పోలీసు శాఖే అప్రతిష్టపాలవుతున్నది. తాజాగా తెలంగాణలో మెదక్‌పట్టణ పోలీసు స్టేషన్‌లో ఖదీర్‌ఖాన్ అనే నిరుపేద కస్టడీ మరణం సంచలనం రేపింది. చైన్‌స్నాచింగ్ కేసులో పోలీసులు అనుమానంతో కస్టడీలోకి తీసుకొని అయిదు రోజులపాటు చిత్రహింసలకు గురిచేయడంతో అనారోగ్యం పాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించాడు. పోలీసుల దెబ్బలవల్లనే మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌తోసహా మరో ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటువేశారు. దీనిపై సమగ్ర విచారణకు తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఇది మొదటిదికాదు. ఎన్నో జరిగాయి.గడిచిన ఏడేళ్ల కాలంలో ఎనిమిదిచోట్ల ఇటువంటి సంఘటనలు జరిగితే అందులో నాలుగు లాకప్ డెత్‌లు, మరో నాలుగు కస్టడీ మరణాలు వెలుగుచూశాయి. 2020-21 జూన్‌లో యాదాద్రిజిల్లా అడ్డగూడూరు పోలీసుస్టేషన్‌లో దళిత మహిళ మరియమ్మ పోలీసు లాకప్‌డెత్‌లో మరణించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై స్పందించిన ప్రభుత్వం బాధ్యులైన అధికారులతోపాటు కానిస్టేబుల్స్‌పై కూడా చర్యలు చేపట్టింది. రెండు లక్షల రూపాయలు దొంగలించారనే కారణంగా తల్లీకుమారులైన మరియమ్మ, ఉదయ్‌కిరణ్‌పై కేసు నమోదు చేసి విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తీవ్రంగా కొట్టడంతో తల్లి మరియమ్మ మరణించింది.దీనిపై జాతీయ ఎస్సీకమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆ సంఘటన మరువకముందే తాజాగా మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న సంఘటన చర్చనీయాంశమైంది.తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పోలీసు కస్టడీ మరణాలు యేటా పెరుగుతూనే ఉన్నాయి. కేంద్ర హోంశాఖ 2020 ఏప్రిల్‌లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2019 ఏప్రిల్ ఒకటి నుంచి 2020 మార్చి 31వరకు 113 మంది పోలీసు కస్టడీలో మరణించినట్లు ప్రకటించింది. దోపిడీ, దొంగతనాలు, అఘాయిత్యాల కేసుల్లో చిక్కుకున్నవారే ఎక్కువగా పోలీసు హింసకు గురవుతున్నారు.కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అతిగా ప్రవర్తించి చిత్రహింసలు పెడితే ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. పోలీసు స్టేషన్‌లలో పెరిగిపోతున్న హింసపై దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని పాలకులు చెప్తున్నా ఆచరణలో కన్పించడం లేదు. వాస్తవంగా చూస్తే బ్రిటిష్‌పాలకులు భారత్‌ను వీడిపోయి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా పోలీసు వ్యవస్థలో వారి పాలన ఛాయలు నేటికీ కొనసాగుతున్నాయి.1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత సాధించేందుకు 1861లో పోలీసుచట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే చట్టం కొనసాగుతుందని చెప్పొచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఈచట్టాన్ని కొంతమేరకు సవరించినప్పటికీ పూర్తిగా తొలిగించలేకపోయారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారిగా పోలీసుశాఖలో సంస్కరణలకోసం1977లో కేంద్రం జాతీయ పోలీసు కమిషన్‌ను నియమించింది. పోలీసు సంస్కరణలకు సంబంధించి ఆ కమిషన్ పలు ప్రతిపాదనలు చేసింది.వాటిలో అనేక అంశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనిపై పదవీవిరమణ పొందిన ప్రకాశ్‌సింగ్,ఎన్‌కే సింగ్ ఇద్దరు ఉన్నతాధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించి విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఏడు ఆదేశాలను అమలు చేయాలని సూచించింది. ఆదేశాలను రాష్ట్రాలు పాటిస్తున్నాయా? లేదా అని సర్వోన్నత న్యాయస్థానం 2008లో ముగ్గురు సభ్యులతో పరిశీలన కమిటీని నియ మించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీంఆదేశాలు అమలు కావడం లేదని తేలింది. ఆ తర్వాత కొన్నిరాష్ట్రాలు కొంతమేరకు అమలు చేస్తున్నా పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెప్పొచ్చు. పోలీసు స్టేషన్‌ల్లో నిందితులు చిత్రహింసలకు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్లల్లో వాటి పరిసర ప్రాంతాల్లో పూర్తిగా కన్పించేలా సిసిటీవీ కెమె రాలను ఏర్పాటు చేయాలని పరమవీర్‌సింగ్ సైనీవర్సెస్ బల్వీర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు 2020లో ఆదేశాలు ఇచ్చింది. అంతేకాదు జిల్లా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. నేటికీ దేశంలోని అనేక పోలీసుస్టేషన్లలో పూర్తిస్థాయి ఏర్పాట్లు కాలేదనే చెప్పొచ్చు.అధికశాతం ఈ హింసలు నిరుపేదలు, దళితులు, గిరిజనులు, బిసిలు, రాజకీయ అండలేని వారిపైనే జరుగుతున్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ ఎవిడెన్స్‌యాక్ట్ తదితర చట్టాల్లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతున్నదని మొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. కనీసం ఆ సంస్కరణలు అయినా అమ లైతే కొంతలోకొంత మార్పు వస్తుందేమో. ఏదిఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు. చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.



సత్యసాయిబా

## ప్రజావాక్కు



### మాతృభాషను బతికించండి

**మాతృభాషను** విద్యార్థులకు దూరంచేస్తే ఆజాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతంవారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషను విస్మరించరాదు.మన మాతృభాష అయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగు భాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి.దాంతో మనసంస్కృతీ సాంప్రదాయాలుమరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి.ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలముఖ్యమంత్రులు మాతృభాషలోచదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మాతృభాష పట్లమక్కువ ఏర్పడుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాలి

**తూర్పుగోదావరి** జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సభకుముందుగా అనుమతిచ్చిన పోలీసులు ఆ తర్వాత ఆయనకుఅనుమతి లేదనిరోడ్డులపై బైఠాయించి అడ్డుకోవడం సరి కాదు. ఏ కారణాలతో అనుమతి నిరాకరించారో ఆ కారణాలు సహేతుకం కాదని ఆయన సభ విజయవంతంగా నిర్వహించి నిరూపించారు. మరి తప్పు పోలీసులదా లేక చంద్రబాబుదా? ఈ విపరీత పోకడలను ప్రజాస్వామ్య ప్రియులందరూ ముక్తకంఠంతోఖండిస్తున్నారు.రాజకీయపార్టీల, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను పోలీసులుహరించలేరు.రేపటి నాడు ఇదే అంశంపై పోలీసులు న్యాయస్థానం ముందు దోషులుగా నిలబడవలసి వస్తుంది. అప్పుడు ఈ పాలకులు వారిని కాపాడలేరు.ఇప్పటికేతమ దురుసుప్రవర్తనతోన్యాయస్థానం చివాట్లు తింటున్న వైనాన్ని పోలీసులు గుర్తెరిగి విధులు నిర్వహించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### అనైతిక చర్య

**రాష్ట్రంలో** కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగావసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడం ఆందోళనకరం.పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి.

-ఎన్.సురేష్‌కుమార్,విజయవాడ

### ఉపాధి పరిశ్రమలు

**తెలంగాణ** రాష్ట్రంలో పెట్టుబడిదారీ సంస్థలు పరిశ్రమల స్థాపనకు ఆలోచిస్తున్నాయి.పరిశ్రమల స్థాపననిరుద్యోగ నిర్మూలనకు, యువతకు, విద్యావంతులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వరంగంతోపాటుగా ప్రైవేట్ రంగంలో కూడారిజర్వేషన్లు కల్పించే విధంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం. సబ్సిడీలు ఇవ్వడం, రుణాలు ఇవ్వడం జరుగుతుంది. కనుక ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడంకోసం పరిశ్రమలలో యంత్ర పరికరాల ఉపయోగం తగ్గించి నిరుద్యోగులకు ఉపాధి చూపి ఆర్థిక సామాజిక అభివృద్ధికి పరిశ్రమల స్థాపన కృషి చేయాలి. స్థానిక యువతకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రెండవ ప్రపంచవర్షప్రణాళికలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించడం జరిగింది.ఈ ప్రాంత నిరుద్యోగులు ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఘరానా పెద్దలు!

**దేశవ్యాప్తంగా** కేంద్ర నేరపరిశోధకసంస్థలు చేపట్టిన దర్యాప్తులు, కేసుల విచారణ నత్తనడకన కొనసాగుతుండడం పాలకులకు దోషులను శిక్షించాలన్న చిత్తశుద్ధి లేదన్న అభిప్రాయం సామాన్యులకు సైతంకలుగుతుంది.నిజం బయటకు రావాలంటూ చిలకపలుకులు పలుకుతూ దర్యాప్తులు ముందుకు సాగకుండా అవాంతరాలు సృష్టిస్తున్నారు. కోర్టులు ఆదేశించినా దర్యాప్తు సంస్థలు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం లేదంటే దీనివెనుక రాజకీయ అధికారం చెలాయిస్తున్న ఘరానా పెద్దల హస్తం ఉందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇక వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### హిందూ ధర్మాలను వక్రీకరించరాదు

ప్రాచీన భారతదేశంలో హిందూ ధర్మాలు విలసిల్లుతున్నాయి. అయితే కొంత మంది మన సనాతన ధర్మాలను వక్రీకరిస్తున్నారు అది తప్పు. అన్ని మతాలకు, కులాలకు దిశానిర్దేశం చేసేది మన హిందూమతం. హిందూ పూజారులు సర్వేజనా సుఖీనోభవంతు, లోకా సమస్త సుఖినోభవంతు అని ఆశీర్వదిస్తారు. సర్వజనులంటే అన్నిమతాలు, కులాలు అందులో ఉంటాయి. లోకాలు అంటే భూగోళంలో ఉండే ఇతర దేశాలు ఉంటాయి. అన్ని మతాల వారిని ఆశ్వీరదించినట్లే కదా. మరి హిందూ మత ధర్మాలను వ్యతిరేకించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాతృభాషల అంతర్ధానం, చరిత్రకు తీరని ద్రోహం

**తెలుగు పదానికి ఎన్నోఅర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం లేవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలుఆగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి,కూలిపోయి, కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది.ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

మాతృభాషల పరిరక్షణ విషయంలో మొద్దునిద్ర పనికిరాదు. ఆంగ్లభాష ఆధిపత్యం చెలాయిస్తున్న వర్తమాన చరిత్రలో అంతరిస్తున్న ప్రపంచభాషలను పునర్జీవింప చేయాలి. భాషల పరిరక్షణకు కృషిచేయాలి. తమకుంటూ ఒక గుర్తింపు, తమ దేశానికి, తమ ప్రాంతానికి ఒక విశిష్టతను చేకూర్చి, తమ ఉనికిని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా వివిధ రూపాల్లో ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాల్లో భాగంగా సాగిన మహా ఉద్యమమే బంగ్లా భాషోద్యమం. తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లాప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపందాల్చింది.1952వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుత బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషాపోరాటం రక్తపాతానికి దారితీసింది. తదనంతరం జరిగిన పరిణామాల గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. మాతృభాషలను పరిరక్షించవలసిన అవశ్యకతలను, అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్టాపన కోసం యునెస్కో ప్రతీ యేటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది. దీనికి అప్పట్లో సాగిన బంగ్లాప్రజల భాషోద్యమం స్ఫూర్తి. అంతర్జాతీయ భాషల విషయం ప్రస్తావించే ముందు మన తెలుగు భాషా ప్రస్థానం గురించి విశ్లేషించాలి. తెలుగుఅక్షరాలు ప్రపంచ భాషావనంలో విరబూసిన పరిమళసుమాలు. తెలుగు పదాలు తెలుగు భాషా వినీలాకాశంలో మెరిసే అందమైన నక్షత్రాలు. అరవిరిసిన మందారాలు. తెలుగు పలుకు అందమైన హరివిల్లు. కవ్వంతో చిలికిన వెన్నలా గోచరించే తెలుగుభాషా రసాస్వాదనం తెలుగు నాలుకల పూర్వజన్మ పుణ్యఫలం. పొలాల్లో, హాలాల్లో, కవుల కలాల్లో, గాయకుల గళాల్లో కదం తొక్కే భాష తెలుగు. అయితే ఇది ఒకప్పటి మాట. దినదిన ప్రవర్థమానంగా సాగవలసిన తెలుగు పరభాష పరభాషావ్యామోహ ఫలితంగా తెలుగు గొంతులకు గరళ సదృశంలా మారింది. అవహేళనలకు గురవుతున్నది. ప్రపంచ భాషలను పరిరక్షించుకోవాలనే లక్ష్యం భాషల అంతర్థానంతో నీరుగారి, నిస్సహాయంగా మిగులుతున్నది. ఇతర భాషల విషయం అలావుంచి తెలుగుభాష గురించి, తగ్గిపోతున్న తెలుగు వాడకం గురించి ఆలోచిస్తే భాషాభిమానులకు ఖేదం కలుగక మానదు. ఆంగ్లభాషా ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అంతరిస్తున్న మాతృభాషలను పరిరక్షించవలసిన తరుణం ఏర్పడింది. జనని, జన్మభూమి స్వర్గంకంటే అత్యంత ప్రధానమైనవి. దేశభక్తిని, మాతృభక్తిని వదిలేసి, జీవించడం మానసిక మరణం లాంటిది. విశ్వ సౌభ్రాతృత్వ భావన సదా వాంఛనీయమే. ఇదే సందర్భంలో మనల్ని మనం అవమానించుకుంటూ, కేవలం స్వలాభం కోసం ఇతరులపై చూపించే కృత్రిమ మమకారాన్ని వదిలిపెట్టాలి. భాష విషయంలో కూడా ఇదేసూత్రం అన్వయించాలి. ఉపాధి కోసమో, ఉద్యోగం కోసమో వివిధ దేశాల సంస్కృతీ సాంప్రదాయాలను అవగతం చేసుకోవడం కోసమో, విజ్ఞాన సముపార్జనకోసమో, పరభాషలను నేర్చుకోవడం తప్పనిసరి. పరభాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే సందర్భంలో మన మాతృభాషలను గౌరవించి, మాతృభాషల మనుగడను కొనసాగించవలసిన చారిత్రక అవసరాన్ని మరువరాదు. దురదృష్టవశాత్తూ పరభాషా వ్యామోహంతో మాతృభాష గొంతు నులిమేయడం మాతృగర్భ విచ్ఛేదనం లాంటిది. భ్రూణహత్యా సదృశ్యమైన అవాంఛనీయమైనచర్య. ప్రపంచంలో ఎన్నో భాషలు మనుగడ సాగించాయి. మరికొన్నిభాషలు పరభాషాధిక్యతతో అంతరించిపోయాయి. వేలాది సంవత్సరాల చరిత్ర గల వేలాది భాషలు కేవలం వేళ్ల సంఖ్యలో లెక్కించే దీనస్థితికి చేరుకున్నాయి. వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల సంస్కృతిని, అస్థిత్వాన్ని కొనసాగించాలంటే వారివారి మాతృభాషలను కూడా గుర్తించి గౌరవించి, పరిరక్షించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. అంతరించిపోతున్న మాతృభాషలను రక్షించి, వాటి మనుగడను కొనసాగించాలనే లక్ష్యంతో యునెస్కో 2020వ సంవత్సరం నుండి ప్రతి యేటా ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా 'మాతృభాషా దినోత్సవం' నిర్వహిస్తున్నది. ప్రపంచంలో ప్రస్తుతం సుమారు 190 కోట్లమంది ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడుతున్నారు. సుమారు 60 దేశాల్లో ఆంగ్లం అధికారభాషగా చెలామణిలో ఉంది.బలమైన దేశాలు, ఇతర దేశాలను ఆక్రమించుకొని, ఆయా దేశాల భాషలను, సంస్కృతిని నాశనం చేయడం వలన వలస పాలన, సామ్రాజ్యవాద శక్తుల ప్రభావం వలన ఆంగ్లభాషా ప్రాభవం పెరిగింది. ఆంగ్లభాషతో పాటు, స్పానిష్ అరబిక్, ఫ్రెంచ్, రష్యన్, పోర్చుగీసు,రష్యన్ భాషలు ప్రపంచంలో తమ ఆధిక్యతను కొనసాగిస్తున్నాయి. మనదేశంలో హిందీ అత్యధికులు మాట్లాడే జాతీయ భాష. ప్రపంచంలో వంద కోట్లకుపైగా హిందీ మాట్లాడతారు. మరికొన్ని ఇతర దేశాల్లో కూడా హిందీ అధికార భాషగాఉంది. హిందీభాష తర్వాత మనదేశంలో బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ భాషలు అత్యధికంగా మాట్లాడే ప్రాంతీయ భాషలు. ఒకప్పుడు ఎంతో వైభవాన్ని చవిచూసిన తెలుగుభాషా వైభవం క్రమేపీ క్షీణిస్తున్నది. భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు మూడవ స్థానానికి దిగజారింది. తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య 8.11 కోట్లు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు యానాం, అండమాన్ నికోబార్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ వంటి ప్రాంతాల్లోను, ఇతర దేశాల్లోను కూడా తెలుగు తన అస్థిత్వం కొనసాగిస్తున్నది. అయితే తెలుగు భాష ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యానికి గురికావడం, తెలుగు మాట్లాడడం నామోషీగా భావించడం దురదృష్టకరం.భావదారిద్ర్యంతో మనం మన మాతృభాష తెలుగుకు తెగులు అంటిస్తున్నాం. ఆంగ్లభాషా పైత్యంతోతెలుగుభాషను అంధకారంలోకి నెట్టడం హృదయశల్యం. తెలుగును విస్మరించి,ఉపాధికి పనికిరాదని అనుమానించి, అవమానించడం తెలుగు నేలపై తెలుగుపరాయి భాషగా పరిగణింపబడడం ఆవేదనకు గురిచేసే అంశం. సుమనోహరమైన అక్షరాల అల్లికతో, తేనె లాంటి పదాల పొందికతో ప్రవాహ సదృశ్యంలా సాగే అతి ప్రాచీనమైన మన తెలుగు భాష అత్యంత మనోహరమైనది. గ్రాంథికమైనా, వ్యవహారికమైనా, పొగడ్తలకైనా, తెగడ్తలకైనా, ముచ్చటైన, ఒద్దికైన మురిపాల భాష మన ముంగిటనుండగా ఆంగ్లభాషావ్యామోహంతో అమ్మభాషను తృణీకరించడం దారుణం. ఆంగ్లేయులు వారి భాషపై మమకారంతో మనదేశంలో ఆంగ్లాన్ని ప్రవేశపెట్టినా, బ్రౌన్ లాంటి మహామహులెందరో తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని గుర్తించి, గౌరవించారు. తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని కొనియాడడానికి కొలబద్దలు లేవు. శతాబ్దాల చరిత్రగల ప్రాచీన భాషమన తెలుగు.ఏ భాషకూ అందనంత శిఖరాగ్రభాగాన కొలువైయున్న తెలుగుభాషను నిర్లక్ష్యంచేయడం మనంకూర్చున్న కొమ్మను మనం నరుక్కున్న చందంగా ఉంది. మన రాష్ట్రాలన్నీ భాషా ప్రతిపదికనే విభజింపబడ్డాయి. ఈ విషయాన్ని మనం మరువకూడదు. మన భాషను అణగద్రొక్కడానికి ఇతర రాష్ట్రాలు అనేక ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ తెలుగుభాష ప్రాచీనభాష హోదాను సొంతం చేసుకుంది. తెలుగుభాషా వికాసమంటూ హోరెత్తించిన వారంతా నేడు మౌనముద్రలోకి జారుకున్నారు. బతుకుదెరువుకు ఆంగ్లభాష ఎంత అవసరమో ఎలా బతకాలో నేర్పిన మాతృభాష కూడా అంతే అవసరం. అలాంటి మాతృభాష 'మృతభాష'గా మారుతుంటే తెలుగు భాషాభిమానుల ఘోష కంఠశోషగానే మిగిలిపోవడం మన భావదారిద్ర్యానికి నిదర్శనం. తేనెలొలుకు తేటతెలుగు నిస్తేజంగా మారడం అత్యంత బాధాకరం. మాతృభాష మనుసులో నుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పుట్టుకొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ, మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగుభాష మన మాతృభాష కావడం మన అదృష్టం. అలాంటి తెలుగుభాషకు తెగులు పుట్టించడం మన భావదారిద్ర్యం. తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం లేవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలు అగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి, కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి. భాషలు అంతర్థానమైతే ఆయా ప్రాంతాల చరిత్ర, నాగరికత, సాంస్కృతిక సంపద కూడా అదృశ్యమయినట్టే. ఇకనైనా మేల్కొనాలి. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింపచేయాలి. ●




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

# వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

రామకిష్టయ్య సంగనభట్ల

ఐక్యరాజ్యసమితి 2007 నవంబర్ 26 నాటి సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలందరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజికన్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధదేశాల మధ్యస్నేహ బాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం, విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయానికి సంబంధించిన సూత్రాలను రూపొందించింది. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక అవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటుపడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజికన్యాయపాలన గురించికలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగిఉండడం వారిజన్మహక్కు. అయితే అలాంటిహక్కులను అధికశాతం పొందలేకపోతున్నారు. ప్రపంచ జనాభాలో 80శాతం మందికి సామాజిక భద్రతవర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తియుక్తులను వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహదపడేందుకు అనేక రూపాల్లో ఉన్నవివక్షత అవరోధంగా మారుతున్నది. పర్యవసానంగా అధికసంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటున్నారు. శ్రామికజనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీచాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్లలేకపోతున్నారు. అత్యధిక సంఖ్యా కులైన యువజన,స్త్రీ పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగిపోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకులోనై తమ బంగారు జీవితాలను బలిపెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు,సమానత్వం అనేభావనలపై ఆధార పడింది.సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమానత్వం, ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపనజరగాలి.అన్నిరకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచివేయాలి.యువజన స్త్రీ,పురుషుల ఉపాధి లేమితోపాటు నానాటికీ పెరిగిపోతున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలుగైకొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారిద్ర్యం, ఉచ్చుల నుండి విముక్తి కలిగించాలి.ప్రతిపౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి.పని ప్రదేశాల్లో మౌలికహక్కులను పరిరక్షించాలి. సామాజిక న్యాయం సాకారం కావాలంటే పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తిఉపాధి, మంచి పనిని అందించడానికి స్త్రీపురుషులకు సమాన హక్కులనుసాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అందించడానికి పాలకవర్గాలు కృషి సల్పాలి.●

# అంతరిక్షరంగంలో సత్తా చాటనున్న భారత్



యేచన్ చంద్రశేఖర్

ఒకప్పుడు సాధారణ సైకిల్ పై రాకెట్‌ను అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి తీసుకువెళ్లిన స్థాయి నుండి అంతరిక్ష రంగంలో భారతదేశం నేడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ అద్వితీయమైన ప్రగతి సాధిస్తోంది. దేశీయ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో గణనీయ అనుభవం గడించిన భారత్ విదేశీ ఉపగ్రహాలను సైతం అతి తక్కువ ఖర్చుతో కక్ష్యలోకి పంపుతూ అంతర్జాతీయ ఖ్యాతినార్జించడంతోపాటు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది. మన శాస్త్రవేత్తల మేధాసంపత్తి, అకుంఠిత దీక్షతోపాటు శాస్త్ర సాంకేతిక రంగానికి పెద్దపీట వేస్తూ భారత ప్రభుత్వం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు ఈ ఘనత సాధించడానికి దోహదపడుతోంది.అంతరిక్షరంగంలోమరింత పురోగతి సాధించేందుకు ప్రైవేట్ స్టార్టప్ కంపెనీలకు సంయుక్తంగా ఊతమిచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, అంతర్జాతీయదిగ్గజం మైక్రోసాఫ్ట్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.అంతరిక్షరంగంలో పురోగతి సాధించే ఉద్దేశంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం జూన్ 2020లో ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్‌ని స్థాపించింది. ప్రైవేట్ కంపెనీలు ఇస్రో మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి భారత అంతరిక్ష సంస్థ వాణిజ్య విభాగంగా 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్'ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేట్ రంగానికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఇస్రో 'స్కైరూట్ ఏరోస్పేస్' ద్వారా అభివృద్ధి చేయబడిన దాదాపు 550 కిలోగ్రాముల బరువుగల ఒకే దశ,స్పిన్ స్టెబిలైజ్డ్ సాలిడ్-ప్రొపెల్లెంట్ రాకెట్ విక్రమ్-ఎస్‌ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ రాకెట్ ద్వారా రెండు దేశీయ, ఒక విదేశీ పేలోడ్‌లు కక్ష్యలోకి ప్రవేశపెట్టబడ్డాయి. 2022లో ప్రప్రథమంగా ప్రైవేట్ సంస్థ ద్వారా రాకెట్‌ను ప్రయోగించడంతోపాటు బహుళ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి భారతీయ అంతరిక్ష సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ఉపఖండంలోనే కాక ప్రపంచ దృష్టిని ఆకర్షించి చరిత్ర సృష్టించింది. 2023లో ఈ పరిశ్రమ మరింత పురోగతి సాధించి దాదాపు 300 మిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు బహుళ కక్ష్యలలోకి రాకెట్‌లు ఉపగ్రహాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ 5 పోలార్ శాటిలైట్ లాంచ్ వాహనాలను అభివృద్ధి చేయడానికి లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్ఏఎల్‌తో ఏర్పాటు చేసిన అంతరిక్ష సమ్మేళనానికి అనుమతి ఇవ్వడంతో సరికొత్త మైలురాళ్లను చూసింది. వన్‌వెబ్



భారతదేశం నుండి తక్కువ భూకక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఎన్ఎస్ఐఎల్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అలాగే టెలికమ్యూనికేషన్స్ శాఖతో మొదటి ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ లైసెన్స్ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఇస్రో, మైక్రోసాఫ్ట్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఇరు సంస్థలు దేశవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రవేశించాలనే ఉత్సాహం గల తొలితరం సంస్థలకు సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, పరిశోధనా స్థాయి నుండి వాణిజ్య ఉత్పత్తి వరకు మార్గదర్శనం చేయడం, వారి ఉత్పాదనలకు మార్కెట్ వసతులు కల్పించడంతోపాటు ఈ రంగంలో నిలదొక్కుకునేలా సంయుక్తంగా చేయూతనందిస్తాయి. తొలుత ఇస్రో గుర్తించిన సంస్థలు మైక్రోసాఫ్ట్ ఫర్ స్టార్టప్స్ ఫౌండర్స్ హబ్ వేదిక ద్వారా స్థాపించబడతాయి. ఈ సంస్థలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక ఆలోచన నుండి యూనికార్న్ స్థాయికి చేరే వరకు అడుగడుగునా తోడ్పాటునందిస్తుంది.ఈ వేదిక ద్వారా ఆ సంస్థ వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన సాంకేతిక సాధనాలు, వనరులతోపాటు అత్యాధునిక పరిజ్ఞానాన్ని విస్తారమైన ఉపగ్రహ సమాచార విశ్లేషణకు వినియోగించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమయ్య అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు అనంత్ మహేశ్వరి మాట్లాడుతూ భారత్‌లోని అంతరిక్ష స్టార్టప్ కంపెనీలు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో దేశ అంతరిక్ష సామర్థ్యాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. మా సాంకేతిక సాధనాలు, వసతులు, నైపుణ్య శిక్షణ అవకాశాలు అత్యాధునిక ఆవిష్కరణలకునాంది పలకాలని దేశంలోని స్పేస్ టెక్ స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి మేము ఇస్రోతో కలిసికట్టుగా ముందుకు సాగడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. సాధారణ సాంకేతిక పరిజ్ఞాన లభ్యతతోపాటు స్పేస్ ఇంజినీరింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి, డిజైనింగ్,నిధులసేకరణ, విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయలకల్పనలో స్పేస్ టెక్ వ్యవస్థాపకులకు మైక్రోసాఫ్ట్ మార్గదర్శక మద్దతు, కొనుగోలుదారులతో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడంలో వారికి సహాయపడే విధంగా స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ సమాచారం, ప్రోగ్రామ్‌లు కూడా వారికి అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. పనిలో పనిగా మైక్రోసాఫ్ట్ ఈరంగంలో వాణిజ్యపరంగా దక్షిణాసియాలో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది. మైక్రోసాఫ్ట్, ఇస్రోలు సంయుక్తంగా అంతరిక్ష పరిశ్రమ నిపుణులతో స్టార్టప్‌ల కోసం విషయ పరిజ్ఞాన మార్పిడి, మేధోమథన సదస్సులుకూడా నిర్వహిస్తాయి. అంతేకాక తమ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడానికి కావలసిన పథకాల రూపకల్పనలో సహాయపడడం, సాంకేతిక మద్దతు అందించడం, తమ మాధ్యమాలు, మార్కెట్ ప్లేస్‌ద్వారా వారి ఉత్పాదనలను విక్రయించే అవకాశాలను మైక్రోసాఫ్ట్ వారికి కల్పిస్తుంది. భారతదేశానికి యేడాదిపాటు జి-20 అధ్యక్షపదవి దక్కడం అంతరిక్ష రంగ పరిశ్రమకు అనుకూలాంశం. ఈ కూటమి క్లైమేట్ ఫైనాన్స్, డిజాస్టర్ రెస్పాన్స్ అంశాలపై దృష్టి కేంద్రీకరించనుండడం వల్ల భారతదేశం ప్రభావవంతమైన అంతరిక్ష ఆధారిత పరిష్కారాలను అందించి భూగ్రహంపై ప్రజల జీవితాల మెరుగుదలకు కృషిచేయనుందని ధృవ స్పేస్ వ్యవస్థాపకుడు సంజయ్ నెక్కంటి అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఉపగ్రహాల కోసం భారీ డిమాండ్ ఉండబోతోందని, ఇది ఉపగ్రహ ఆధారిత సేవల వృద్ధికి దోహదపడుతుందని భారత అంతరిక్ష పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ●

# తారకరత్నకు కన్నీటి వీడ్కోలు

**జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు**

**భౌతికకాయానికి నివాళులు అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** సినీనటుడు, టిడిపి నేత నందమూరి తారకరత్నకు కుటుంబసభ్యులు, అభిమానులు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. మోకిలలోని నివాసం నుంచి అభిమానుల సందర్శనార్థం భౌతిక కాయాన్ని జూబ్లీహిల్స్‌లోని ఫిలింఛాంబర్‌కు సోమవారం ఉదయం తీసుకువచ్చి మధ్యాహ్నం 3గంటల వరకు ఉంచారు. తారకరత్నను కడసారి చూసేందుకు బంధువులు, రాజకీయ ప్రముఖులు ,అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంతో ఫిలించాంబర్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, బాబాయ్ బాలకృష్ణ, పురందేశ్వరి, లోకేశ్, వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, నందమూరి సుహాసిని, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీప్రణతిలతోపాటు కుటుంబసభ్యులు ఫిలించాంబర్‌లో నివాళ్లు అర్పించారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఏపీ టిడిపి అధ్యక్షులు అచ్చెంనాయుడు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, పల్లె రఘుపతి, కేఏ పాల్, మందకృష్ణ మాదిగ, దైవజ్ఞ శర్మ, హీరోల, వెంకటేష్, తరుణ్, సాయికుమార్ సినీ నిర్మాత సురేష్‌బాబు, నటులు బెనర్జీ, శివ బాలాజీ, అన్నపూర్ణ, ఆశోక్‌మెహతా, మాదాల రవి, డైరెక్టర్ గోపి చంద్ మాలినేని, అజయ్, అన్నపూర్ణతోపాటు రాజకీయ,సినీ ప్రముఖులు తారకరత్న భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. కుమారుడు తారకరత్న పార్థివదేహాన్ని చూసిన తండ్రి మోహన్‌కృష్ణ, తల్లి సీత కన్నీరు మున్నీరయ్యారు.

### అన్నీ తానై నడిపించిన బాలకృష్ణ

తారకరత్న అంటే బాల కృష్ణకు ప్రత్యేక అభిమానం, మోకిల నుంచి ఫిలింఛాంబర్ వరకు తారకరత్న పార్థివదేహాన్ని తీసుకురావడం మొదలు అభిమానుల సదర్శన, అంతిమయాత్ర, సాయంత్రం మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తి చేసేవరకు అన్ని కార్యక్రమాలను బాలకృష్ణ ముందుండి చూసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలకృష్ణ, విజయసాయిరెడ్డిలతోపాటు నందమూరి కుటుంబ సభ్యులు పార్థివదేహం వద్దే ఉన్నారు. ఫిలింఛాంబర్ నుంచి మహాప్రస్థానం వరకు సాగిన అంతిమయాత్రలో ఆంబు లెన్స్‌లో తారకరత్న పార్థివదేహం వెంట చంద్రబాబు నాయుడు, బాలకృష్ణతోపాటు కుటుంబ సభ్యులు వచ్చారు. మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తయ్యేవరకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి, నారాలోకేష్, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, మోక్షజ్ఞతోపాటు కుటుంబసభ్యులు అక్కడే ఉన్నారు. తారకరత్న పార్థివదేహానికి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు పూర్తి చేసిన తండ్రి మోహన్‌కృష్ణ కొడుకు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు ముగిసాయి.



### భారీగా తరలివచ్చిన అభిమానులు, టిడిపి శ్రేణులు

చివరిసారిగా తారకరత్న పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నందమూరి అభిమానులు, టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చారు. హీరోగానే కాకుండా టిడిపి శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉండే వారని, ఎవరు పిలిచినా ఉత్సాహంగా హాజరయ్యేవారిన అభిమానులు, టిడిపి శ్రేణులు తారకరత్నతో తమకున్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

# నెలాఖరులోగా ఆత్మగౌరవ భవనాల టెండర్లు పూర్తి

**ఏక సంఘాల ట్రస్టులు తక్షణమే పనులను ప్రారంభించాలి**

**అధికారుల సమీక్షలో మంత్రి గంగుల కమలాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఆత్మగౌరవ భవనాలకు సంబంధించిన టెండర్లను నెలాఖరులోగా పూర్తి చేయాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. ఏక సంఘాల ట్రస్టులు వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలపై సోమవారం మంత్రి తన అధికారిక నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ నెలాఖరుకల్లా అన్ని భవనాలు టెండర్లు పూర్తి చేసుకొని.. మార్చి నెలలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వెనుకబడిన వర్గాలపై ఆపేక్షతో వేల కోట్ల విలువ చేసే కోకాపేట, ఉప్పల్ బగాయత్ లాంటి విలువైన ప్రాంతాల్లో సీఎం కేసీఆర్ 87.3 ఎకరాలు, రూ. 95.25 కోట్లను 41 బీసీ సంఘాలకు కేటాయించారని మంత్రి గుర్తు చేశారు. బీసీ కులాలు ఆయా కులాల ఆత్మగౌరవం ప్రతిఫలించేలా భవనాలను నిర్మించుకోవడానికి కుల సంఘాల ట్రస్టులకే నిర్మాణ బాధ్యతలు సైతం అప్పగించామన్నారు. 13 సంఘాలు సొంతంగానే భవనాల్ని నిర్మించుకుంటున్నాయని.. మిగతా భవనాలను ప్రభుత్వమే నిర్మిస్తుందని తెలిపారు. వీటిలో ఇప్పటికే 10 ఎకరాలు రూ. 10 కోట్లతో యాదవ, కురుమ, ఆత్మగౌరవ భవనాలను కోకాపేటలో తీర్చిదిద్దామని అవి తుది దశలో ఉన్నాయన్నారు. మరో 3 సంఘాల భవన నిర్మాణాలకు టెండర్లు పిలిచామని మంత్రి గుర్తు చేశారు. మరో 18 సంఘాలకు సైతం నెలాఖరులోపు టెండర్లు ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూమిపూజ పూర్తి చేసుకున్న ఆత్మగౌరవ భవన నిర్మాణాలను సైతం మార్చి నుంచి ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కోకాపేట్‌లోని ప్రతీ ఆత్మగౌరవ భవనానికి అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్ని నెలాఖరు వరకు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు.

## మోటార్లకు మీటర్లు పెడతాం..

# లోన్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరిన బిఆర్ఎస్

**కెసిఆర్ ఎసిలో కూర్చుంటే బయటపోయే కరెంటు ఎలా తెలుస్తుంది?**

**బిఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్**



**కమలాపూర్-ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి లేఖ రాస్తూ మేము మోటర్లుకు మీటర్లు పెడుతామని మాకు లోన్లు ఇవ్వండి అని అడిగారని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ స్వగ్రుహంలో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై అడ్డగోలుగా మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు పద్దతి మార్చుకోవాలని అన్నారు. కొంత మంది నాయకులు పోలీసులతో తొత్తులుగా మార్చుకుని అక్రమ కేసులు పెడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు మార్చుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని, ఎమ్మెల్యేలకు మంత్రులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. అదికార పార్టీ గుండాలకు తూపాకీ లైసెన్సులు ఇస్తూ భూకబ్జాలు, ఇసుక దందా, సెటిల్ మెంట్లు చేసుకోమ్మని పరోక్షంగా చెబుతుందని అన్నారు. హుజురాబాద్ మద్యంతర ఎన్నికల్లో ప్రజలు ధర్మాన్ని నీతిని సత్యాన్ని నమ్మిన ఈటెల రాజెందర్ ను గెలిపించిన నియోజకవర్గం ప్రజలు రానున్న ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబ పాలనను గద్దె దింపాలంటే హుజురాబాద్ నుండే తిరుగుబాటు మొదలు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మల్లి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో దోరల పాలన, దోపిడీల పాలన అమలు అవుతుందని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి ప్రభుత్వాన్ని తీసుకు వస్తే తెలంగాణకు అప్పుల నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గొంగడి కృష్ణారెడ్డి, పరకాల ఇంచార్జి డా.విజయ్ చందర్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, జయంతి లాల్, సంపత్ రావు, గౌతం రెడ్డి, భరత్ గౌడ్, తుమ్మ శోభన్ బాబు, కమలాపూర్ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్, పుస్కూరి రాంబాబు, ఎంపిటిసి కొండం శ్రీనివాస్, పగిడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్, కనుకుంట్ల అరవింద్, బండి పంపత్, బాలకిషన్, ఇనుగాల రత్నాకర్, గుంపుల అశోక్, భైరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులపై చర్యలు : డా.పి.జగదీశ్వరరావు

పీఎం పాలెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, విశాఖపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాల యందు నడుపబడుతున్న ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2022 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం (ఆన్‌లైన్) నందు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు మొదలైన వాటిపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2022 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని కనుక రిజిస్ట్రేషన్ లేని వారందరూ వెంటనే ఆసుపత్రులు, క్లినిక్, ల్యాబ్‌ల వాళ్లు ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## సిటీ చాంపియన్స్‌ను ప్రారంభించిన జోష్ టాక్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రాంతీయ కంటెంట్ అప్‌స్కిల్లింగ్ వేదిక జోష్ టాక్స్ ఇప్పుడు సిటీ చాంపియన్స్ ను ప్రారంభించింది. పెట్టుబడుల సంస్థ ఒమిడ్యార్ నెట్‌వర్క ఇండియా (ఓఎన్ఐ) మద్దతు కలిగిన కార్యక్రమమిది బహుళ మాధ్యమాల ద్వారా అర్బన్ చేంజ్‌మేకర్స్, భారతీయ నగరాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోన్న గ్రాస్ రూట్ సంస్థలను కనుగొనడం గుర్తించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నారు. మార్చి 31 నుంచి దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నారు. కమ్యూనిటీలను నిర్మంచాలనే సస్టెయినబల్ డెవలప్‌మెంట్ గోల్ జీ20 ప్రాధాన్యతలైన ఒన్ ఎర్త్ ఒన్ ఫ్యామిలీ ఒన్ ఫ్యూచర్‌కు అనుగుణంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## న్యూజిలాండ్‌ను వణికిస్తున్న గ్యాబ్రియెల్లే తుఫాన్

**నేపియర్, ఫిబ్రవరి 20:** న్యూజీలాండ్‌ను గ్యాబ్రియెల్లే తుపాన్ వణికిస్తోంది. తుపాన్‌ను ఎదుర్కొనేందుకు ఇప్పటికే ఆ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.మరో వారం రోజులపాటు దానిని పొడిగిస్తున్నట్లు న్యూజీలాండ్ ప్రధాని క్రిస్ హిప్కిన్స్ సోమవారం ప్రకటించారు. ఇటీవలి కాలంలో ఇంతటి నష్టం ఇదే మొదటిదని, చరిత్రలో ఇది మూడో విపత్తని ఆయన పేర్కొ న్నారు. వరదల వల్ల ఇప్పటి వరకు 11మంది చనిపోయినట్లు వెల్లడించారు. సహాయ, పునరావాస చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. సహాయ చర్యల కోసం ఇప్పటికే 186 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించింది. అది 8 బిలియన్ డాలర్లకు పెరగవచ్చునని అంచనా.

# ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంపై ఆదివాసీల దాడి

**• గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని మండిపాటు**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో లంబాడాలతో పాటు 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చేసిన తీర్మానం వెంటనే రద్దు చేయాలని, ఇలాంటి అనాలోచిత నిర్ణయాలను భవిష్యత్తులో కూడా మానుకోవాలని, డిమాండ్ చేస్తూ తుడం దెబ్బ పిలుపు మేరకు సోమవారం చలో ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటగా శాంతి యుతంగా చేపట్టిన ధర్నా కాస్త ఉద్రిక్తతలకు దారి తీసింది. ఉట్నూర్ ఐటీడీఏ ముందు ధర్నా చేపట్టిన ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరగడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దీనితో ఆగ్రహించిన ఆదివాసీలు, ఆదివాసీ నేతలు బారి కెడ్లను నెట్టుకొని ఐటిడిఏ ఆఫీస్‌లోకి చోచ్చుకెళ్ళారు. ఆగ్రహంతో ఉన్న వాళ్ళు, ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని ఐటీడీఏ.ఏఓ వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఆగ్రహవేశాలకు లోనై ఐటీడీఏ కార్యలయంపై రాళ్లురువ్వారు. ఓ వైపు తాము ఎన్నో ఏళ్లుగా లంబాడాలను ఎస్టి జాబితాలో నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తుంటే, అసెంబ్లీ ఇటువంటి తీర్మానాలు చేయడం ఏమిటని ఆదివాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించడంతో పాటు ఆదివాసులు సాగుచేస్తున్న అటవీ భూములకు ఎటువంటి షరతులు, తీర్మానాలు లేకుండా భూహక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గిరిజన యూనివర్సిటీని ఆదిలాబాద్‌లోని ఏర్పాటు చేయాలని, మాకు కూడా ఆదివాసి బందు వెంటనే ప్రకటించాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివాసీ సంఘ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఉట్నూర్‌లో జరుగుతున్న సంఘటనను తెలుసుకున్న అదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్ అక్కడికి చేరుకొని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఏదైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప ఇటువంటి దాడులకు పాల్పడటం ఏమిటని ఆయన అనడంతో ఆదివాసీ నాయకులు తక్షణమే ఐటీడీఏ పిఓ ఇక్కడికి రావాలని, తమ సమస్యకు పరిష్కారం చూపే వరకు తాము ఇక్కడి నుండి వెళ్ళేది లేదని రోడ్ పై బైటాయించారు.



ఎన్నో సంవత్సరాల నుండి గిరిజన జాతి పోడుభూముల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నాము కానీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏదో ఒక వంక చెప్పి, ఏదో ఒక మెలికలతో మా భూమి మాకు కాకుండా మా జీవన విధానాన్ని, ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి, ఎలక్షన్ల సమయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను మరిచి మా పొట్ట కొట్టాలని అనుకుంటే మాత్రం మేము సహించేది లేదని, మా హక్కుల కోసం మేము ఎంతకైనా వెలతామని, గిరిజన సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. మా బాధను పట్టించుకోకుంటే ఉద్యమాలు చేపడతామని, ఉద్యమించడం మాకు కొత్తేమికాదని, అడవ బిడ్డ భీమ్ నేర్పిన ఉద్యమ బాటలోనే ఉద్యమిస్తామని, మా హక్కులను కాలరాశి, మా జీవితాలతో ఆడుకోవద్దని వారు హెచ్చిస్తున్నారు.

### ఆదివాసీ నాయకులారా కలిసి రండి: సెడ్మకి ఆనంద్

గిరిజన నాయకులారా, ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా రేపటి నుండి మన సమాజం పక్షాన మీరు కొట్లాడితే మిమ్మల్ని మళ్లీ మన సమాజం భుజానికెత్తుకొని గెలిపించుకొని అక్కున చేర్చుకుంటుంది. లేకుంటే మీకు రాజకీయ సన్యాసం తప్పదు. మీకు గిరిజన గూడాల్లో వెలివేతలు, నిలదీతలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏజేన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చేంతవరకు, జీవో నెంబర్ 3ను అమలు చేసేంత వరకు ఈ పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## గంజాయి నియంత్రణకు సమిష్టి కృషి

7వ పేజీ తరువాయి...

1 జనవరి 2022 నుండి 31 జనవరి 2023 వరకు 852 మంది నిందితులను అరెస్టు చేశామని స్పష్టం చేశారు. ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్ గంజాయికి ప్రధాన వనరుగా ఉందని, అక్కడ నుండి విశాఖ నగరం మీదుగా రవాణా అవుతున్న గంజాయినే 77 కేసుల్లో 4604 కిలోలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న 6459 కిలోల గంజాయిలో 71.శాతం, విశాఖపట్నం ద్వారా వివిధ ఇతర రాష్ట్రాలకు రవాణా చేయబడిందన్నారు. స్వాధీనం చేసుకున్న 6459 కిలోల గంజాయిలో 2880 కిలోల గంజాయి ఇతర రాష్ట్రాలు ప్రధానంగా ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్. ఢిల్లీ. బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తెలంగాణలకు రవాణా చేయబడిందన్నారు. సిటీ పోలీస్, సెబ్ అధికారులు 247 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే 5131 పెంటాజోసిన్ ఇంజెక్షన్, 11.114 సేడెక్టివ్ మాత్రలు, 85 ఎలఎస్ఏ బ్లాట్‌లు, 2 కిలోల నల్లమందు, 126.2 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేశారు. పెంటాజోసిన్ ఇంజెక్షన్ల ప్రధాన నిందితుడు అనుపమ్ అధికారి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. ప్రభుత్వ స్థలాలు, విద్యా సంస్థల వద్ద 146 హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి, ముఖ్యమైన జంక్షన్లలో విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. నగరంలో 85 మంది డ్రగ్స్ ఎండ్ యూజర్లను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చి డీ అడిక్షన్ సెంటర్‌కు వెళ్లాలని సూచించినట్టు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా కల్వర్టు






చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చోడవరం వెంకన్నపాలెం గ్రామ సమీపంలో అత్యంత రద్దీ గలప్రదాన రహదారిలో ఉన్న కల్వర్ట్ గోడలు విరిగిపోయి చాలా ప్రమాదకర పరిస్థితిలో ఉండటంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో వెంకన్నపాలెంలో ఉన్న కొందరూ యువకులతో కలసి కర్రల సహాయంతో తాత్కాలికంగా ఒక దడిలాగా కట్టి ప్రయాణికులను అలెర్ట్ చేయడంకోసం, అలాగే అధిదికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు గుర్తుచేయాలనే ఉద్దేశ్యంతో ప్రమాద సూచికలు తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఈ దారిలో నిత్యం ఎందరో నాయకులు అధికార ప్రయాణం చేస్తూనే ఉంటారనీ, సుమారు 6 నెలలు కిందట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కూడా చిరిగిపోయాయి తప్పా ఇప్పటికీ కూడా ఎవ్వరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికే ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కల్వర్టు వద్ద రక్షణ గోడలు నిర్మించాలని కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మరింత ఆందోళన కలుగుతుందని చెబుతున్నారు. జరగరాని ఘోరం జరగకుండా ఉండాలంటే తక్షించే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్ని స్థానాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**రాబోయే రోజుల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం -ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులందరికీ అందేలా చూడాలి : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ**

చోడవరం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త




వచ్చే 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జగనన్న సచివాలయం కన్వీనర్లు, గృహసారథుల (జేసీఎస్) మండల కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ధర్మశ్రీ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చక్కని పాలన జరుగుతోందన్నారు. ప్రజల్లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఉన్న సానుకూల ధోరణిని ఓట్ల రూపంలో తీసుకురావాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తే 175 స్థానాలు గెలవడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకూ తీసుకెళ్లాలని, ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా కలిసి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. రాబోయే రోజుల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం కానుందని చెప్పారు. సీఎం జగన్ లాంటి ధైర్యమైన నాయకుడు ఉండడం సంతోషదాయకమన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. సీఎం జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. సీఎం జగన్ బలమైన నాయకుడు అయినందునే శత్రువులు ఏకమయ్యారన్నారు. ఎనభై శాతం ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీని మళ్లీ అధికారంలోకి తేవడానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. వైఎస్ఆర్ సిపిలో కష్టపడి పనిచేసిన వారికి తగిన సమయంలో తగిన గుర్తింపు, విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు సంబంధిత వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చోడవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.అప్పలనాయుడు తన సిబ్బందితో గౌరీపట్నం గ్రామ జంక్షన్ వద్ద అక్రమంగా గౌరీపట్నం పెద్దేరు నది నుండి ఇసుకను దొంగతనంగా ట్రాక్టర్లో తరలిస్తున్న గౌరీపట్నం చెందిన దొండ రవికుమార్ అరెస్టు చేసి ఇసుకతో ఉన్న ట్రాక్టర్‌ని సీజ్ చేశారు.

## తారకరత్నకు ఘన నివాళ్లు

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సినీనటుడు, నందమూరి తారకరత్న అకాల మరణంపట్ల టీడీపీ శ్రేణులు సోమవారం సాయంత్రం ఘనంగా నివాళ్లు అర్పించారు. ముందుగా తారకరత్న చిత్రపటానికి రాష్ట్ర పార్టీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ఎన్ రాజులు పువ్వుల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. నిబద్ధత గల వ్యక్తని, భవిష్యత్తు ఉన్న నేతను కోల్పోయామన్నారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టీడీపీ నాయకులు వైయిబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, వంగలపూడి గోవిందు, నానేపల్లి రాఘవులు, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, అకేటి శాంతి, పెదిరెడ్డి శ్రీను, చిట్టిబాబు, గుర్రం రామకృష్ణ, గొంజాల లక్ష్మణరావు, సీనియర్ పార్టీ నాయకులు, అల్లాడ రాము, కె.వి. సత్యనారాయణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, మీగడ సత్తిబాబు, కోసూరి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, కోన అప్పలరాజు తదితరులు ఉన్నారు.







టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి వేపాడ చిరంజీవి నక్కపల్లి వచ్చిన సందర్భంగా రాష్ట్ర టీడీపీ నేత పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించిన దృశ్యం... సభలో మాట్లాడిన టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్, కొప్పిశెట్టి వెంకటేష్‌లు ఉన్నారు. (నక్కపల్లి-ప్రభాతవార్త)

## ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి సహకరించండి :ఎంపీపీ అనూషదేవి




చింతపల్లి ఫిబ్రవరి20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు చేరవేసేందుకు, అదే విధంగా మారుమూల గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూషదేవి అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీడీవో లాలం సీతయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సాధారణ సర్వసభ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జైతి రాజులమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రహదారి, రవాణాతో పాటు విద్య, వైద్యం, రక్షిత త్రాగునీటి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, అదేవిధంగా ప్రతి గ్రామానికి సిమెంటు రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వైకాపా ప్రభుత్వానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథి జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీలతో కలిసి ఉద్యమాల్లో పాల్గొన రాదని, అటువంటి ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగాలకు రాజీనామాలు చేసి రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం కల్పిస్తున్న జీతభత్యాలు తీసుకుంటూ ప్రతిపక్ష రాజకీయ పార్టీల పక్షాన రాజకీయం చేస్తున్న ఉద్యోగులపై ఆయా శాఖల ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏ పార్టీతో సంబంధం లేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా సర్వసభ్య సమావేశాలకు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు హాజరై ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని వివిధ పంచాయితీలకు చెందిన అత్యధిక సర్పంచ్‌లు నిధులులేని సమావేశాలు తమకెందుకు అంటూ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఏటిదబ్బ్యాఓ జయ నాగలక్ష్మి, ఎంఈఓ ప్రసాద్, ఐసిడిఎస్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్ రమ్య, విద్యుత్ శాఖ ఏఈ రమణ, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ స్వర్ణలత, ఈవోపీఆర్డి శ్రీనివాస్, వివిధ పంచాయితీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సూచిక బోర్డుల నిధులు సంగతి తేల్చండి : జెడ్పీటిసి బాలయ్య



చింతపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉపాధి పథకంలో మండలంలోని వివిధ ప్రాంతాలకు సూచిక బోర్డుల నిధులు గోల్ మాల్ అయ్యాయని వాటిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో లాలం సీతయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీపీ కోరాబు అనూష దేవితో కలిసి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా అనేక పనులకు నేమ్ బోర్డుల నిర్మాణం కొరకు నిధులు వెచ్చించడం జరిగిందని, ఆ నిధులతో చేపట్టిన నేమ్ బోర్డులు కార్యరూపం దాల్చలేదని ఆయన ఎన్ఆర్ఈజీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల క్రితం సమాచార హక్కు చట్టం ప్రకారం తాను దరఖాస్తు చేశానని ఇంతవరకు తనకు సమాచారం ఇవ్వలేదని ఆయన తెలిపారు. నేమ్ బోర్డులు కొన్ని చోట్ల ఏర్పాటు చేస్తే వాటికి నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, మరి కొన్ని చోట్ల నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయమై జిల్లా పరిషత్ సమావేశం, ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో ప్రస్తావించడమే కాకుండా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి గోల్ మాల్ అయ్యిన ఉపాధి హామీ నేమ్ బోర్డుల గురించి దృష్టి సారించి నిగ్గు తేల్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జైతి రాజులమ్మ, మండల ఉపాధ్యక్షులు సాగిన వెంగళరావు, గోపి నాయక్ శారద, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## పాఠశాలలోనే కుప్పకూలిన టీచర్



మోతుగూడెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో లెక్కమాస్టర్‌గా విధినిర్వహణ చేస్తూన్న ఎం.టి.ఎస్ రస్కిన్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. పాఠశాల ఆయన కుర్చీ నుండి జారిపడిపోయారని హుటాహుటిన తనతోటి సిబ్బంది స్థానిక ఏపి జెన్కో ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న భవ్య హెల్త్ సర్వీస్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. దాంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన మృతి చెందిన విషయం తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతిని వెలుబుచ్చారు.

## 23 వరకు ఎమ్మెల్సీ ఓటు నమోదు

ఆనందపురం,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం ఇంకా ఓటు నమోదు చేసుకోని వారు ఈనెల ఫిబ్రవరి 23వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవడానికి చివరి అవకాశం కలదని కావున ఇంకా ఎవరైనా డిగ్రీ చదివి ఓటు నమోదు చేసుకొని వారందరూ నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నానని కోరాడ అప్పలస్వామి నాయుడు మాజీ సర్పంచ్, వైఎస్ఆర్పిపి వికలాంగుల విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు తెలిపారు.

## భీమిలి జీవీఎంసీ స్పందనలో 5 ఆర్జీలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినటుల్లు జోనల్ కమీషనర్ బి.రాము సోమవారం తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-3, ఇంజినీరింగ్ విభాగానికి-1 యుసిడి విభాగానికి-1చొప్పున అర్జీలు వచ్చాయి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.


## రాజకీయ ఆణిముత్యం తారకరత్న : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో చురుకుగా పనిచేస్తూ, తాత నందమూరి తారక రామారావు ఆలోచన విధానంతో రాజకీయ ఓనమాలు నేర్చుకొని, ప్రజాసేవ కోసం రాజకీయ రంగ ప్రవేశం చేసి అందరి మన్ననలు పొందిన యువ కిషోరం నందమూరి తారకరత్న ఇక మన మధ్య లేరు అనే మాట తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన మనో వేదనను మిగిల్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. నందమూరి తారకరత్న (40) మరణవార్త విని తెలుగుదేశం పార్టీ దిగ్భ్రాంతికి గురైంది. ఈ సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అధికారంలోకి వచ్చేవిధంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలసి సుదీర్ఘ పాదయాత్రకు రూపకల్పన చేసుకున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం పార్టీకి తీవ్రనష్టం మిగిల్చిందని అన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న నాయకుడు, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీలో క్రియాశీల రాజకీయాల్లో భాగస్వామి కావాలనుకున్న వ్యక్తి మన తారకరత్న అని అన్నారు. పాదయాత్ర ప్రారంభంలో గుండెపోటు రావడం, 23 రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఈ లోకం విడిచి వెళ్లిపోవడం బాధగా ఉందని అన్నారు. నందమూరి తారకరత్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నానని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవ కుమార్, అప్పికొండ నూకరాజు, జలగడుగుల మురళి, వాడమొదలు సత్యారావు, కంచెర్ల కామేష్, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, వియ్యపు పోతురాజు, నొల్లి రమణ, అల్లిపిల్లి సతీష్, అప్పికొండ నర్సింగరావు, వాడమొదలు రాంబాబు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, లక్ష్మణరావు, సత్తరపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త నమూనాలు సేకరణ



భీమునిపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఒకటో వార్డు, జివిఎంసి, ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టలో ఏ.ఎన్.ఎం.ఎస్. హేమలత, ఆశా వర్కర్ మాదాబత్తుల స్వాతి, పాఠశాలలో వైరల్ ఫీవంతో బాధపడుతున్న విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన విద్యార్థులకు పారాసెటమాల్ టాబ్లెట్స్ అందించారు. నీరసంగా ఉన్న విద్యార్థులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించారు. రక్తనమూనా పరీక్షల నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఈ వైద్య సదుపాయం అందడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నం నందు సోమవారం జరిగిన ఓపెన్ డే కార్యక్రమానికి భీమిలి పరిధిలో ఉన్న వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు డిగ్రీ కళాశాలలో ఉన్న మౌళిక వసతులను, కళాశాల అందించే వివిధ రకాల కోర్సులను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాలలో ఉన్న ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, క్రీడా సముదాయాన్ని, మహిళా సాధికార విభాగం, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, జెకెసి ల్యాబ్ మొదలగు విభాగాలను ఆసక్తిగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. మంజుల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యా బోధనతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి



భీమునిపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కె.నగర పాలెంను భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఏ.బాలామణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించమని ఉపాధ్యాయులను ఆదేశించారు. వర్క్ పుస్తకాలు, విద్యార్థుల నోట్స్‌లు, ఇంకా బాగా సరిదిద్దాలని సూచించారు. విద్యార్థులపై ఇంకా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవాల ని సూచించారు. ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ఇప్పటినుండే వారి వివరాలను స్థానికంగా ఉండే అంగన్వాడీ సెంటర్ నుండి సేకరించి భద్రపరచుకోమని సూచించారు. ఇంగ్లీష్ డిక్షనరీలు విద్యా ర్థులు ఉపయోగించేలా ఉపాధ్యాయులు అలవాటు చేయాలని తెలియజేశారు. లీడ్ (అభ్యసనాభివృద్ధి కార్యక్రమం) తరళ్ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి.శ్రీరాములు, ఉపాధ్యాయులు కె.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ




ఆనందపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యా ర్థులకు సాయంత్రం వేళలలో అల్పాహారం ను సోమవారం నుండి ప్రారంభించారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థలు, గొట్టిపల్లి భజన మండలి సభ్యులు అలాగే విశాఖకు చెందిన సాయి భక్తుడు పిఎస్ఎన్ మూర్తి సంయుక్తంగా టెన్త్ విద్యార్థుల కు సాయంత్రం అదనపు తరగతులను పురస్కరించుకొని పౌష్టికాహారంతో కూడిన పౌష్టికాహారాన్ని నిత్యం 80 మంది విద్యార్థులకు వారు పబ్లిక్ పరీక్షలకు వెళ్లే వరకు పంపిణీ చేయను న్నారు. పాఠశాల హెచ్ఎం రుత్తల సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాయి భక్తుడు పిఎస్ఎన్ మూర్తి, శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం కో-ఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్, కో-కన్వీనర్లు కోరాడ తమ్మునాయుడు, డిపి రాజు, బాల వికాస్ కో-ఆర్డినేటర్ డబ్బీరు వెంకట సంతోష్ కిరణ్, వత్సవాయి కృష్ణమూర్తిరాజు, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

### శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని దర్శించిన

## జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు



పద్మనాభం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభ మండలం, పద్మనాభం గ్రామంలో వెలిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు దంతులూరి పెదబాబు దంపతులు సోమవారం దర్శించుకుని అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు పద్మనాభం ఎంపీపీ కే.రాం బాబు స్వాగతం పలికి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పద్మనాభం పశు వైద్య కేంద్రానికి నీటి సదుపాయం కల్పించిన

## పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి



పద్మనాభం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

పద్మనాభం మండలం, పద్మనాభం గ్రామంలో ఉన్న పశు వైద్య కేంద్రానికి రెండు సం.ల నుండి నీటి సమస్య ఉండుటచే తన సొంత నిధులతో పద్మనాభ ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి కొళాయి వేయించి నీటి సౌకర్యాలు కల్పించి సమస్యను పరిష్కారం చేశారు. ఈ విధంగా చేయడం వల్ల పశు వైద్య కేంద్రానికి వచ్చే పశువులకు సిబ్బందికి తాగునీటి అవసరాలు తీరాయని రైతులు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ కంటుబోతు ఎర్రి నాయుడు నాయుడు, భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

### 25 కేంద్రాలలో థియరీ పరీక్షలు -36 కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలు -17 కేంద్రాలలో ఒకేషనల్ పరీక్షలు -ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ తనిఖీ అధికారి ఉమారాణి



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ నాలుగు వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నందున, అల్లూరి సీతారామరాజు జిల్లలో అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేశామని ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ తనిఖీ అధికారి పి.ఉమారాణి తెలిపారు. ఇప్పటికే పరీక్షల షెడ్యులు ప్రకటించినందున విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు పాడేరు డివిజన్‌లో 15, రంపచోడవరం డివిజన్‌లో 10 మొత్తం 25 కేంద్రాలు ఎంపిక చేయటం జరిగిందని, ప్రాక్టికల్ పరీక్షలకు పాడేరు డివిజన్‌లో 16, రంపచోడవరం డివిజన్‌లో 18 మొత్తం 34 కేంద్రాలు ఎంపిక చేయటం జరిగిందని, అదేవిధంగా ఒకేషనల్ పరీక్షలకు పాడేరు డివిజన్‌లో 15, రంపచోడవరం డివిజన్‌లో 2 మొత్తం 17 కేంద్రాలు ఎంపిక చేయటం జరిగిందని ఆమె వివరించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సాధారణ, ఒకేషనల్ కలిపి 6,534 మంది విద్యార్థులు (అందులో సాధారణ పరీక్షలకు 5,385 మంది, ఒకేషనల్ పరీక్షలకు 1,149 మంది విద్యార్థులు) రెండవ సంవత్సరం సాదారణ, ఒకేషనల్ కలిపి 5,654 మంది విద్యార్థులు (అందులో సాధారణ పరీక్షలకు 4,897 మంది, ఒకేషనల్ పరీక్షలకు 757 మంది విద్యార్థులు) హాజరు కానున్నట్లు ప్రాంతీయ తనిఖీ అధికారి తెలిపారు. అదేవిధంగా బోటనీ, జువాలజీ ప్రాక్టికల్ పరీక్షలకు 1,556 మంది చొప్పున, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్ పరీక్షలకు 2,795 మంది చొప్పున, మొత్తం 8,702 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు.

## పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ



మాడుగుల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపేన గ్రామంలో గల మేడిశెట్టి అర్జునరావు కుటుంబంలో జరిగిన ఒక కార్యక్రమంలో సోమవారం సుమారు 200 మంది పేదలకు చీరలు దుప్పట్లు స్టీల్ బాక్సులు కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అర్జున్ రావు ఈశ్వరరావు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశ్రీకి పలువురు శుభాకాంక్షలు



చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కరణం ధర్మశ్రీ వివాహ మహోత్సవ దినోత్సవ సందర్భంగా సోమవారం ఆయనకు పలువురు శుభాకాం క్షలు తెలియజేశారు. చోడవరం పార్టీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మూడేళ్ల మహాలక్ష్మి, బేన్నవోలు సర్పంచ్ ఎం.శంకర్రావు, సుధీర్ తో పాటు, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడ వాక సత్యారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఇంకా నాయకులు కార్యకర్తలు ధర్మశ్రీకి వివాహ మహోత్సవరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోన్ టు స్పందనలో 3 వినతులు



మధురవాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-2 కార్యాలయంలో జోనల్ కమీషనర్ కనక మహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 3 వినతులు స్వీకరించారు. 5 నుంచి 13 వార్డులకు సంబంధించి వచ్చిన సదరు దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపి తగుచర్యల నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి శానిటరీ సూపర్‌వైజర్, పబ్లిక్ హెల్త్, సూపరింటెండెంట్, వాటర్ సప్లై, ఎలక్ట్రికల్ రెవెన్యూ, యూసీడ్ విభాగాల అధికారులు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్స్, జోనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాయోగం : యోగా గురువు ఉపేంద్ర సాయి

నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మానవుడు తనలో ఉన్న అతీతమైన శక్తిని తన కోసం వినియోగంలోకి తీసుకురావడమే యోగా ముఖ్య ఉద్దేశం అని యోగా గురువు ఉపేంద్ర సాయి అన్నారు. అందరికీ ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతత లక్ష్యంగా స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన శ్రీ ఋషి గురు యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం కేంద్రం రెండవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇది సాధారణ యోగ శిక్షణ కాదని, కరోనా తర్వాత అనేక ప్రత్యేకతలతో రూపొందించామన్నారు. కరోనా తర్వాత రోగ నిరోధక శక్తి తగ్గడం, ఊపిరితిత్తులు, గుండె బలహీనమవడం, మానసిక ఒత్తిడి, నీరసం తదితర లక్షణాలు అనేక మందిలో కనిపిస్తున్నాయన్నారు. వీటన్నిటికీ పరిష్కారం మన చేతుల్లోనే ఉందని, యోగ సాధన ద్వారా సంపూర్ణ ఫలితం చేకూరుతుందన్నారు. ప్రతి మనిషి జీవన విధానంలో మార్పులు రావాలని, నవీన ప్రపంచంలో ఎవరి ఆరోగ్యాన్ని వారే కాపాడుకోవాలన్నారు. ఏమి తింటున్నామో అనేది ముఖ్యం కాదని, అంతర్గత అవయవాలు ఎంత ఆరోగ్యంగా ఉన్నాయో చూసుకోవాలన్నారు. వీటన్నింటికీ చక్కని పరిష్కారం యోగా, ధ్యానం, ద్వారా పొందుకోవచ్చని ఆయన అన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం ఆదిత్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నర్సీపట్నం పరిసర ప్రాంతాలల్లో ఉన్న శివాలయాల్లో దాహంతో వచ్చిన భక్తులందరికీ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెదబొడ్డేపల్లి శివాలయం, బలిఘట్టం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి శివాలయం, కేడీపేటలో శ్రీవిశ్వేశ్వరస్వామి శివాలయం, కోటవురట్ల మండలం రాజుపేట శివాలయంలో భక్తులు అందరికీ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల కరస్పాండెంట్ లగుడు హరి ప్రసాద్, ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఎస్.రామజోగారావు, డైరెక్టర్స్ కె.రమణ, ఎం.వెంకట్ ఆధ్వర్యంలో భారీగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. లగుడు హరిప్రసాద్, ఎస్.రామజోగారావు మాట్లాడుతూ దాతలు సహకారం ఆదిత్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థిల సహకారంతో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, విద్యార్థులకు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పోలీసులు పట్టుకున్న లారీలను విడుదల చేయాలంటూ ధర్నా



నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పోలీసులు పట్టుకున్న తమ ఇసుక లారీలను వెంటనే విడుదల చేయాలంటూ నర్సీపట్నం లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సాయంత్రం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇసుక లారీలను విడుదల చేయడానికి రూరల్ ఎస్సై రామారావు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. స్వయంగా ఆర్డీఓ చెప్పినప్పటికి విడుదల చేయలేదని వాపోయారు. తమ లారీలు రోజుల కొద్ది పోలీస్ స్టేషన్ల వద్ద ఉంటే మా జీవనోపాధి ఏమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లారీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై సత్వర పరిష్కారం : నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమానికి అనూహ్యమైన స్పందన వస్తోంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో జయరాంకు విన్నవించుకుంటున్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా అధికారుల పని తీరులో మార్పు మాత్రమే కాకుండా ప్రజలకు సైతం తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఒక భరోసా వచ్చిందని అందుకే ప్రతి సోమవారం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని ప్రజలకు మరింత దగ్గరయ్యేలా చేసేందుకు క్రుషి చేస్తున్నామని ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామంలో ఆస్తి తగాదా విషయమై అందిన ఫిర్యాదు మేరకు రోలుగుంట తహశీల్దార్‌కు ఆర్డీవో ఫోన్ చేసి విచారణకు ఆదేశించారు. స్పందనలో అందిన ఫిర్యాదుకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆర్డిఓ జయరాం ఆదేశాలు జారీ చేశారు.

## ఘనంగా స్పోర్ట్స్ డే



యలమంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పాఠశాల ఆవరణలో సోమవారం స్పోర్ట్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యలమంచిలి మండల విద్యాశాఖ అధికారి విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు శారీరక ఎదుగుదల కోసం ఆటలు ముఖ్యమైనవని తెలిపారు. చిన్నతనం నుండే విద్యతోపాటు క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో యోగాభ్యాసాలతో ఎంతో అలరించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లను అందజేశారు. ఆర్ఐ రమణ ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్ డీన్ దత్తు అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు ఏవో ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి

యలమంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి గా వేపాడ చిరంజీవి రావు పోటీ చేస్తున్నారని యలమంచిలి నియోజక వర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలి పారు. సోమవారం యలమంచిలి పట్టణం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల తరఫున ప్రభుత్వానికి ప్రజల గొంతును వినిపించడానికి టిడిపి బలపరిచిన అభ్యర్థిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో తాను పనిచేశానని ఉపాధ్యా యుల సమస్యలు తాను తెలిసిందని ఈ ప్రాంతంలో ఉండే నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వానికి తెలియ జేసేలా పట్టబద్ధులందరూ తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వచ్చే నెలలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సెమీ ఫైనల్ వంటివని అన్నారు. ప్రజలు టిడిపి పాలన కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇది రుజువు అవుతుందని తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100% ఓటింగ్ జరిగేలా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రధానంగా ఓటింగ్ జరిగే రోజున పార్టీ నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్ సమీపంలో ఉండాలని తనకు వచ్చే పట్టభద్రులను మన వాళ్ళు ఉన్నారు మన ఓటు వేయచ్చనే ధీమా వ్యక్తం అవుతుందని వారికి భయం కూడా పోతుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు భాగంగా ఒకటో నెంబర్ వెయ్యాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు చోడవరం ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీశ్వర్ రావు, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్, రాష్ట్ర నాయకులు రాజాన రమేష్, ధూళి రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనం వెంకటరావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
మంగళవారం 21 ఫిబ్రవరి 2023 7



## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోలా గురువులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా చెందిన మత్స్య కారుల కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు శాసనసభ మండలి అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ నేపథ్యంలో కోలా గురువులు మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యంత సన్నిహితంగా సేవ చేసేందుకు అవకాశం కల్పించారని అన్నారు.

## రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్‌పై ప్రాంతీయ కార్యశాల నిర్వహణ






11లో

## రాష్ట్రంలో కొత్తగా 875 రోడ్లు పునరుద్ధరణ

- జగన్ సారధ్యంలో పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ
: ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్తగా 875 రోడ్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో కీలకమైన ఐదు రోడ్లను యుద్ధ ప్రాతిపదికను పునరుద్ధరిం చేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఫుల్‌డెప్త్ రిక్లయేషన్ టెక్నాలజీతో రోడ్లు నిర్మించాలని నిర్ణయించిందని ఉమ్మడి గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఎఫ్డీఆర్ టెక్నాలజీతో వెయ్యి కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల సంబంధిత అధికారులను ఆదేశించారని అన్నారు. గతంలో రోడ్ల పునరుద్ధరణ నిధులను తెలుగుదేశం ప్రభుత్వం పసుపు కుంకుమ పథకానికి మళ్లించిందనన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో గత మూడేళ్ల కాలంలో రూ. 3.2 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షిం చిందని ఆయన చెప్పారు. పలు అంశాలపై ఆదివారం సోషల్ మీడియాలో విజయసాయిరెడ్డి స్పందించారు.

# పోలీసులే కిడ్నాపర్లు

- ప్రధాన నిందితుడు రౌడీ షీటర్ హేమంత్‌తో పాటు పది మంది అరెస్ట్
- రియల్టర్‌ను కిడ్నాప్ చేసి రూ.30 లక్షలు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు
- బెదిరించి రూ.8లక్షలు, బంగారం లాక్కున్న వైనం - దుండగుల చెర నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- సీపీ శ్రీకాంత్ ఆదేశాలతో రంగంలోకి 10 ప్రత్యేక పోలీస్ బృందాలు
- రూ.7.75 లక్షల నగదు, 11 మొబైల్ ఫోన్లు, 2 కార్లు, బెల్టులు, 2 విజిల్ కార్డ్‌లు, క్యాప్‌తో సహా రెండు జతల పోలీసు యూనిఫాంలు స్వాధీనం

11లో




## కోలాగురువులు నియామకంపై హర్షం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఎమ్మెల్సీగా ఏపీ మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గం మత్స్యకార నేత కోలా గురువులు గవర్నర్ కోటాలో నియామకంపై పలువురు మత్స్యకారులు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మాతృభాషా... తల్లి గర్భం నుంచి మొదలై కడదాక వీడనిది!

- నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

వార్త 11లో

## ఖాళీ స్థలంలో పార్కింగ్ జోన్ ఏర్పాటు చేయండి

జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

సీతమ్మధార రైతుబజార్ వద్ద వున్న జివిఎంసి స్థలాన్ని పార్కింగ్ జోనుగా ఏర్పాటు చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడవ జోన్ పరిధిలోని సీతమ్మధార రైతుబజార్ నుంచి మిగతా 11లో

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు



ఎలమంచిలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు కోరారు. ఎలమంచిలి పట్టణంలో వైసీపీ కార్యాలయంలో సోమవారం మండలంలోని సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీలు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి మిగతా 11లో



## నేడు ఉపమాక ఆలయంలో వెంకన్న స్వామి పెండ్లిరాట మహోత్సవం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగు బంగారం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శుభకృత్ నామ సంవత్సర పాల్గుణ శుద్ధ విదియ పూర్వాభాద్ర నక్షత్ర యుక్త మీన లగ్న మందు బుధవారం ఉదయం 07.58 నిమిషాలకు కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవములలో భాగంగా పెండ్లి రాట (పందిరి రాట) వేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులచే నిర్ణయించబడిన ముహూర్తం అనుసరించి నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ముందుగా విశ్వక్సేన పూజ మిగతా 11లో

## సముద్ర తీరంలో అపశృతి.. డిగ్రీ విద్యార్థి మృతి





నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన సందర్భంలో సముద్ర తీరంలో అపశృతి చోటు చేసుకుంది. మండలంలోని రాజయ్యపేట తీరం దగ్గరలో ఉన్న బోయపాడు మిగతా11లో

## అంగరంగ వైభవంగా నూకతాత సంబరం

తరలివచ్చిన భక్తులు ... మొక్కుబడులు చెల్లింపు



11లో

## గంజాయి నియంత్రణకు సమిష్టి కృషి

- 388 కేసుల్లో 6459 కిలోల గంజాయి స్వాధీనం - ఏడాదిలో 852 మంది గంజాయి నిందితుల అరెస్ట్ - ఒడిశా రాష్ట్రంలో గంజాయికి ప్రధాన వనరుగా కోరాపుట్ - అక్కడి నుండే విశాఖ మీదుగా గంజాయి రవాణా
- మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై పటిష్ట నిఘా - నిర్మూలనకై అవగాహన ప్రచార కార్యక్రమాలు : విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

విశాఖ క్రైం -ప్రభాతవార్త




విశాఖ నగరంలో గంజాయి నియంత్రణకు సెబ్ అధికారులతో సెబ్ పోలీసులు సమిష్టిగా కృషి చేస్తున్నారని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో గంజాయి రవాణా, వినియోగం ఎక్కువంటూ దుష్ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. విశాఖలో గంజాయితో పాటుగా మత్తు పదార్థాలు విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపినట్టు పేర్కొన్నారు. సిటీ పోలీసులు సెబ్ అధికారులతో కలిసి 388 కేసుల్లో 6459 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. గత ఏడాది మిగతా 5లో

## ఏపీ నుంచే 120 దేశాలకు యోకోహామా టైర్లు

సీఎం జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఏపీకి భారీగా పెట్టుబడులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో ప్రపంచ ప్రఖ్యాతి సంస్థలు ఏపీలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఏపీ నుంచే 120 దేశాలకు యోకోహామా టైర్లు ఇప్పుడు ఏకంగా జపాన్‌కు చెందిన ప్రముఖ టైర్ల తయారీ సంస్థ యోకోహామా...విశాఖ సమీపంలోని అచ్యుతాపురంలో 679 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. రూ. 679 కోట్లతో అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం, సెజ్‌లో యోకోహామా గ్రూప్ యూనిట్‌ను ప్రారంభించనుంది. ఈ యూనిట్‌లో 3.7కేజీల నుంచీ 1.26కేజీల బరువు ఉండే భారీ టైర్లను తయారు చేస్తారు. మన ఏపీలో తయారైన ఈ టైర్లను 120కు పైగా దేశాలకు ఎగుమతి చేయనుంది యోకోహామా... యోకాహామా విశాఖపట్నం ప్లాంట్ ద్వారా దాదాపు 10,000 మంది స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

## పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లతో సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫారం 6బి సేకరణ, భూముల రీ సర్వే, ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియ, మ్యూటేషన్ల తరస్కరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన పివిటిజిలందరిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఫారం 6బి పత్రాలు సేకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫారం 6బి సేకరణలో పాడేరు, ముంచంగిపుట్టు, జికె.వీధి, చింతపల్లి, మిగతా 11లో

## సీఎం జగన్‌పై ముస్లింల అసంతృప్తి




విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన 18 ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లపై రాష్ట్రంలోని పలు ముస్లిం సంఘాలు, ముస్లిం నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రకటించిన 18 అభ్యర్థుల లిస్ట్‌లో ఒక స్థానం కూడా ముస్లిం కమ్యూనిటీకి కేటాయించకపోవడం చాలా దారుణమని పేర్కొంటున్నారు. కేవలం ఓటు బ్యాంకుగానే ముస్లిం సమాజాన్ని వాడుకుంటున్నారని, పదవులలో ముస్లింలకు సమాన హక్కు కల్పించడం లేదని, ఉత్తరాంధ్రకు ముస్లింల ప్రాధాన్యత లేదని వారు ఆరోపించారు.

## అన్యాయంగా పింఛన్లను తొలగిస్తే న్యాయస్థానాలకు వెళదాం

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అన్యాయంగా పింఛన్లు తొలగిస్తే, న్యాయస్థానాలకు వెళదామని, తద్వారా న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సోమవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ మాట వినకపోతే పింఛన్లు తీసేస్తామని, అమ్మఒడి తీసేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి మీటింగ్‌లకు రాకపోతే పింఛన్లు కట్ అంటూ వాలంటీర్ల చేత బెదిరింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ పార్టీకి వారికి పింఛన్లు, మరికొన్ని పథకాలు తీసేశారన్నారు. ఈ విషయంపై ముందుగా ఎంపిడిఓ, ఆర్డీవోకు వినతులు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. వారంతా పింఛన్ల కోసం తిరిగి తిరిగి అలసిపోయారన్నారు. దీంతో వారంతా తన వద్ద ఆవేదన వ్యక్తం చేస్తే పింఛన్లు దాని వారిని సమకూర్చి హైకోర్టులో కేసు చేయడం జరిగిందన్నారు. దీంతో హైకోర్టులో వీరందరికి న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యంగా చేసినా మిగతా 11లో



## నేడు టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖపట్నం అనకాపల్లి విజయనగరం జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మంగళవారం విశాఖపట్నం రానున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. వై.వి.సుబ్బారెడ్డి విశాఖకు రైల్వేష్టేషన్‌కు ఉదయం 5.15 గంటలకు చేరుకుంటారని తెలిపారు.

## పద్ధతి మారాలి... లేకపోతే ఇంటికే సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దు

రెవెన్యూ వర్గాలకు హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే చెంగల్

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రెవెన్యూ అధికారులు సామాన్యులను ఇబ్బందులకు గురి చేయకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని, అలా చేయకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని, ముఖ్యమంత్రి జగనన్న ఆశయాలకు అనుగుణంగా ఉండాలని, అలా కాకపోతే ఆ ప్రజలే సక్రమమైన మార్గంలో పెడతారని, నేను చూస్తూ ఊరుకోనని మాజీ ఎమ్మెల్యే మిగతా11లో

## అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా?

స్పందనలో ఫిర్యాదు చేసిన పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు ఒక న్యాయం అన్న చందం గా జీవీఎంసీ అధికారులు వ్యవహరిస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. ఈమేరకు సోమవారం జరిగిన స్పందనలో అధికార పార్టీ నాయకులు పన్నుల ఎగవేత సీబీసీఎన్సీ అక్రమ నిర్మాణంపై జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబుకు ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16వ వార్డులోని ఇసుకతోటలో మేయర్ భర్త గొలగాని మిగతా11లో

## డాక్టర్ కుంభా రవిబాబును వరించిన ఎమ్మెల్సీ పదవి

### వైసిపికి విధేయుడుగా ఉన్నందునే ఎమ్మెల్సీ



పాడేరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త

వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు వైసిపి అధినేత ,రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వద్ద విధేయతగా ఉంటూ వస్తున్న ఎస్‌కోట మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీకమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబుకు పార్టీ అధిష్టాంం మరోక సారి గుర్తింపు ఇచ్చింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టం విడిపోయిన తర్వాత రాష్ట్రప్రభుత్వం తొలిసారిగా రాష్ట్ర ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేసి కమీషన్ చైర్మన్‌గా డాక్టర్ కుంభా రవిబాబును నియమించింది.ఎస్టీ కమీషన్ ఏర్పాటు తర్వాత రాష్టంలో కమీషన్ చైర్మన్ రవిబాబు,సభ్యులు విస్తృతంగా పర్యటిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ కమీషన్ సేవలను విస్మృత పరుస్తూ ఉన్నారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల గెలుపుకు తనకు ఉన్న అనుభవంతో ఎన్నికల్లో వ్యూహారచనలు చేస్తూ గిరిజనప్రాంతాల్లో వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపి గెలుపునకు డాక్టర్ కుంభా రవిబాబు కృషి చేసారు.అయితే అరకు అసెంబ్లీ నుంచి రెండు సార్లు వైసిపి టిక్కెట్ కోసం రవిబాబు ప్రయత్నించినా అప్పుడు ఉన్న రాజకీయ సమీకరణలో రవిబాబుకు టిక్కెట్ దక్కలేదు.అయినా పార్టీ పటిష్టతకు,గత ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేసారు.రవిబాబు సేవలను గుర్తించుకుని వైసిపి అధిష్టాంం,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్టీ కమీషన్ చైర్మన్ గా నియమించి రవిబాబు సేవలకు గుర్తింపు ఇచ్చారు.అయితే ఎవరూ ఊహించని విధంగా రాష్టంలో 18 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ సిద్ధం అవుతుంది.దీనికి సంబందించిన నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.సోమవారం రాష్ట్ర ముఖ్యసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి 18 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.ఈ ప్రకటనలో గవర్నర్ కోటా కింద ప్రస్తుత ఎస్టీ కమీషన్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుంభా రవిబాబు పేరును ప్రకటించడం ఆశ్చర్యంగా ఉంది.ఎవరూ ఊహించని విధంగా కుంభా రవిబాబుకు ఎమ్మెల్సీ పదవి పార్టీ అధిష్ఠాంం ఇవ్వడంతో విధేయుడుగా ఉంటున్న రవిబాబు సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారంటూ వారి మద్దతు దార్లు పేర్కొన్నారు. **ఎస్టీ కమీషన్ చైర్మన్,డాక్టర్ కుంభా రవిబాబు బయోడేటా:**డాక్టర్ కుంభారవిబాబు, పుట్టిన తేది 1958, మే 12వ తేదీ,విద్యార్హత ఎంఎ, పిహెచ్‌డి,డిటిఎ,డిఐడి,ఎస్టీ ఎరుకుల సామాజిక వర్గం,విజయనగరం జిల్లా ఎస్‌కోట ఎమ్మెల్యేగా 2004 నుంచి 2009 సంవత్సరం వరకూ ఎమ్మెల్యే పదవిలో ఉన్నారు.వైసిపి రాష్ట్ర ఎస్టీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గాను ఎన్‌టిఎఫ్ ఆల్‌ఇండియా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్‌అలాగే ఆంధ్రాయూనివర్సిటీలో 1989 నుంచి 2004 వరకూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసారు.జిల్లా రాష్ట్ర స్థాయి వివిద కమిటీల్లో పభ్యులుగా పనిచేసారు.రవిబాబు పార్టీ కి విధేయుడుగా ఉండటంతోనే ఎమ్మెల్సీ పదవిని గవర్నర్ కోటాలో సిఎం వైఎస్ జగన్ ఇచ్చి విధేయతకు గుర్తింపుగా ఎమ్మెల్సీ పదవి ఇచ్చినట్టుగా చెప్పవచ్చు.

## ఘనంగా శ్రీపోతురాజుబాబు పండుగ మహోత్సవం



కశింకోట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని తీడ గ్రామంలో ఆదివారం రాత్రి శ్రీకల్యాణలోవ పోతురాజుబాబు పండగ మహోత్సవం ఘనంగా జరిగింది.తీడ శివారులో ఉన్న శ్రీపోతురాజుబాబు ఆలయంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గోని ప్రత్యేక పూజలు నర్విహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గుర్రం పందేలు,ఎడ్లబండి పోటీలు నిర్వహించారు.వీటిలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి,స్థానిక సర్పంచ్ చిరికి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేసారు. సాయంత్రం పోతురాజుస్వామివారి ఆలయం వద్ద పెద్దఎత్తున తీర్థ మహోత్సవం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి దుంగ అప్పలనాయుడు,గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

## ధారమల్లేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు




గొలుగొండ పిబ్రవరి 20, ప్రభాతవార్త

మహశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా మూడోరోజు దారమతంలో ధారమల్లేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు తరలిచ్చారు. అమావాస్య సోమవారం ఉండటంతో భక్తులు పుణ్యాస్నానాలు అచరించి దారమల్లేశ్వరస్వామిని దర్శించుకోన్నారు. తమ కోర్కెలు తీర్చే జగమంతా..నీవే జంగమయ్య అంటూ పరమేశ్వరుని మొక్కారు. అలాగే తీర్థంలో పిల్లలతో అటవస్తువులు కోనుగోలు చేసి సోంత వాహనాలు అటోలల్లో ప్రయానం సాగించారు. అలాగే కోత్తపాలెం గ్రామస్తులు గ్రామంలో ఉన్న తాడుపెద్దుతో కలసి కోలాటం అదుతూ తీర్థం మెత్తం భక్తులకు ఆశీర్వాదం కల్పించారు.మూడురోజులు ఉత్సవాలు పూర్తి కావడంతో హుండీలను సీళ్ళువేసి గొలుగొండ పోలీసు స్టేషన్‌కు తరలించి భద్రపరిచారు. ఈ ఏడాది మూడురోజులు ఉత్సవాలకు భారీ భక్తులు తరలిరావడంతో ఏటువంటి అసౌకర్యాలు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. పోలీసులు గట్టి బదోబస్తు ఏర్పాటు చేసారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ మృతి

చింతూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చింతూరు మండలం చిదుమూరు వద్ద టియస్ 28,టిఏ 2022 నెంబరుగల ట్రాక్టర్ అదుపుతప్పి నున్నం నాగేశ్వరావు (48) అనే ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందాడు.తెలంగాణాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన ట్రాక్టర్ జామాయిల్ లోడుకోసం ఒడిస్సాలో పాడియా వెళ్తుండగా ట్రాలీఊడిపోయింది.దాంతో ఇంజన్ అదుపుచేయలేక డ్రైవర్ రోడ్డుపై జారిపడి మృతిచెందాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మావోయిస్టు దళ సభ్యుడి అరెస్టు

చింతూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చింతూరు మండలం లంకపల్లి సమీపంలో గాలి నారాయణరెడ్డి అనే మావోయిస్టు దళ సభ్యుడిని అరెస్టు చేసినట్లు చింతూరు సిఐ అప్పనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఫేజ్‌బుక్ పరిచయం ద్వారా మావోయిస్టు దళంలో చేరి 2020 ఇప్పటి వరకు ఎపి,తెలంగాణా,ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో తిరుగుతూ పలునేరాలకు పాల్పడినట్లు తెలిపారు.వాటిలో ఎటపాక మండలం బండిరేవు గ్రామములో 2021 నవంబర్‌లో పోలీసు ఇన్‌ఫార్మర్ అనే నెపంతో మడివి రాజ్‌కుమార్ హత్య,మల్లంపేట శివారుల్లో భూమిట్రాప్‌ల ఏర్పాటు,సర్వేల వద్ద బస్సు దగ్ధం,2022లో నలుగురు వ్యక్తులను ప్రజా కోర్టు నెట్టడం వంటి నేరాలతో సంబంధం ఉన్నట్లు తెలిపారు.

## పిహెచ్‌సి చుట్టూ పందుల వరద

### - భయాందోళనలో పేషెంట్లు



పాయకరావుపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పాయకరావుపేటలో పందుల ఆగడాలు హద్దులు దాటు లేకుండా పోతోంది. పందులను అరికట్టే విషయంలోపంచాయితీ అధికారులు పూర్తిగా చేతులెత్తేసి పందుల పెంపకందారులకు తొత్తులుగా మారిపోయారన్నఆరోపణలు బహిరంగంగానే వెల్లువెత్తుతున్నాయి. పందులపై చర్యలేవి అని అడిగిన ప్రతిసారి విలేఖరులకుఇదిగో చేస్తాం ఎల్లుండి పట్టేసుకుంటాం అంటూ కుంటిసాకులు చెపుతూ తప్పించుకుంటున్నారే తప్పవాటిమీద చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. మనుష్యులపై రాక్షసుల్లా వ్యవహరిస్తున్నపందులపై పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక పందులపెంపకందారులతో ఉన్నఆర్థికలావాదేవీలే కారణమన్న పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నప్పటికీ ఆరోపణలను త్రిప్పికొట్టేవిని పంచాయితీఅధికారులు చేయడండేదంటే ఏస్థాయిలో అవినీతికి అధికారులు దాసోహం అయ్యారో అందరినోటవింటున్న మాట. ఈ పందులు రోడ్డుమీద వీధుల్లోనూ చెలరేగిపోవడమే కాకుండా మనుష్యులకునిత్యజ్వరాలొచ్చేలా ప్రాథమికవైద్యఆరోగ్యకేంద్రాలను సైతం వదలడంలేదు. పాయకరావుపేటపట్టణంలో ఇటీవల కొత్తగా ప్రాథమికవైద్యఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆసుపత్రి చుట్టూ మొత్తం పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి.వ చటిపిల్లలతో వచ్చే పేషెంట్లు పసిపిల్లలతో వచ్చే గర్భిణీమహిళలతో పాటు అనేకమంది పేషెంట్లునిత్యం ఆసుపత్రికి వస్తున్నారు. ముఖ్యంగా దెబ్బలకి ఆయిన తరువాత చంటిపిల్లలతో ఆసుపత్రికి వస్తున్నవారు ఈ ఆసుపత్రి చుట్టూ పందులు చంటిపిల్లల్ని ఏంచేస్తాయో అన్న భయాందోళనలతోబిక్కుబిక్కుమంటూ చెందుతున్నారు. దున్నపోతుల మాదిరిగా ఉంటున్న ఈ పందులు ఒక్కసారిగా ఈ చిన్నారులమీద దాడిచేస్తే రుచిమరిగితే ఇక ఆచిన్నారులు సంగతి మరణమృదంగమే. ఇలాంటి ప్రమాదకరమైన పందులు ఆసుపత్రి చుట్టూ చిరిగిపోయి తిరుగుతున్నా పట్టించుకున్నవాడే కరువయ్యారని ఆసుపత్రి సిబ్బంది రోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొత్తగానిర్మించిన ఆసుపత్రికి ప్రహారీగోడ నిర్మాణం కూడా లేకపోవడంతో పందులు నేరుగా ఆసుపత్రిలోనికివచ్చేసి పేషెంట్లు మధ్య ప్రదక్షిణలు చేస్తూ పేషెంట్లకు సంబంధించిన దెబ్బాదార్లు తింటున్నాయి.చిన్నపిల్లలతో పేషెంట్లు బయటకు వస్తే ఈ పందులు దాడిచేస్తాయేమో అన్న భయం తల్లిదండ్రులలోనెలకొంది. అదేవిధంగా ఆసుపత్రి లోపలికి కూడా పందులు ప్రవేశించి చంటిపిల్లలకు హానిచేస్తాయేమోననిఆందోళన చెందుతున్నారు. తక్షణం నూతనంగా నిర్మించిన ఆసుపత్రికి ప్రహారీగోడ నిర్మించడంతో పాటుఆసుపత్రిచుట్టూ పందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది పేషెంట్లు కోరుతున్నారు.

## క్రికెట్ విజేత టీమ్‌లకు బహుమతులు



నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలోని శ్రీనూకతాతజాతర సంధర్భంగా చిరు నవ్వు క్రికెట్ టోర్నమెంటు అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 క్రికెట్ టీమ్‌లు పోటీలోపాల్గొన్నాయి. ఈ పోటీల్లో ఫైనల్‌కు కొత్తపేట రేవుపోలవరం గ్రామాల్లో ఆడటం జరిగిందిఈ పోటీల్లో కొత్తపేట క్రికెట్‌టీమ్ విన్నర్‌గా రేవుపోలవలరం టీమ్ రన్నర్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ అలాగే టిడిపిపార్టీసీనియర్ నాయకులు పిక్కిరాంబాబు, అలాగే చిరునవ్వు అసోసియేషన్ సభ్యులచేతులమీదుగా రేవుపోలవరం రన్నర్‌టీమ్ కెప్టెన్ మాధవరావుకు బహుమతులు అందచేసారు.

## శిక్షణ పూర్తిచేసుకున్న కనోసా విద్యార్థులకు సర్టిఫికెట్లు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం కనోసా స్కూల్ నందు హిందుస్థాన్ స్కౌట్సు అండ్ గైడ్సు అసోసియేషన్ 2021-22 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థులకు స్కౌట్సు అండ్ గైడ్సు లో3నెలలు శిక్షణ ఇచ్చారు. స్కౌట్సు అండ్ గైడ్సు లో 3నెలల శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్నవిద్యార్థులకు హిందుస్థాన్ స్కౌట్సు అండ్ గైడ్సు జిల్లా ఆర్గనైజింగ్ కమాండర్ జిఫణి ఆధ్వర్యంలోప్రిన్సిపాల్ సిస్టర్ సోఫియా, పిఇటి శ్రీను సమక్షంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను అత్యధిక మెజార్జీతో గెలిపించి తీరుతాం : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌ను గెలిపించుకొని తీరుతామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సోమ వారం టీఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుధాకర్ గెలుపుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఆయనను గెలిపిస్తాయని చెప్పారు. సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, రాజాన రామారావు, ఉరుకూటి చందు, బొడ్డు నరసింహపాత్రుడు, భూపతిరాజు సుజాత, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు, నాయకులు మంత్రి రాజశేఖర్, మంత్రి శంకర్‌నారాయణ, గొందేశి వెంకటరమణారెడ్డి, పూర్ణశర్మ, మంత్రి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## 63వ వార్డులో యువగళం, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలు

గాజువాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో యువగళం, ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలను విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని అది చూసి ప్రతిపక్షాలకు నిద్రలేకుండా పోయిందని అన్నారు. అనంతరం ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ వార్డులో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు అప్పారావు, వీరుబాబు, లక్ష్మి, రామలక్ష్మి, కుమారమ్మ, వరం, సత్యవతి, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం

గాజువాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం శ్రామికనగర్, కుంచమాంభకాలనీ ప్రాంతాల్లో నియోజకవర్గ కో-ఆర్డినేరట్ కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు తదితరులు పట్టభద్రులను కలిసి వారి మొదటి ప్రాధాన్య ఓటుని జనసేన బలపరిచిన బీజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎన్ మాదవ్‌కి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోసూరు తాతారావు, ప్లీడర్ ఈశ్వరరావు, సోమశేఖర్, నాగేశ్వరరావు, ప్రసాద్‌శర్మ, కట్టా పద్మ, ఆది.సత్తిబాబు, రంజిత్, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కోకో పోటీల్లో కాంస్యపతకం సాధించిన అక్కిరెడ్డిపాలెం విద్యార్థులు

గాజువాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో అండర్-14లో అక్కిరెడ్డిపాలెం పాఠశాలకు చెందిన విద్యార్థులు కాంస్య పతకం సాధించారు. విశాఖ జిల్లా తరుపున వివిద జిల్లాల పై విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లి అక్కడ మూడవ స్థానం సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 17,18,19తేదీల్లో భీమిలి పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో హేమలత, కీర్తన, ఢిల్లీలు విజయం సాధించినందుకు వీరిని పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోను

### పోలీసులకు ఫిర్యాదుచేస్తా - జెడ్పీటిసి వారా నూకరాజు




కొయ్యూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

తనపై నిరాధారంగా తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతోపాటు, లీగల్‌గా ముందుకువెళ్తానని జెడ్పీటిసి వారా నూకరాజు అన్నారు. సోమవారం విలే కరులతో మాట్లాడుతూ తనపై ఆదివాసీ జెఎసి కన్వీనర్ రామారావుదొర, మహిళాప్రతినిధి శ్యామల వరలక్ష్మి చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవన్నారు. తాఉ ఎక్కడ, ఎంతెంత ఆస్తులు సంపాదించానో తెలియజేయాలన్నారు. తన కుమారుడి పేరుమీద రుణంపొంది ఆ సొమ్ముతో తాను భూములు కొనుక్కున్నానన్నారు. అంతేతప్పా ఎవరి భూములు కాజేయలేదన్నారు. గతంలో తాను భూపోరాటాలు చేసి గిరిజనులకు భూములు పంచిపెట్టడంలో కీలకపాత్ర పోషించానని, ఏ ఒక్కరిదగ్గర ఒక్క ఎకరం కూడా భూమి లాక్కోలేదన్నారు. గిరిజనేతరులతో కలిసి ఉంటానని, అలాగని గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటే ఊరుకోనన్నారు. గతంలో రావనాపల్లి సుర్లకొండబాబు భూమిని ఓ గిరిజనేతరుడు ఆక్రమిస్తే తాను మరలా గిరిజనుడైన కొండబాబుకు అప్పగించేలా అధికారులపై ఒత్తిడితీసుకువచ్చామన్నారు. ఛటర్జీపురం, గదబపాలెం, రాజేంద్రపాలెంల్లో ఒక్క సెంటుభూమి ఆక్రమించలేదని, జలుమూరి కుటుంబీకులతో తనకు సంభంధమేమిటని, వారు రికార్డులు ఉండి విక్రయిస్తే కొనుక్కుంటానని, లేదంటే మానేస్తానన్నారు. కాని తనపై జెఎసినేతలు ఆరోపణలు ఎందుకు చేస్తున్నారో? అర్థంకావడం లేదన్నారు. తన తప్పు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని, నిరూపించకపోతే జెఎసినేతలు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆధారాలులేని ఆరోపణలు మానుకోవాలని హితవుపలికారు.

## కోడిపందాలపై పోలీసుల దాడి - ఆరుగురు అరెస్టు

కొయ్యూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెం శివారులో సోమవారం నిర్వహిస్తున్న కోడిపందాలపై కొయ్యూరు ఎస్ఐ రాజారావు తమ ఎపిఎస్పీ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న ఆరుగురిని, వారివద్దనుండి అయిదు కోడిపుంజులను, రూ.1000ల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ రాజారావు వివరించారు. ఇకముందు ఎవరైనా జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## శివాలయాల్లో అభిషేకాలు : జెడ్డంగి శివాలయం వద్ద అన్నదానం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి, అమ్మిరేకుల, గొబ్బిలమడుగు, కుంతీదేవి ఆలయం, జెడ్డంగి, వాతంగి శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు సోమవారం జరిగాయి. మహాశివరాత్రి ఉత్సవాలతో భాగంగా జెడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో భక్తులతో వేదపండితులు పుల్లాబట్ల ఆంజనేయశర్మ భక్తులతో అభిషేకాలు, పూజలను చేయించారు. మదేరువాగులో ఉదయం నుండే స్నానాలు, పితృదర్పన కార్యక్రమాలు, స్వయంపాక దాన పూజలు జరిగాయి. దాతలు కాళ్ళకూరి రాంబాబు, గుడివాడ రాజేష్, చేపూరి త్రిమూర్తులు, చిట్రా శ్రీను వారి ఆద్వర్యంలో ఆలయం వద్ధ అన్నదాన కార్యక్రమం జరిగింది. 21తేదీ మంగళవారం కూడా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయకమిటీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణాల్లో చెత్త లేకుండా పారిశుద్య నిర్మూలనా చర్యలు చేయించారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి ఆద్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించి సేవలను అందించారు. విద్యుత్ సమస్యలు రికుండా జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్ ఆద్వర్యంలో విధ్యుత్ సిబ్బంది విధులను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు యస్.పావని, శ్రీనివాస్, ఏ.కోటేశ్వరరావు, శ్రీనివాస్ సుబ్రమణ్యం, వంశీకృష్ణారెడ్డి, రొంగల కిషోర్, వైద్యసిబ్బంది బి.వి.రమణ, కె.లక్ష్మణరావు, యస్.పద్దరాజు, టి.నూకాలమ్మ, యం.కుమారి, ఆశవర్కర్లు జి.వసంతకుమారి, సిహెచ్. అరుణ కుమారి, పీడర్ అంబులెన్స్‌సిబ్బంది వి.వర్మ, ఇ.రాజబాబు, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు, గ్రేడ్ 2 లైన్‌మెన్లు గణేష్, రాజన్నదొర, బొమ్మితి వెంకటరమణ పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.



## బోనంగిపాలెంలో సమగ్ర భూసర్వేపై అవగాహన సదస్సు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గడుఒకుర్తి పంచాయతీ బోనంగిపాలెం గ్రామంలో మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆదేశాలుతో సర్పంచ్ సవిరాల చంద్రుడు అద్యక్షతన సమగ్ర భూసర్వే అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలో సుమారు 370 ఎకరాల భూమి సర్వే చేయాల్సి ఉంటుందని వీఆర్వో సరస్వతి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, వీఆర్వో సరస్వతి, సర్వేయరు శ్రీధర్, చలుమర్తి రమేష్‌బాబు, చేపా లాజర్‌బాబు, పొత్తూరు నాగరాజు, వార్డుమెంబరు కుంజం వీరవెంకటరమణ ,గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

## మాతాశిశుమరణాలు సంభవిస్తే ఇక కఠినచర్యలే

### సచివాలయ సిబ్బందికి డిఎల్‌పిఒ కుమార్ హెచ్చరిక

కొయ్యూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



మాతాశిశుమరణాలు సంభవిస్తే ఇక బాధ్యులైన సిబ్బందిపై కఠినచర్యలు తప్పవని డిఎల్‌పిఒ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మరియు మహిళాపోలీసులు పాఠశాలలను, అంగనవాడికేంద్రాలను తనిఖీచేసి వివరాలు సిఆర్ మొబైల్ యాప్‌లో నమోదుచేయాలని కోరారు. పౌష్టికాహారలోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేకశ్రద్ధవహించా లన్నారు. మాతాశిశుమరణాలు సంభవిస్తే సిబ్బందిపై వేటు తప్పదన్నారు. సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జలజీవన్‌మిషన్ పనులు, పన్నులవసూళ్లు, ముఖాధారిత హాజరు, తాగునీటిసరఫరా. పారిశుధ్యం, స్పందన, ఎన్నికలకోడ్‌అమలు తదితర అంశాలపై సమీక్షించారు. మార్చి31నాటికి అన్ని పంచాయితీల్లో పన్నులు వసూళ్లు పూర్తవ్వాలన్నారు. విధులకై గైర్హాజరవుతున్న కార్యదర్శులకు షోకాజ్‌నోటీసులు జారీచేయాలని, అవసరమైతే జీతభత్యాలు నిలిపివేయాలని ఎంపిడిఓకు సూచించారు. ఎప్‌ఆర్‌ఇజిఎలో లేబర్ మొబైలేషన్ జరగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీరోజ్, ఇఒపిఆర్డీ ఆర్‌పి నాయుడు, పలువురు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా కుంభా రవిబాబు ఎంపిక హర్షణీయం

### కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు



కొయ్యూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఎమ్మెల్సీగా ఎస్టీకమిషన్ చైర్మన్ కుంభారవిబాబును ఎంపికచేయడంపై ఎంపిపి బడుగురమేష్‌బాబు హర్షం వ్యక్తంచేసారు. రాష్ట్ర ఎస్టీకమిషన్ చైర్మన్‌గా నియమితులైన రవిబాబు ఎస్టీల అభ్యున్నతికి ఎంతో పాటుపడటమేకాకుండా మరోవైపు వైసిపిని కూడా బలోపేతం చేసారన్నారు. ఇప్పుడు పెద్దలసభకు రవిబాబును ఎంపికచేయడంతో గిరిజనుల సమస్యలను సభలో లేవనెత్తి వాటిపరిష్కారానికి ఆయన కృషిచేయడానికి మరింత వీలుకలుగుతుందన్నారు. ఎమ్మెల్సీగా కుంభారవిబాబును ఎంపికచేసినందుకు సిఎంజగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## ఈ ఎన్నికే ఉత్తరాంధ్రలో మార్పు తీసుకొస్తుంది

### ప్రతీ ఒక్కరూ కష్టపడండి : టీడీపీ రాష్ట్ర నేత అనిత




నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికే 2024 ఎన్నికల్లో టీడీపీకి కలిసికట్టుగా ముక్తకంఠంతో అధికారం కట్టబెట్టాలనే ఆలోచనలతో ప్రతీ ఒక్కరూ ముందుకొస్తారని, అమార్పు తీసుకొస్తుందని రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవికి మద్దతుగా మండల కేంద్రంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన నియోజకవర్గపు స్థాయి పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చిరంజీవి ఉన్నతమైన వ్యక్తని, అటువంటి వ్యక్తిని గెలిపించుకుందామని, మనకోసం కష్టపడుతున్న చంద్రబాబుకు గిఫ్టుగా ఇద్దామన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వం పై విసిగిపోయారని కూలి చేసే వ్యక్తి నుంచి ఐఎఎస్, ఐపిఎస్‌ల వరకు ఇదే పరిస్థితని, ఉద్యోగుల కన్నీటి వద్ద ముఖ్యమంత్రికి తగులుతుందన్నారు. చంద్రబాబుకు సీఎం పదవి కొత్తకాదని, కానీ ఈ రాష్టం నష్టపోతుంది ప్రజలు నలిగిపోతున్నారనే బాధే ఆయనను 74 సం.ల వయస్సులో ముందుకు నడిపిస్తుందన్నారు. ఎన్ని అవమానాలు భరించినా రాష్ట్ర ప్రజలు బాగుండాలని ముందుకు పోతున్న చంద్రబాబును చూసి జగనన్నకు భయం పట్టుకుందన్నారు. ప్రతీ ఒక్కరిని ఈ ఎన్నికల్లో కలవండి వివరించండి ఓటు చిరంజీవికి వేసేటట్టు చూడండి కొద్ది రోజులే ఉందని అనిత సూచించారు. విశాఖ గంజాయికి, డ్రగ్స్‌కు నిలయంగా మారిందని, ఐటి కంపెనీలు లేవన్నారు. యువత, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. అనంతరం అభ్యర్థి చిరంజీవిని పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్‌ఎన్ రాజు, మాజీ ఎమ్మెల్సే బుద్ధ నాగజగదీష్‌లు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో విజయం మనదే అది చూసి వైసీపీలో భయం పట్టుకుందన్నారు. చివరికి వీసి బరి తెగించాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. ఓటరును వదలవద్దు ఉద్యోగులను, కార్మికులకు, నిరుద్యోగులకు చెప్పండి ఈ ప్రభుత్వం మోసకరమైన ప్రభుత్వమని చెప్పారు. అభ్యర్థి చిరంజీవి నాయుడు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన తనను ఆదరించిన చంద్రబాబు రుణం తీర్చుకోలేనని సతమతమవుతున్న అన్ని వర్గాల వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వేపాడ చిరంజీవిని అనిత, పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. జిల్లా, మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, వైయిబోయిన రమణ, అమలకంటి అబద్ధం, జానకిశ్రీను, పెదిరెడ్డి చిట్టిబాబు, శ్రీను, అయినంపూడి అప్పలరాజు, జనార్ధన్, అకేటి శాంతి, రమాకుమారి, పల్లా రాంబాబు, కర్రి వెంకట సత్యనారాయణ, అల్లాడ రాము, సన్యాసిరావు, తాతారావు, మీగడ సత్తిబాబు, రాఘవులు, కోన అప్పలరాజు, కోసూరి శ్రీను, కొంద్రకాసులు, అల్లు చంటి, కొప్పిశెట్టి జగదీష్, రేబాక రమేష్‌లు ఉన్నారు.



# టెలీ మెడిసిన్ సేవల్లో ఏపీ టాప్



## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

టెలీ మెడిసన్ సేవల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు దేశం మొత్తం మీద అందించిన టెలీ మెడిసిన్ సేవల్లో ఆంధ్రప్రదేశ్ 30.84శాతం సేవలు అందించి రికార్డు సృష్టించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.86 కోట్ల మందికి టెలీ మెడిసిన్‌సేవలు అందించి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు విలువైన వైద్య సేవలు అందించిందని అన్నారు. ఏపీ తరువాత స్థానంలో పశ్చిమ బెంగాల్ నిలిచిందని అన్నారు.

**జగనన్న విద్యా కానుకతో విద్యార్థులకు మేలు:**

జగనన్న విద్యా కానుక కింద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేటర్ విద్యాసంస్థలకు ధీటుగా ఖరీదైన బ్యాగులు సౌకర్యవంతమైన బూట్లు, ఆకర్షణీయమైన యూనిఫామ్‌లు 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ద్విభాషా పాఠ్యపుస్తకాలు అందించడం ద్వారా విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు సకాలంలో విద్యా కానుక కిట్లు అందించేలా విద్యాశాఖ సన్నద్ధం అవుతోందని అన్నారు.

**ఏపీకి మరిన్ని వందేభారత్ ట్రైన్లు కావాలి**


విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ ట్రైన్ పెద్దఎత్తున విజయవంతం కావడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు ట్రైన్లునడపాల్సిన ఆవశ్యకత తెలియజేస్తుందని విజయసాయిరెడ్డి అన్నారు ఈమేరకు చెన్నై బెంగళూరు నగరాలకు విశాఖ నుంచి స్లీపర్ కోచ్ వందేభారత్ ట్రైన్ కేటాయించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కోరుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి దేశంలో అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో వైద్య కళాశాలలో అవయవ మార్పిడికి సంబంధించివైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని విజయసాయిరెడ్డి కోరారు. అవయవ మార్పిడిలో సాలీనా 27శాతం వృద్ధి నమోదయ్యిందని అన్నారు. అవయవ మార్పిడి సంబంధించి వైద్య సదుపాయాలు కొన్ని ఆసుపత్రులకే పరిమితమై ఉన్నాయని ఆయన కోరారు.

# 108 కలశాలతో అమ్మవారికి క్షీరాభిషేకం

ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జీవీయంసీ 9వ వార్డు హనుమంతవాక గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయం వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయ అధ్యక్షులు ఎస్ఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో సోమవారం 108 కలశములతో అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించి ఆలయ వద్ద నుండి పెదగదిలి పోలమాంబ అమ్మవారి గుడి వరకు నాదస్వర వాయిద్యాలతో, వేదమంత్రాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. వేకువజాము నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు విజయదుర్గాదేవి అమ్మవారికి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తెదేపా వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



# ఆనందమార్గకు విరాళం

ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఇందిరాగాంధీనగర్‌లో ఉన్న ఆనందమార్గ చిల్డ్రన్ హోమ్‌లో పిల్లలకు రాష్ట్ర భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్ విభాగానికి చెందిన పలువురు విశాఖ జిల్లా అధికారులు 50వేలు విలువైన సామగ్రిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి బాలకృష్ణ మాట్లాడుతూ పిల్లలు ఓర్పు సహనం అలవర్చుకొని క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. ఈ వసతి గృహంలో పిల్లలను సొంత పిల్లల కంటే ఎంతో ప్రేమ అభిమానంతో ఆనంద్ మార్గ సంరక్షించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా నగర్ సబ్ రిజిస్టర్ నారాయణ, మధురవాడ సబ్ రిజిస్టర్ మోహన్‌రావు, ఆడిట్ సబ్ రిజిస్టర్ గోపిచంద్, విశాఖ సబ్ రిజిస్టర్ గీతాలక్ష్మి, ఆనందమార్గ ఆచార్య సౌమ్యానంద అవధూత, రిటైర్డ్ సబ్ రిజిస్టర్ రమేష్, జూవనైల్ శాఖ ఇన్స్ట్రక్టర్ బాబురావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయండి

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 34 ఫిర్యాదులు



అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లాఎస్పీ ఎం.ఎస్. గౌతమిశాలి స్పందన కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ ఎం.ఎస్.గౌతమిశాలి సూచించారు.

# నేడు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవంను ఈనెల 21వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధురవాడ చంద్రంపాలెం జెడ్‌పి హైస్కూల్‌లో జరుగుతుందని ఇస్కఫ్ కార్యదర్శి పి.శ్యామ్‌సుందర్, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు టి.యస్.సుకుమారన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్రాంత పూర్వ ఉపకులపతి, ఆచార్య నాగార్జు యూనివర్సిటి ఆచార్య వి.బాలమోహనదాసు హాజరై తెలుగు భాషా ఔన్నత్యంను తెలియచేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనన్నారు.

# గిరిజన మృత శిశువు ఘటనపై దళిత సేన ధ్వజం

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయని కెజిహెచ్ నుండి ఇంటికి మృతశిశువుతో ద్విచక్ర వాహనంపై గిరిజన కుటుంబీకులు వెళ్ళిన ఘటన అమానుషమైన చర్య అని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ గొల్లమాల అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత సేన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ వారికోసం కెజిహెచ్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినప్పటికి కనీసం అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయని దుశ్చర్యను దళిత సేన తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సమాచార లోపం కాణంగా గిరిజనులకు అవస్థలు తప్పడం లేదన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చేవారికి ఈ కేంద్ర ఆసరా ఇవ్వకపోగా వారి ప్రాణాలు పణంగా పెట్టాల్సి వస్తుందన్నారు. శిశువు మృతదేహాన్ని తరలించడంలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్టీసెల్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళజతసేన సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, పుచ్చా కామేశ్వరరావు, తాటిపూడి సీతారాం, పట్నాల యూన్సీ, రాణి, జయకుమార్, రాంజీ అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు

## టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాఘునాథ్

ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

**వార్త ప్రభావం**

ఎవరైనా ఆక్రమణలకు పాల్పడి బడ్డీలు ఏర్పాటు చేసినట్లేయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జోన్-2 టౌన్ ప్లానింగ్ ఏసీపీ రఘునాథ్ వివరణ ఇచ్చారు. 'కనిపించని సుందర చిత్రాలు పట్టించుకొని జీవీయంసీ అధికారులు' అనే శీర్షికన ప్రభాతవార్త ఫిబ్రవరి 20వ తేదిన వార్తా కాథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ వార్త కథనంపై స్పందించిన జీవీయంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రఘునాథ్.. స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గోడపై వేసిన సుందర చిత్రాలు కనపించకుండా అడ్డంగా ఉన్న బడ్డీలను తొలగించినట్లు తెలిపారు. ఇకపై పాఠశాల ఆవరణలో ఎవరైనా బడ్డీలు ఏర్పాటు చేసి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం జీవీయంసీ సిబ్బంది పాఠశాల అవరణలో బడ్డీలు తొలగించడంపై విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





# కన్నా బాటలోనే పలువురు బీజేపీ నేతలు?

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

కన్నా బాటలోనే పలువురు బీజేపీ నేతలు, కన్నా ఇంటికి చేరుకున్న బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీలో పరిస్థితిలు బాగోలేవు అని అన్నారు. ఏపీ బీజేపీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని అన్నారు. బీజేపీ నేతలతో మాట్లాడే తీరిక అధిష్టానానికి లేదు అని వాపోయారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం బీజేపీ అధిష్టానం తగువిధంగా ఆలోచించాలని కోరారు.

# గీతం సైన్స్ ఫార్మశీ విద్యార్థులకు ఉద్యోగాలు

## 376 మందికి ప్రముఖ సంస్థలలో అవకాశం

రుషికొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



గీతం డీమ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో సైన్స్ ఫార్మశీ మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు సత్తా మోటారు మొత్తం 376మంది గీతం విద్యార్థులకు అధిక వేతనంతో ప్రముఖ సంస్థలు అవకాశాలు కల్పిచాయని గీతం కెరీర్ గైడెన్స సెంటర్ డైరెక్టర్ ఎస్ వంశీకరణ సోమయాజులు తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్ స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రముఖ ఔషధ పరిశ్రమ హెటీరో డ్రగ్స్ ప్రైవేట లిమిటెడ్ ఎరిజన్ లైఫ్ సైన్సెస్ విప్రో నెక్స్ట్ టర్న మైక్రాన్ దీమేధ్ కంపెనీ ఎడిపి హెక్సావేర్ ఔట్ సోల్ మై కెప్టెన్ ఎలుసి డేటా కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 220మంది విద్యార్థులకు రూ. 3లక్షల నుంచి రూ.7.5లక్షల రూపాయల వార్షిక వేతనం లభించిందని ఆయన తెలిపారు విద్యార్థులకు రూ. 3లక్షల నుంచి రూ. 7.5లక్షల రూపాయల వార్షిక వేతనం లభించిందని ఆయన తెలిపారు. విద్యార్థులకు నమూనా ఇంటర్వ్యూలు, నిరంతరం శిక్షణ ప్రాంగణ నియామకాలలో ఎంపిక కావడానికి ఉపయోగపడిందని కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సీనియర్ మేనేజర్ ప్రభమహంతి తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 156 మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీలు గ్రాసిమ్ పేయింట్స్ సీజ్‌ఫైర్ ఎమ్ఆర్ఎఫ్ టైర్స టిసిఐ లాజిస్టిక్స్ ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ బజాజ్ అలయెంజ్ ఫిలిప్స్ విప్రో హెచ్ డి ఎఫ్‌సి ఎస్సెట్ మేనేజ్‌మెంట్ బెర్కాడియా ఇండియా లిమిటెడ్ సంస్థలలో ఉద్యోగాలు లభించాయని గీతం కెరీర్ గైడెన్స సెంటర్ డైరెక్టర్ ఎస్ వంశీకిరణ్ సోమయాజుల తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబిఎ తదితర కోర్సుల ఆఖరి సంవత్సరం విద్యార్థులకు రూ. 10.5 లక్ష వార్షిక వేతనంతో ఉద్యోగాలు లభించాయని ఆయన పేర్కొన్నారు. మరికొన్ని బహుళజాతి సంస్థలతో పాటు ఫిన్‌టెక్ సంస్థలు గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలను నిర్వహించడానికి ఆసక్తి కనబరిచాయని కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఎం వెంకటేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం అభినందించారు.

# స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ప్రతివారం స్పందనకువచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను మరింత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిజిల్లా రెవెన్యూ అధికారికి వెంకటరమణ అర్జీలను స్వీకరించారు. డిఆర్ఓ దివ్యాంగుల వద్దకు వెళ్ళి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం స్పందనకు 159 అర్జీలు వచ్చాయి.

# ప్రచార సామగ్రి వివరాలు తెలియజేయాలి

## డిఆర్ఓ, ఎఆర్ఓ పి.వెంకటరమణ



అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మార్చి 13వ తేదీన జరగనున్న శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో పోటీచేసే అభ్యర్థులు రాజకీయ పార్టీల వారు ఉపయోగించే ప్రచార సామగ్రి వివరాలను తెలియచేయాల్సి ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి, సమాయ రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరపత్రాలు, గోడపత్రికలు ముద్రించిన ప్రెస్, వాటి సంఖ్య తెలియచేయాలని చెప్పారు. సిబిఎస్‌సి పరీక్షల మూలంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉన్న 202, 203 పోలింగ్ కేంద్రాలను జ్యోతి బాలవిహార -3కి మార్చడం జరిగిందని తెలియచేసారు. పబ్లిక్ ప్రైవేట్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బ్యానర్లు, హోర్డింగ్స్‌కు అనుమతికి సంబంధిత యజమాని ఇచ్చిన నిరభ్యంతర ధ్రువపత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో రాజాన దొరబాబు (సిపిఐ), సిహెచ్ నాగేశ్వరరావు (బిజెపి), అల్లురాజు (సిపిఎం), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి) సూపరింటెండెంట్ పి.లక్ష్మిదేవి, డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 22న అడ్మిషన్స్‌డే ఫెయిర్

## హాజరుకానున్న 15 విశ్వవిద్యాలయాలు



జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విదేశీ విద్యను అభ్యసించాలనుకునేవారికి యూనిఎక్స్పెర్ట్స్ సంస్థ అవకాశం కలి స్తుంది. దీనికి సంబంధించి ఆస్ట్రేలియా అడ్మిసన్స్‌డే కార్యక్రమాన్ని ద్వారకానగర్‌లో గల తమ కార్యాలయంలో నిర్వహిస్తామని బ్రాంచి మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. సోమవారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం 11 గంటల నుండి ఆస్ట్రేలియా అడ్మిషన్స్‌డే ప్రారంభం అవుతుందన్నారు. దీనిలో 15కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరుకావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్, ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రావాడనాయుడు, షారోన్ సైదారేఖ భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసిన కంభంపాటి హరిబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు సౌత్ బ్లాక్‌లోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. గవర్నర్ వెంట లేడీ గవర్నర్ డాక్టర్ జయశ్రీ కంభంపాటి హరిబాబు అన్నారు. మిజోరాం ప్రజల తరపున కంభంపాటి హరిబాబు ప్రధాన మంత్రి మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి, మిజోరాం గవర్నర్ ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జాతీయ యుద్ధ స్మారక చిహ్నాన్ని కంభంపాటి హరిబాబు సందర్శించారు. స్మారక పీఠంపై పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మన సార్వభౌమత్వాన్ని నిలబెట్టడానికి సైనికులు చేసిన అత్యున్నత త్యాగాలకు అభినందనలు తెలిపారు.

# ఏ దేశమేగినా...ఎదిగి.. ఒదిగిపోతున్న భారతీయులు

## అమెరికా జనాభాలో ఒక శాతమే ఉన్నా 6 శాతం పన్నులు చెల్లించేది ఇండియన్లే

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ఏటా పాశ్చాత్య దేశాల్లో ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు వ్యాపారాలు చేయడానికి పయనమయ్యే వారి సంఖ్య ఇండియాలో పెరిగిపోతోంది. ఇలా యువతీయుకులైన నిపుణులు, ఉన్నత విద్యా అభ్యసించాలనుకునే విద్యార్థులు అమెరికా కెనడా వంటి అమెరికా ఖండ దేశాలకు ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్సు వంటి ఐరోపా దేశాలకు వెల్లడం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగునాట మనందరికీ కనిపించే దృశ్యం చదువు ఉపాది కోసం దేశ ప్రజలు ఇతర సంపన్న దేశాలకు వలసపోవడం భారతదేశానికి ప్రయోజనకరమైగాని గతంలో పొరపాటున భావించినట్లు నష్టదాయకం కానేకాదు, ప్రపంచంలో అన్ని రంగాల్లో ఎనలేని ప్రగతి సాధించిన ఆమెరికాలో భారత సంతతి ప్రజల పాత్ర అత్యంత కీలకంగా మారిన విషయం తెలిసిందే గత పాతికేళ్లగా ఇండియా నుంచి ముఖ్యంగా తెలుగు ప్రాంతాల నుంచి విద్యార్థులుగా అమెరికా వెళ్లి ఉద్యోగులుగా అక్కడ స్దిరపడుతున్న యువతీయువకుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతోంది. వారికే కొన్నాళ్లకు గ్రీన్ కార్డులు తర్వాత అమెరికా సౌరసత్వం లభిస్తున్నాయి. 1965 నుంచి ఇలా అమెరికా వెళ్లిన డాక్టర్లు, ఇంజనీర్లు, ఇతర వృత్తి నిపుణుల సంఖ్య ఇప్పటికి శరవేగంతో పెరిగిపోవడంతో అమెరికాలో భారతీయ అమెరికన్ల జనాభా ఒక శాతానికి చేరుకుంది అమెరికా జనాభాలో భారత సంతతి జనం 42లక్షల వరకూ ఉంటారని అంచనా ఇతర జాతుల అమెరికన్ల తలసరి ఆదాయంతో పోల్చితే భారతీయుల ఆదాయం ఎక్కువ ఇతర ఆసియా దేశాల నుంచి వచ్చి ఉంటారని అంచనా ఇతర జాతుల అమెరికన్ల తలసరి ఆదాయంతో పోల్చితే భారతీయు ఆదాయం చాలా ఎక్కువ, ఇతర ఆసియా దేశాల నుంచి వచ్చి అమెరికాలో స్దిరపడిన వారితో పోల్చి చూస్తే ఇండియన్లు అత్యధిక ఆదాయం వేతనాలు వచ్చే నైపుణ్యమున్న ఉద్యోగాలు వ్యాపారాల్లో ఉండడమే దీనికి కారణం

**ఒక శాతం జనాభా ఉన్న భారతీయులు మొత్తం పన్నుల్లో 6శాతం చెల్లిస్తున్నారట**

పైన వివరించినట్టు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఒక శాతానికి కాస్త ఎక్కువ ఉన్న భారత సంతతి ప్రజల అక్కడి ప్రభుత్వాలకు వసూలయ్యే పన్నుల మొత్తంలో 6శాతం చెల్లిస్తున్నారంటే వారు ఎంతటి అభివృద్ధి సాధించారో అర్థం చేసుకోవచ్చు, ఈ విషయాన్ని ఇటీవల అమెరికాలోని జార్జియా రాష్ట్రానికి చెందిన అమెరికా ప్రతినిధులు సభ సభ్యుడు రిచ్మండ మెక్ కార్మిక్ వెల్లడించడం విశేషం వారు అమెరికా సమాజంలో ఒక శాతం మాత్రమే ఉన్నప్పటికి ఆరు శాతం పన్నులు చెల్లింస్తున్నారు. ఇండియన్ల ఉత్పాదక శక్తి అత్యధికం వారు సమస్యలు సృష్టించరు. చట్టాలకు విధేయులైఉంటారు. అని మెక్ కార్మిక్ ప్రశంసించారు. ఇటీవల అంటే 21వ శాతాబ్ధం మొదటి పాతికేళ్లలో భారతీయు విద్యార్థులుగా విదేశాలకు వెళ్ళి ఉద్యోగులుగా పాశ్యాత్య దేశాల్లో స్థిరపడడం వల్లే వారు ఊహించలేనంత ఎక్కువగా ప్రగతి సాధిస్తున్నారు. 2022లో ఇండియా నుంచి ఏడున్నర లక్షలమంది విద్యార్థులు 150దేశాల్లోని యూనివర్సిటీల్లో చదవడానికి వెళ్లారు. వారిలో మూడొంతుల మంది ప్రధానంగా అమెరికా కెనడా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వర్సిటీల్లో చేరారు. ఇలా పాశ్యాత్మదేశాల్లో ఉన్నత విద్య భారతదేశానికి ఆదాయంతో పాటు ఆయా దేశాలకు భారతీయుల నుంచి పన్నులు రూపంలో పెద్ద మొత్తంలో డబ్బు సమకూర్చుతోంది.

# నేడు నాగులకొండ ఆశ్లేషాచార్య సిద్ధాంతి రచించిన మూడు జ్యోతిష్య గ్రంథాల ఆవిష్కరణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శ్రీకంచి కామకోటీ పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వాముల వారి సువర్ణ దివ్య హస్తములతో అత్యంత ప్రాచీన జ్యోతిష్యగ్రంధాల ఆవిష్కణకు వేదక సిద్ధమైంది. లలితా నగర్ శంకరమఠంలో ఈ వేడుక సోమవారం నిర్వాహకులు గ్రంధకర్త, జ్యోతిష్య పండితులు నాగులకొండ ఆశ్లేషచార్యులు మీడియాకు తెలిపారు. పాతగాజువాక జ్యోతిష సరస్వతీ పీఠం నాగులకొండ ఆశ్లేషాచార్య సిద్ధాంతి చేసిన రచనలు చాలా విశిష్టమైనవి మహాపండిత మహారాజు శంభుసింహ ప్రణీత ప్రశ్న జ్ఞాన ప్రదీప మహాపండిత సుఖదేవ చతుర్వేది ప్రణీత మూక ప్రశ్న విచార రచనలకు ఎంతో వివరణతో అందరికి అర్ధమయే ్యలా తెలుగులో అనువాదం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పండితుల మధుర పాల శంకరశర్మ పుచ్చా శ్రీనివాసరావు ప్రముఖ పాత్రికేయులు కొప్పరపు కవుల మనుమడు మాశర్మ మోహన్ పబ్లికేషన్ అధినేత రామచంద్రరావు, నాగులకొండ సూర్యాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ అన్నదాత స్వర్గీయ మట్టపల్లి చలమయ్య సంస్మరణ

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



శ్రీస్వామ వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ వారు విశాఖ అన్నదాత స్వర్గీయ మట్టపల్లి చలమయ్య 6వ సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ సంఘ సేవకులు సిఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత ఎం.వెంకటరమణ హాజరయ్యారు. స్వర్గీయ చలమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం జివిఎంసి పారిశుద్య సిబ్బందికి పాదరక్షకులు, దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలమయ్య వర్ధంతి వేడుకలను వివేకానంద సంస్థవారు ఘనంగా నిర్వహిస్తున్నారని, విశాఖ అన్నదాతగా కీర్తిప్రతిష్టలు పొందిన చలమయ్య వర్ధంతి కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిధిగా పిలవడం, వివేకానంద సంస్థ వారుపేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి ఆయన తెల్సుకుని, తమ సహాయ సహకారాలు కూడా సంస్థకు తాము అందిస్తామని తెలిపారు. మట్టపల్లి హనుమంతరావు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ పీపుల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు వి.వి.రమణమూర్తి, చలమయ్య కుమారులు హనమంతరావు, యువనాయులు ద్రోణంరాజు, శ్రీవత్సవ, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సంస్థ సభ్యులు గజపతిస్వామి, తాతఅబ్బాయి, సత్తిబాబు, భాను, నల్లరాజు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



సానుకూల దృక్పదం కల్గి ఉన్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం పేర్కొన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, ఎస్సీఈఆర్టీ, రాష్ట్ర విద్యాశాఖలు సంయుక్తంగా పరీక్షపర్వ్ 4.0 పేరిట పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం మధురానగర్‌మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన డా.గొండుసీతారం మాట్లాడుతూ పరీక్షలు, మార్కుల సాధన ఒక్కటే జీవితానికి దిక్సూచి కాదన్నారు. ఇష్టపడి,కష్టపడిరాణించే ఏరంగానైనా ఎంచుకోవచ్చన్నారు. ఆందోళన దిగులు, భయంతోరాసే పరీక్షల్లో వచ్చే మార్కుల వల్లఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ఇటురాష్ట్రవ్యాప్తంగా జరిగేలా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో సారథ్యంలో పథక ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. భీమునిపట్నం డైట్‌కళాశాల ప్రిన్సిపల్ యు.మాణిక్యం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే దృక్పథం కలిగినవారు ఒత్తిడి, భ్రమలు విడనాడి ప్రశాంత వాతావరణం, సానుకూల దృక్పదం అలవర్చుకోవాలన్నారు. చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా సైకాలజీ విభాగం కన్వీనర్ డాక్టర్ జగ్గారావు మాట్లాడుతూ మార్కులు సాధన అన్నది పరీక్షలు జరిగే వారం రోజులముందు, లేదా పరీక్షలు జరుగుతున్న సమయంలో కాదని నిర్విరామ పుస్తక పఠనంతోనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష పర్వ్ 4.0 కో ఆర్డినేటర్ జె.మాధవి, స్కూల్స్ ఇన్స్పెక్టర్ స్వర్ణకుమారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శాంతికుమారి, సిఆర్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శకుంతల, ఫోరం ప్రతినిధులు లవకుశ, ప్రవీణ, త్రినాధ్, నజీమ,వార్డు సచివాలయ కార్యదర్శులు, వి.వేణు, జ్యోతి దేవి, కరిష్మ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పతంజలి యువభారత్ అధ్యక్షులుగా పుల్లేటి



చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా స్థాపించిన పతంజలి యువభారత్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా చోడవరం పతాంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ ఎన్నికయ్యారు. ఈ నెల 19న అనకాపల్లిలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ సోమవారం తెలిపారు. వైజాగ్ జిల్లా పతంజలి సంరక్షకులు సాయి నాగేశ్వరరావు అనకాపల్లి జిల్లా పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు దొరమ్ నాయుడు పాల్గొన్నారు. అలాగే సతీష్‌ని అనకాపల్లి జార్జ్ క్లబ్ పతంజలి యోగ సభ్యులు మునకపాక పతంజలి యోగ సభ్యులు నాగులపల్లి పతంజలి యోగ సభ్యులు చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం సభ్యులు తదితరులు అభినందించారు.

## దుర్గమ్మ వారి ఆలయ నిర్మాణానికి పైల విరాళం

మాడుగుల ఫిబ్రవరి 20ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం బి.సింగవరం గ్రామంలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు రూ.10వేలు తనవంతు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు శరగడం శివ, శరగడం సత్తిబాబు, దాడి రామునాయుడు, శరగడం సత్తిరాజు, శరగడం విశ్వనాథం, శరగడం దుర్గినాయుడు, రాపేటి తరుణ్, దాడి రాము తదితరులు సోమవారం ప్రసాదరావును కలిసి శ్రీ దుర్గాలమ్మ గుడి పునర్నిర్మాణం గురించి చెప్పారు. స్పందించిన ప్రసాదరావు పదివేల రూపాయలను విరాళంగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పైలాను అభినందించారు.

## ఘనంగా నాగవల్లి వసంతోత్సవం



చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చోడవరం శ్రీ స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి నాగవల్లి, వసంతోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి. జరగడం సింహనాయుడు దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారితో పాటు భక్తులు కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి జరుగుతున్న స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈనెల 21న పుష్పాంజలి సేవతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ తెలిపింది.

## సంతోషి మాత తీర్థానికి బూడికి ఆహ్వానం

మాడుగుల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మాడుగుల మండలం తేజ పురం జంక్షన్‌లో వేంచేసి ఉన్న శ్రీ సంతోషిమాత అమ్మవారి తీర్థ మహోత్సవం 24న నిర్వహించిన నేపథ్యంలో ఆలయ కమిటీ వారు సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని కలసి తీర్థ మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వానించారు. అలాగే తీర్థం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కాళ్ళ అమ్మ తల్లి నాయుడు మాట్లాడుతూ తీర్థం సందర్భంగా ఈ నెల 24న సామూహిక కుంకుమ పూజలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, మహిళలకు ముగ్గుల పోటీలు, సైకిల్ స్పీడ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సాయంత్రం తప్పెడు గుళ్ళు చిటికె చిటిక భజనలు కోలాటాలతో అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలను సందర్శించిన డిఆర్‌డిఓ, ఐఐఎస్‌సి శాస్త్రవేత్తలు





మాధవధార, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కుతూహలం కలిగి ఉండగలగడం, జ్ఞానాభివృద్ధికి మొదటిమెట్టు అని డా.పిఎస్ఆర్ శ్రీనివాస శాస్త్రి అన్నారు. డా.శ్రీనివాస శాస్త్రి డిఆర్‌డిఓలో పనిచేస్తూ పలు ఉపగ్రహాలను రూపొందించి కక్షలో ప్రవేశపెట్టిన శాస్త్రవేత్త అని ఉపగ్రహశకలాలు, జీవితకాలం ముగిసిన ఉపగ్రహాలు పెద్దగా అంతరిక్షంలో మిగిలిపోవడం, కొత్త ఉపగ్రహాల ప్రవేశానికి ఒక చిక్కు సమస్య తదితర సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్సాహం తులైన అధ్యాపకులు, విద్యార్థులు మంచి భవిష్యత్తుకు బాట వేసుకోగలరని ఆయన పునరుద్ఘాటించారు. ఐఐఎస్‌సి బెంగళూరు ప్రొఫెసర్ డా.రాధాకాంత్ పాఢి ప్రసంగిస్తూ రాకెట్ల రోజులలో సాంప్రదాయక విద్యాబోధనలు మరుగున పడిపోతాయని అధ్యాపకులు కొత్త బోధనా విధానానికి, ప్రాజెక్టుల ద్వారా బోధన కొనసాగించడానికి, కొత్త ఆవిష్కరణలు చేయడానికి అలవాటు పడాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇటువంటి అద్భుత శాస్త్రవేత్తలు సీతంలో అడుగుపెట్టడం సంతోషదాయకం అని కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు అన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నీ విజేతలకు జ్ఞాపికలు అందజేత

పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వార్షిక దివ్యకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 16,17,18 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా మంజరి అప్పల నాయుడు, సెగ శివశంకర్ నిలిచారు. వీరికి రూ.10,116 వేల నగదు బహుమతి, స్వామివారి చిత్రపటం, ముఖ్య అతిథులుగా హాజరైన అల్లూరి సీతారామరాజు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పి.శ్రీనివాసరావు అంద జేశారు. ద్వితీయ బహుమతి కిల్లో శ్రీధర్, పాంగి కిరణ్, పాడేరు విజేతలుగా నిలవగా వీరికి రూ.8 వేలు నగదు బహుమతి స్వామివారి చిత్రపటం వీరికి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్యాత్మిక సేవాబృందం సభ్యులు అందజేశారు. మొదటి బహుమతిని నగదు, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి సుబ్బారావు ఆర్థిక సహాయం చేసి సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవాబృందం, ఆలయకమిటీ ఉపాధ్యక్షుడు కొట్టగుల్లి రామారావు, రమేష్ నాయుడు, ముకుందరావు శోభా అప్పన్నదొర, ప్రధాన కార్యదర్శులు ఉప్పలవెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాసరావు, పలాసి బాలన్న, డి.బాబూరావు, కార్యదర్శులు శ్రీనివాస్ నాయుడు, పోతురాజు, సభ్యులు కొనే శివ, జవ్వాది త్రినాథ్, దాసరి నాగు, పెంటను పాడల్, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కె.మోహన్, రాంబాబు, సురేష్, ప్రశాంత్, బాలయ్య, ధీర తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, ప్రెసిడెంట్, రెడ్ క్రాస్ చైర్మన్ ఆదేశాల మేరకు పాడేరు ఏపిడిఏ సొంయువన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి రక్త దానం చేశారు. జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ డా.కృష్ణారావు, రెడ్‌క్రాస్ సొసైటి వైస్‌చైర్మన్ ఎస్.గంగరాజు మందల సిబ్బందికి రక్త దానంపై అవగాహన కల్పించారు. సుమారు 11 మంది రక్తదానం చేశారు. ముంచంగిపుట్టు ఎంపి డిఓ రెడ్‌క్రాస్ సెక్రటరీ పి.ఈశ్వరరావు డా.రూపక్, నాగరాజు మేనేజింగ్ కమిటీ సభ్యులు లోహితాస్, సూర్యారావు, సింహాచలం, మద్ద మణి ఇండ్‌బ్యాంక్ సిబ్బంది రాజబాబు, అప్పారావు, సతీష్ వెంకట్, కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పీవీటిజి సర్వేపై కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో పివిటిజిల సర్వే వేగవంతం చేయాలని కార్యదర్శులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు మండలంలో పివిటిజిల సర్వే నిర్వహించి వారి తాలూకా వివరాలు తెలియపరచాలని ఆదేశాలు జారీ చేయడంతో గతవారం కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి పివిటిజిల సర్వే వేగవంతం చేయాలని చెప్పడం జరిగిందని అన్నారు. అలాగే వేసవికాలం కావడంతో గ్రామాలలో నీటి సమస్య కొరవడకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ ఎలక్షన్స్ దగ్గర పడుతుండడంతో ప్రకటించబడిన అన్ని చర్యలు చేపట్టాలని విధులకు అందరూ హాజరవ్వాలని దొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏపిఆర్డి పాపారావు, అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న గెలుపు కోసం కలిసికట్టుగా పని చేద్దాం

### గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ శ్రేణుల సమావేశంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆదివాసీలకు చేకూర్చిన లబ్ధిని వివరించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అంతా కలిసి పనిచేద్దామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. అంతా ఓ టీమ్‌గా పని చేస్తే గతం కంటే ఎక్కువ మెజార్టీ వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆడిటోరియంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలోనే గిరిజనులకు లబ్ధి చేకూర్చిన పరిస్థితులు లేవని కేవలం జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అండగా నిలిచారని చెప్పారు. ఇంతకముందు పాలించిన పాలకులు ఎవ్వరూ గిరిజనుల సంక్షేమానికి కృషి చేసిన సందర్భాలే లేవని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మన ప్రభుత్వం చేసినటువంటి మేలును గడపగడపకు వెళ్లి గణాంకాలతో సహ వివరించగలిగితే జగన్మోహన్ రెడ్డిని ఆదరించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజనులకు అత్యధిక లబ్ధి చేకూరిందని దానిని వివరించి ఓట్లుగా మలుచుకోవడంలో విజయవంతం కావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ వివరించేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ముందుకు రావాలని ఆమె పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు తాను వెళ్ళినప్పుడు జగన్మోహన్ రెడ్డి పట్ల వారి చూపుతున్న ప్రేమ ఆప్యాయతలను మరువబోలేమని ఆమె చెప్పారు. ప్రతి గృహ సారథి వారికి అప్పగించినటువంటి గడపల్లో నిత్యం పర్యవేక్షణ చేస్తూ రాబోయే కాలంలో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎంగా గెలిస్తే ఎటువంటి మేలు జరగబోతుందన్న విషయంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులంతా ఓటు వేసేలా కృషి చేయాలని ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పట్టభద్రుల ఓట్లు ఖచ్చితంగా వైసిపి అభ్యర్థికి పడేలా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మినుములు సరస్వతి, పాడేరు ఎంపిపి సోనారి రత్నకుమారి, ఎంపీపీ, ఎంపిటీసీలు, సర్పం చులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బస వన్న దొర, సర్పంచ్ పార్వతమ్మ, లకె రామకృష్ణ, పశువుల సత్యనారాయణ, మినుములు కన్నాపాత్రుడు, మాజీ ఎంపిపిలు మంగలన్న దొర, రమణమూర్తి, సుశీల, నాగేష్, కూడా సింహాచలం, సర్పంచులు, వైసీపీ సీనియర్ నాయకులు, మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



చింతపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పనులు నిలిపి వేసి నిరవధిక సమ్మె కొనసాగిస్తామని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన క్షేత్రం గేటు ఎదురుగా కార్మికులు సోమవారం సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన చిన్నయ్య పడాల్ సమ్మెలో కూర్చున్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16,17 తేదీలలో నిరసనలు తెలియజేసి గత్యంతరం లేని పరిస్థితుల్లోనే కార్మికులు నిరవధిక సమ్మెకు వెళ్లడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య వర్తిత్వంగా ఉన్న కాంట్రాక్టర్ ని రద్దుచేసి నేరుగా యూనివర్సిటీ నుండి వేతనాలు వచ్చేటట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు పే స్కేలు అమలు చేయాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరతగతిన సమస్య పరిష్కారం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేశ్వరి, అర్జున్, నర్సింగరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందనల వెల్లువ

మోతుగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ఎపిజెన్కో తిరుపతి ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 14,15,16 తారీకులలో మూడు రోజులుగా తిరుపతిలో మహిళలకు క్రీడలు, కల్చరల్ ప్రోగ్రామ్‌లు నిర్వహించారు. ఇందులో పాల్గొని విజేతలుగా తిరిగి వచ్చిన లోయర్ సీలేరు క్రీడాకారులను ఎపిజెన్కో ఛీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో స్పోర్ట్ కౌన్సిల్ ఛైర్మన్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ అభినందనలు తెలియజేశారు. అలాగే స్పోట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎస్ఇ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సివిల్ ఇఇ బాబూరావు, స్పోట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ డి.ఇ.భీమవరపు బాలకృష్ణ, స్పోట్స్ సెక్రటరీ సతీష్ రాఘవన్ కూడా క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వీరవల్లి ప్రసాద్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ రామకృష్ణ కీడాకారులు జెన్కో ఉద్యోగులు పాల్గొన్నారు.

## డా.కుంభాకు ఎమ్మెల్సీ పదవిపై హర్షం : మిఠాయిలు పంపిణీ




పాడేరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు అంబేద్కర్ కూడలి వద్ద, డా.కుంభ రవిబాబుకి (ఎస్టీ కమిషన్ ఛైర్మెన్), గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ (ఎమ్మెల్సీ) పదవి ఇచ్చునందుకు, శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ ఛైర్మెన్ శతక బుల్లిబాబు పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద చిరు వ్యాపారస్తులకు, స్థానిక ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, పాడేరు మాజీ ఎంపీపీ రమణమూర్తి, కాడేలు ఎంపిటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, ఇరాడపల్లి సూపర్ ఎంపిటీసీ ముదిలి సత్యనారాయణ, కాడెలి సర్పంచ్ లక్ష్మిమోజా, పాడేరు ఎంపిటీసీ పాలసీ బాబురావు, మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ, సర్పంచ్ రవికుమార్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కిరిసిన భోజన్న, సింహాద్రి, రాజారావు (బిఎస్ఎన్ఎల్ అడ్వైసర్ కమిటీ మెంబెర్) సందీప్, త్రినాధ్, నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తా

### ఉత్తరాంధ్ర బీజేపీ పట్టభద్రుల అభ్యర్థి పివిఎన్ మాధవ్ -అరకు, పాడేరు అసెంబ్లీలలో విస్తృత ప్రచారం

పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



గిరిజన ప్రాంత అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని ఇప్పటికే తాను గతంలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. సోమవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకువేలీ, పాడేరు అసెంబ్లీలో బీజేపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ అరకు అసెంబ్లీలో బల్లుగుడా, ఆశ్రమ పాఠశాల, ఏకలవ్య, డిగ్రీ కళాశాల, స్పోర్ట్స్ స్కూల్, బివికె స్కూల్, స్కూలులో, పాడేరు జిల్లా కేంద్రంలో ఏపీఆరేజెసి, గురుకులం, ఎకలవ్య, పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రచారంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పాఠశాల ఉద్యోగిని ఉద్యోగులను పట్టభద్రుల ఓటర్లను అభ్యర్ధించారు. అనంతరం గిరిజన ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా ప్రత్యేక దక్షిణ కోస్తా రైల్వే జోన్ తేవటం, టీచర్స్‌కి ఏకీకృత సర్వీస్ రూల్స్ తేవడం, డి.సి.ఐ.ని ప్రభుత్వ రంగంలో ఉంచి వి.పి.టి., సి.పి. టి.లో కలపటం, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకే నిరంతరం పోరాటం, ఉత్తరాంధ్ర తాగు, సాగు నీటి ప్రాజెక్టు కోసం విశేషకృషి అన్ని రకాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడం, గిరిజన, దళిత బంధువులకు అండగా నిలవడం, ఉత్తరాంధ్రలో నెలకొల్పిన కేంద్ర సంస్థలకు స్థలాలు కేటాయించడం (సి.జి.హెచ్.ఎస్.. ఇ.ఎస్.ఐ. బి.వి.పి.ఎం., గిరిజన విశ్వ విద్యాలయం) అనేక ఉత్తరాంధ్ర మొత్తం అసెంబ్లీలకు జాతీయ రహదారుల నిర్మాణం బిల్లింగ్, ఆధునిక వసతులు నిర్మాణం, అనేక పర్యాటక ప్రాంతాల గుర్తింపు, నిధులు మంజూరు చేయడం, అల్లూరి స్మారక నిర్మాణం, వాటిని జాతీయ స్ఫూర్తి కేంద్రాలుగా గుర్తించటంతో బాటు అనేక సమస్యలు పరిష్కరించి ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి దోహద పడటం జరిగిందని గిరిజన ప్రాంతాల్లో పాడేరు, అరకు అసెంబ్లీలో 72 వన్ ధన్ వికాశకేంద్రాలు ఏర్పాటు, ఏకాలవ్య పాఠశాలలు మంజూరుకు కృషి చేశానని అయిన తెలిపారు. పివిఎన్ మాధవ్‌కు మద్దతుగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, అల్లూరి సీతారామ రాజు జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జీ రవికుమార్ పెనుమాక, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి కురుసా రాజారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాఘవేంద్రరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు లకే భాస్కర్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ముక్కి శేషాద్రి, బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర,, ఏబీవీపీ నాయకులు పాత్రుడు, అరుకు బీజేపీ మండల అధ్యక్షుడు స్వాభి రామచంద్ర, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బిసాయి మూర్తి, ఎంపిటీసీ తమ్మన్న, డుంబ్రిగుడా బిజెపి అధ్యక్షుడు ధర్మరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి దొంబి నాయుడు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సత్యవతి, పట్టభద్రుల ఓటర్లు, పాంగి రామయ్యా మాజీ ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీలోకి పలువురు చేరికలు

యలమంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



యలమంచిలి మండలం పరిధిలోని ఏటికొప్పాక గ్రామానికి చెందిన పలువురు జనసేన కార్యకర్తలు ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి నూతనంగా వచ్చిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జనసేన పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి



నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఎండలో పిల్లలను తిరగనీయకుండా చూడాలని పెదగుమ్ములూరుకు చెందిన డా. అనిల్ వర్మ చెప్పారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పిక్కి అప్పలనర్స ఈ శిబిరాన్ని ప్రారంభించారు. 800 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.అనిల్ వర్మ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలను జంక్ ఫుడ్స్, మాంస పదార్థాలు, కూల్ డ్రింక్స్‌కు దూరంగా సూచించారు. రక్తహీనత నివారించేందుకు పిల్లలకు ఎక్కువగా ఆకుకూరలు, పప్పు, కోడిగుడ్లతో కూడిన పోషక ఆహారాన్ని పెట్టాలన్నారు. పిల్లలకు గాని, పెద్దలకు గాని ఏమైనా అనారోగ్యం చేస్తే సొంత వైద్యం మానుకోవాలని, సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. రాజయ్యపేటలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో పీఆర్వో పిఎస్ రామరాజు, సిబ్బంది మల్లేశ్వరి, సంధ్య పాల్గొన్నారు.

## మౌలిక వసతులు లేనందున విద్యార్థులు తరలింపు

ఎస్.రాయవరం. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు సరైన మౌలిక వసతులు లేనందున పదో తరగతి విద్యార్థులను తరలించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం సుమారు 24 మంది విద్యార్థినులను తానాం గురుకుల పాఠశాలకు తరలించినట్లు ఉపాధ్యాయ వర్గాలు తెలిపాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు తల్లిదండ్రులతో చర్చించి పంపించినట్లు తెలియజేశారు. విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినుల పట్ల అధికారులు స్పందించినప్పటికీ మిగిలిన విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ అన్న కార్యక్రమం విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటవురట్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా జయప్రదం చేసే విషయంలో కృషి చేయాలని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్ల బాబురావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం జరిగిన గృహసారథులు సచివాలయ కన్వీనర్లు సమావేశంలో వారి విధులు చేపట్టే కార్యక్రమాలపై సూచనలు ఇచ్చారు. గృహసారథి కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లకు జడ్పిటిసి సిద్ధ బత్తుల ఉమాదేవి పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు. గృహ సారధుల బాధ్యతలు విధులపై బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైల రమేష్ ఎంతో చాకచక్యంగా వివరించారు. మనం చేసే ప్రతిపనిని ప్రజలలోకి తీసుకెళ్లాలని, గృహ సారధులు అంటే కురుక్షేత్రంలో పాండవులకు కౌరవులకు జరిగే యుద్ధంలో అర్జునుడికి రథసారథిగా శ్రీకృష్ణుడు ఎలా



అయి తే యుద్ధం గెలిపించాడు ఆ విధంగా అందరూ చేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాష్ట్ర పార్టీ నాయకులు దత్తుడు సీత బాబురాజు, మేజర్ పంచాయితీ సర్పంచ్ అనిల్, ఎంపీటీసీ వంగలపూడి రాంబాబు, ఎంపీపీ కిషోర్ వీళ్లంతా కలిసి, గృహ సారధికి ప్రతి ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించాలని సూచించారు.

## నేడు ఎంఆర్ఓ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం మంగళవారం 21న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కెవి పి అండ్ టి కాలనీ ఫీడర్, ఎల్‌టి లైన్లు విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు పి అండ్ టి కాలనీ ఏరియా, ఎన్ఎమ్‌సిహెచ్ స్కూల్ ఏరియా, పోస్ట్ ఆఫీస్ ఏరియా, ఎంఆర్ఓ ఆఫీస్ ఏరియా విద్యుత్ అంతరాయం ఉంటుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## నర్సీపట్నం అటవీశాఖ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గుంటూరు నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు డీఎఫ్ఎ రవిశంకర్ శర్మ అధ్యర్యంలో సోమవారం అటవీ శాఖ కార్యాలయంలో తనిఖీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసే వెళ్లిన బొత్స ఉద్యోగి ఇక్కడి కరుణా సామిల్లు యాజమాన్యానికి తొత్తుగా మారారన్న ఆరోపణలపై తాము విచారణ చేపట్టమన్నారు. వేములపూడి ప్రాంతానికి చెందిన చింతల అప్పలనాయుడు అనే వ్యక్తి కలప సరఫరా పేరిట ఫారెస్ట్ అధికారులకు సహకరించేవారని ఆరోపణలపై ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని తెలిపారు. ఇక్కడి డీఎస్ఓ కార్యాలయం అవినీతి అడ్డాగా మారిపోయిందని, కొన్ని సామిల్లులకు అనుకూలంగా ఇక్కడి సిబ్బంది పని చేస్తున్నారని, ప్రతి పనికి డబ్బులిస్తేనే చేస్తున్నారని ఆరోపణలున్నాయి. టేకు చెట్లు పర్మిట్ల కోసం కాళ్లరిగేలా తిప్పించుకుంటున్నారని, డీఎఫ్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని విజిలెన్స్ డీఎఫ్ఎ దృష్టికి తీసుకువెళ్లారు. విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిస్తామని, తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## సిఐ హామీతో ఆందోళన విరమించిన లారీ యజమానులు

నర్సీపట్నం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



నర్సీపట్నం లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు చేసిన ధర్నా కార్యక్రమాన్ని టౌన్ సిఐ నమ్మి గణేష్ విరమింప చేశారు. తమ ఇసుక లారీలు అన్యాయంగా పోలీసులు పట్టుకున్నారని ఆరోపిస్తూ ఆందోళన చేస్తున్న యజమానులు దగ్గరికి సిఐ నమ్మి గణేష్ వెళ్లి వారితో చర్చించారు. సాధ్యమైనంత వరకు రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సిఐ హామీ ఇవ్వడంతో సభ్యులు ఆందోళన విరమించారు.

## జీవో నెంబర్ 39పై సమావేశం

### -మార్గదర్శకాలను తెలియజేసిన సీపీ శ్రీకాంత్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

జీవో నెంబర్ 39పై పోలీస్ అధికారులకు సీపీ శికాంత్ మార్గదర్శకాలను తెలియజేశారు. సోమవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నగర పోలీసు అధికారులతో జీవో నెంబర్ 39పై సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్‌లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు జీవో నెంబర్ 39పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ ఇచ్చిన 448 ఏ స్టాండింగ్ ఆర్డర్స్ విధి విధానాలను తెలియజేశారు. సీఆర్‌పిసి 41ఏ పై 7సంవత్సరాల లోపు శిక్ష పడే అవకాశమున్న కేసులలో అరెస్ట్ చేయు విధి విధానాల గురించి, జీవో నెంబర్ 39ను ఖచ్చితంగా అమలుచేయాలని, వాటికి సంబంధించిన మార్గదర్శకాలను సి.పి శ్రీకాంత్ తెలియజేశారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 33 ఫిర్యాదులు

### -స్వయంగా ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ స్పందన కార్యక్రమా న్ని నిర్వహించారు. డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, ఏ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కే. రాజు, ఏడిసిపి గంగాధరం, ఏసీపీ గోవిందరావులతో కలిసి నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందనలో కార్యక్రమానికి 33 మంది ఫిర్యాదు దారులు అందజేశారు. సి.పి శ్రీకాంత్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## పద్ధతి మారాలి... లేకపోతే ఇంటికే సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దు

7వపేజీ తరువాయి

వైకాపా రాష్ట్ర నేత చెంగల వెంకట్రావు హెచ్చరించారు. సోమవారం నక్కపల్లి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న పలు విషయాలపై, రికార్డుల తారుమారు అవుతున్నాయని, సామాన్యులకు అన్యాయం జరుగుతుందని, సామాన్యులకు తన భూమికి సర్వే చేయించుకోవాలంటే వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఇలా అనేకమైన సమస్యలు తన దృష్టికి వచ్చాయని, అంటూ కార్యాలయానికి వచ్చారు. తహశీల్దార్ నీరజ వనితకు బాగానే ఉందని, కానీ సర్వేయరు ఇతర సిబ్బంది తీరు బాగోలేదని, పెదదొడ్డిగల్లు సర్వే నెం.1, పీడిక భూముల విషయంలో ఏమాత్రం తప్పుడుగా వ్యవహరించినా క్షమించేది లేదన్నారు. కార్యాలయం పరిస్థితి సీఎంఓ కార్యాలయానికి తెలిసిందంటే ఏ విధంగా ఉండో అర్థమవుతుందన్నారు. తహశీల్దార్ నీరజతో పరిస్థితులు వివరిస్తూ భవిష్యత్తులో జరగకుండా చూడాలని, సర్వే నెంబరు ఒకటి, పీడిక విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానన్నారు. ఆ సమయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వైకాపా నాయకులు దేవవరపు వెంకట సత్తియ్య, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారాజులతో పాటు పలువురు ఉండగా సామాన్యులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదని, అలా చేసిన అధికారులకు తగిన గుణపాఠం చెప్పాలని వారితో మాట్లాడారు.

## నేడు ఉపమాక ఆలయంలో వెంకన్న స్వామి పెండ్లిరాట మహోత్సవం

7వపేజీ తరువాయి

పుణ్యాహవాచనము శుద్ధి అనంతరం ముహూర్తమును అనుసరించి దేవాలయము ధ్వజస్తంభం వద్ద ఈ పెండ్లిరాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలియజేశారు.

## తీరంలో భక్తుల పుణ్యస్నానాలు

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా మండలంలోని సముద్ర తీరాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చి భక్తులు పుణ్యస్నానాలతో సముద్ర తీరమంతా సందడి నెలకొంది. రాజయ్యపేట, బోయపాడు, దొండవాక, డీఎల్ పురం, బంగారమ్మపేట సముద్ర తీరాలకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి పుణ్యస్నానాలను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఎస్ఐ శిరీష ఆధ్వర్యంలో తీరం వెంబడి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా సముద్రం ఒడ్డున ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్నానాలు చేశారు.



## దొండవాక తీరంలో అన్నసమారాధన

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మహాశివరాత్రి అమావాస్య పండుగ సందర్భంగా పెదతీనార్ల శివారు దొండవాక సముద్ర తీరానికి పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చిన వేలాది మంది భక్తులకు దొండవాక కమిటీ భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది భక్తులు పెద్ద ఎత్తున తీరానికి పుణ్యస్నానాలు ఆచరించేందుకు తరలివచ్చారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్ఐ శిరీషా చర్యలు తీసుకున్నారు.

## కేజీబివి తనిఖీ .. సంతృప్తి

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి కేజీబివి పాఠశాలను ఎంపిడిఓ దెందుకూరి సీతారామరాజు ఎంఇఓ డివిడి ప్రసాదులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పాఠశాలకు వచ్చిన వారు భోజనశాలను,



మెనూ పరిశీలనతో పాటు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం క్లాసుల వారీగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల క్రమశిక్షణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ చుట్టు జెరెన్ వైర్స్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ త్రివేణి వారిని కోరారు.

## నేడు అరకువేలి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అరకువేలి గ్రామంలో పాడైన విద్యుత్ పోల్స్ మార్పులు, లైన్ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 3గం. వరకు అరకువేలి, పానిరంగిని, రవ్వల గూడ, అరకు సంతబయలులో విద్యుత్ నిలిపివేయబడునని డిప్యూటీ ఈఈ జి.శివసత్యనారాయణ తెలిపారు.

## టిడిపి అభ్యర్థి విద్యావంతుడు వేపాడ చిరంజీవిరావును గెలిపించండి

### -మాజీ ఎమ్మెల్సీ పీలా గోవింద సత్యనారాయణ -పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్దనాగ జగదీష్ : మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు



అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలోని స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు పరిచయ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్తరాంధ్రలోని పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి డా.వేపాడ చిరంజీవిరావును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, కోట్ని బాలాజీ, మళ్ల సురేంద్ర, కాయల మురళీ, బీఎస్ఎంకె జోగినాయుడు, దాడి రమణమూర్తి, కొణతాల శ్రీనివాసరావు, పోలారపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి, సేనాపతి స్వరూప, కర్రిబాబీ, సంకర్ల పద్మలత, ఉడతా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్లిఫ్ అత్యాధునిక ల్యాబ్ ద్వారా 24 గంటల్లోనే నమూనాల రిపోర్టులు

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రెడ్‌క్లిఫ్ ల్యాబ్స్ అధునాతన ల్యాబ్‌ను విశాఖనగరంలోని మహారాణిపేటలో ప్రారంభించిందని ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, ఎండీ ధీరజ్‌జైన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని దక్షిణాది ప్రాంతాల్లో కంపెనీ యొక్క వ్యూహాత్మక విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ ల్యాబ్ డాక్టర్ పొలమరశెట్టి మేఘనాతో పర్యవేక్షించబడే అంతర్గత నైపుణ్యం కలిగిన అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు, శాస్త్రీయ అధికారుల బృందంతో సిబ్బందిని కల్గి ఉందని.ఈ ల్యాబ్‌లో బయోకెమిస్ట్రీ హెమటాలజీ, ఇమ్యునాలజీ, సెరాలజీ, క్లినికల్ పాథాలజీ, హార్మోన్లు వంటి క్లినికల్ లాబొరేటరీ విభాగాలున్నాయన్నారు. అన్ని రోగనిర్ధారణ పరీక్షల రిపోర్టులు 24 గంటల్లోపు ప్రయోగశాలల ద్వారా పంపిణీ అవుతాయని ఎండి ధీరజ్‌జైన్ పేర్కొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసానికి దోహదపడుతుంది

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



క్రీడల ద్వారా మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని సస్ సిఎండి శ్రీకాంత్ జాస్తి పేర్కొన్నారు. సస్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం ఆధ్వర్యంలో సోమవారం పోర్టుస్టేడియంలో స్పోర్ట్స్ వీక్ అన్నీస్పోట్స్ క్రీడా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకాజ్యోతితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి గాలిలోకి బెలూన్స్, శాంతిపావురాలనుఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు క్రికెట్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఇండోర్ గేమ్స్ తదితర క్రీడలను విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు. ఇడి ఆకాజ్యోతి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ విద్యార్థులకు సొంతమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్‌పై పాంతీయ కార్యశాల నిర్వహణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ విశాఖలో రోటరీ పబ్లిక్ ఇమేజ్‌పై ప్రాంతీయ కార్యశాలను నిర్వహించింది. ఇందులో విశాఖపట్నంలోని 18 విభిన్న రోటరీ క్లబ్‌ల నుంచి 80 మంది రోటరీ సభ్యులు పాల్గొన్నారు. జోనల్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ పిడిజి సిహెచ్ కిషోర్‌కుమార్ పాల్గొనేవారిని స్వాగతించారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ఫోటోలను పంచుకోవడం ద్వారా సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని పేదలు ఎలా ప్రయోజనం పొందుతున్నారు. ప్రజా ప్రతిష్టను పెంచడానికి దీర్ఘకాలిక సేవ కార్యక్రమాలను ప్రారంభించాలని అభ్యర్థించారు. రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ చేస్తున్న కృషిని జిల్లా ప్రజాప్రతినిధి చైర్మన్ శ్రీరామ్ అభినందించారు. ప్రతి ఒక్కరూ కొన్ని విలువైన చిట్కాలను ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. రోటరీ చెందినది ఇలాంటి వర్క్‌షాప్ ను నిర్వహించడంలో రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ చేస్తున్న కృషిని జిల్లా ప్రజాప్రతినిధి చైర్మన్ శ్రీరామ్ అభినందించారు. ప్రతి ఒక్కరూ కొన్ని విలువైన చిట్కాలను ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. రోటరీ వైజాగ్ డైమండ్స్ ప్రెసిడెంట్ గోకవరపు రాంబాబు ప్రారంభోపన్యాసం చేసి, గత జిల్లా గవర్నర్‌లు, జిల్లా నాయకులు తమ అభిప్రాయాలను అనుభవాలను పంచుకోవడానికి స్వాగతం పలికారు.

## ఖాళీ స్థలంలో పార్కింగ్ జోన్ ఏర్పాటు చేయండి

7వపేజీ తరువాయి

ఎంజి హాస్పిటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీతమ్మధార రైతుబజార్ వద్ద జివిఎంసి ఖాళీ స్థలంలో పార్కింగ్ జోన్ ఏర్పాటుతో పాటు రోడ్డు ఆక్రమణలు తొలగించి నడక దారి నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ ఒక క్రమపద్ధతిలో పెట్టుకొనేందుకు ఏర్పాటు చేయాలని, ఆ పార్కింగ్ ఖాళీ స్థలంలోనే అనువైన చోట్ల హాకర్స్ వారికి కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా మోడర్న్ టోయ్లెట్‌ను నిర్మించాలని తెలిపారు. సీతమ్మధార రైతు బజార్‌లో పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించి, కాలువల్లోని పూడికలు తీయించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ముఖ్యంగా వ్యాపారులు, దుకాణం దారులు ప్లాస్టిక్ వినియోగ దారులకు ఇవ్వకుండా నిరోధించాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణరాజు, పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్‌కుమార్, జోనల్ కమిషనర్ జె.విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, డిసిపి పద్మజ, ఎసిపి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

7వపేజీ తరువాయి

వై.రామవరం, చింతూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు. రానున్న పదిహేను రోజుల్లో పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ఎంఎల్‌సి ఓటర్లలో నకిలీ ఓటర్లు తొలగింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. రీ సర్వేలో సక్రమంగా జరగాలన్నారు. 385 గ్రామాల్లో భూములు రీ సర్వే పూర్తి చేయాలన్నారు. మ్యూటేషన్లు ప్రక్రియ పక్కాగా చేయాలన్నారు. సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ తప్పని సరిగా ముఖ హాజరు వేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, రంపచోడవరం ఐటిడిఏ పీఓ సూరజ్ ధనుంజయ్ గనోరే, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై. మోహన్‌రావు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

7వపేజీ తరువాయి

రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఎలమంచిలి మున్సిపాలిటీ, మండలం పరిధిలో గల గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి సుధాకర్‌కు ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటు వేసేలా ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్సీగా సుధాకర్‌ని గెలిపించుకోవడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్టు ప్రజలకు సంకేతం ఇవ్వాలన్నారు. తాను వార్డు ఎన్నికల నుంచి ఎమ్మెల్యే స్థాయి ఎన్నికల వరకు ఒకేలా చూస్తానని అందరూ కష్టపడి పనిచేసి సీతంరాజు సుధాకర్ విజయానికి కృషి చేయాలన్నారు. ఎలమంచిలి మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఒక కమిటీ వేస్తున్నామని ఆ కమిటీలో ప్రతి ఒక్కరికి కొంతమంది ఓటర్లను నిర్ణయిస్తామని వారి దగ్గరికి వెళ్లి సీతమ్మరాజు సుధాకర్‌కు ఒకటో నెంబర్ ప్రాధ్యానత ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ఎలమంచిలి అంటే జిల్లాలోనే అందరికీ ఒక ప్రత్యేకత ఉందని అందులోనూ ఈ ఎన్నికల్లో గెలిపించుకుని రాబోయే 2024 ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలో నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఏంపీపీ బోదపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తు జడ్పిటిసి సేనాపతి సంధ్యారామం, ఎలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర ఎలమంచిలి మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు త్రినాథ్ ఎలమంచిలి నియోజకవర్గ సర్పంచులు అధ్యుక్షులు రాజాన మహాలక్ష్మ, కొత్తలి స్వరంచ్ రాజు, ఎలమంచిలి మండలంలో గల సర్పంచుల ఎంపీటీసీలు ఎలమంచిలి పట్టణం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ ఆర్పిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సముద్ర తీరంలో అపశృతి.. డిగ్రీ విద్యార్థి మృతి

7వపేజీ తరువాయి

సముద్ర తీరంలో సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు చుట్టు ప్రక్కల భక్తులు వివిధ గ్రామాలనుంచి చేరుకున్నారు. ఆ సమయంలో మండలంలోని ఎన్.నర్సాపురంకి చెందిన పోతంశెట్టి చక్రియ్య (20) నక్కపల్లి డిగ్రీ కళాశాలలో చదువుతున్నాడు. సముద్ర స్నానానికి దిగి అలల తాకిడికి తట్టుకోలేక క్రింద పడిపోవడంతో పరిస్థితిని గమనించిన పోలీసులు, కుటుంబసభ్యులు హుటాహుటిన రక్షించే ప్రయత్నం చేయగా, ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు. డిగ్రీ చదువుతున్న కుమారుడు మృతిని తట్టుకోలేని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరై విలపించారు. ఎస్ఐ శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా?

7వపేజీ తరువాయి

శ్రీనివాసరావు, పేరు మీద రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ గా వాసుదేవ్ ఫంక్షన్ హాల్ నిర్మించారని తెలిపారు. 240 గజాలలో నాలుగు అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. అయితే కమర్షియల్ టాక్స్ రూ. 67వేల వేయవలసి ఉండగా కేవలం రూ. 1.130ల ట్యాక్స్ జీవీఎంసీ రెవెన్యూ అధికారులు చేశారని ఆరోపించారు. ఇదే వార్డులో రెసిడెన్సిల్ జోన్ చేశారని అపూర్వఫంక్షన్ హాల్ ఉందని దాన్ని సీజ్ చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా 22వ వార్డులో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ బిల్డింగ్ కట్టారని, దానికి బిల్డింగ్ ఫీజు రూ. లక్ష 40 కట్టించుకోలేదని సామాన్య ప్రజలకు ఒకలాగా, అధికార పార్టీ వారికి ఒకలాగ పన్నులు చెల్లించు కుంటున్నారని మండిపడ్డారు. జీవీఎంసీ కమిషనర్ కొత్త బంగ్లా పక్కన సిబిసిఎన్‌సి స్థలంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ స్మార్ట్ సిటీ వైజాగ్ మాజీ చైర్మన్ జీవి కలిసి అక్రమంగా క్రైస్తవ మిషనరీ వారిని బెదిరించి లోబరుచుకుని దొడ్డివారిలో టిడిఆర తెచ్చుకొని ప్లాన్ లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. సెల్లార్ లోని అక్రమ నిర్మాణాన్ని గతంలో తొలగించారని జీవీఎంసీ అధికారులను ప్రసన్నం చేసుకొని మరల బిల్డర్ అదే సెల్లార్లో రెండు ప్లాట్లు వేస్తున్నారని తెలిపారు జీవో 119 ప్రకారం హైకోర్టు ఉత్తర్వులు అదేశానుసారం సెల్లార్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. వీటన్నిటిపై చర్యలు తీసుకోవాని కమిషనర్ ఫిర్యాదు చేశామని చర్యలు తీసుకుంటే జీవీఎంసీ కి భారీగా ఆదాయం చేకూర్తుందన్నారు.

## అంగరంగ వైభవంగా నూకతాత సంబరం

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

చరిత్ర కలిగిన మండలంలోని రాజయ్యపేట నూకతాత సంబరం అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రంతా గ్రామంలో సంబరం సాగుతుంది. ఈ సంబరంలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. సోమవారం తెల్లవారు జామున ఒక పందిరి వేసి ప్రతిమలు ఉంచి పూజా కార్యక్రమాల అనంతరం పూజారి, ఆ ప్రతిమలను రాజయ్యపేట శివారు బోయపాడు తీరానికి తీసుకుని వెళ్లి స్నానం ఆచరించిన అనంతరం అక్కడ నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు. ఆ విధంగా వేలాది మంది భక్తుల నడుమ ఊరేగింపు ప్రతిమలతో వస్తున్న నూకతాతను భక్తులపై నుంచి దాటితే శుభం కలుగుతుందని భావించి వారు చీరలు పెద్ద ఎత్తున పరిచి వాటిపై పడుకొని భక్తిని చాటారు. పడుకున్న వారిపై నుంచి పూజారి దాటితే అనుకున్నది జరుగుతుంది. భావించి వారు ఆచరించిన తీరు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున తీర్థం సాగింది. ప్రసాదాలు స్వీకరించారు. ఈ నూకతాతను ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సంబరంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అన్యాయంగా పింఛన్లను తొలగిస్తే న్యాయస్థానాలకు వెళదాం

7వపేజీ తరువాయి

న్యాయస్థానంలోన్యాయం జరుగుతుందన్నారు. కోర్టులో పిటిషన్ పెట్టిన వారందరికి వెంటనే పాత బకాయిలతోపాటు పింఛన్ చెల్లించాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ విధంగా మాకవరపాలెం మండలంలో 4, నాతవరం మండలంలో 11, గొలుగొండ మండలంలో కొంత మందికి పింఛన్లు వచ్చాయన్నారు. వీరందరికి పాత బకాయిలతో కూడిన పింఛన్లు అందజేశారన్నారు. ఒక్క భీమబోయినపాలెంకు చెందిన రొంగలి నూకరాజు అనే వ్యక్తి 35 నెలలుగా పింఛన్లు ఇవ్వలేదని కోర్టు ఆర్డర్తో 35 నెలల పింఛన్ ఇవ్వాలని ఆదేశిస్తే సుమారు రూ.80వేలు అందజేశారన్నారు. ఎవరో భయపిస్తే భయపడాల్సిన అవసరం లేదని కోర్టులు ఉన్నాయన్నారు. త్వరలో ఇంటింటికి జగన్ స్టిక్కర్లు అంటించుకున్నారని, వాటిని అంటించనియ్యకపోతే పథకాలు నిలిపివేస్తారని బెదిరిస్తారని, ఎవరూ భయపడవద్దని, న్యాయస్థానాలు ఉన్నాయన్నారు. దీనిపై తన సహకారం ఉంటుందన్నారు.

## మాతృభాషా....తల్లి గర్భం నుండి మొదలై కడదాక వీడనిది..

### -నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

భూమిపై ఏ ప్రాంతంలో జన్మించినా, ఎక్కడ పెరిగినా, తల్లి నిండు సూలాలుగా ఉండగా, నెలలు నిండుతున్న సమయంలో తల్లి గర్భంలో అమ్మ పలుకుల ద్వారా విని, కడదాకా వీడనిదే మాతృభాషా. భాషలు వేరైనా ప్రాంతాలు ఏవైనా పుట్టుకతో పెనవేసుకున్న భాషే, ప్రతీ వ్యక్తికి మాతృభాష అవుతుంది. ఈ భూమిపై ఏ ప్రాంతంలో పుట్టిన వారికైనా, మాతృభాష, ప్రాంతీయ భాష, ఇలా మూడు భాషలతో విడదీయలేని బంధం పెనవేసుకొనిపోతుంది. మాతృభాష గురించి స్పష్టంగా చెప్పాలంటే కులం, లేక మతం, లేక వర్గం ఇలా ప్రతీ ఒక్కరికి భాషతో విడదీయలేని బంధం ఉంటుంది. అలా పుట్టిన బిడ్డ తల్లిదండ్రులు ఏ భాష మాట్లాడేవారైతే అదే వారి బిడ్డకు మాతృభాష అవుతుంది.

**అమ్మ కడుపు నుండి మాతృభాషా మొదలు......**

అమ్మ నిండు గర్భవతిగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువులు ఉమ్మునీటిలో ఉండగా తల్లి మాట్లాడే భాషా శిశువులు గర్భంలో ఉండే స్వీకరిస్తారన్నది శాస్త్రవేత్తల మాట. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, కొన్ని కులాలకు, ఒక మతానికి మాతృభాష మారుతుంది. ఉదాహరణకు ముస్లీంల మాతృభాష ఉర్దూ ఎస్‌టి లంబాడాలకు మాతృభాష లంభాడా, ఎస్‌టి (కోయ)కు గొండు భాష వారి మాతృభాష అవుతుంది. అయితే వీరందరి మాతృభాష వేర్వేరుగా ఉన్నప్పటికి ప్రాంతీయ భాష తెలుగు, జాతీయ భాష హిందీ.

**పోరాటాల ఫలితంగానే ఏర్పడిన మాతృభాషా దినోత్సవం.....**

ఎన్నో పోరాటాల ఫలితంగానే మాతృభాషా దినోత్సవం ఏర్పడింది. 1952లో ఈనాటి తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లాదేశ్)లోని భాషా అభిమానులు తమ మాతృభాష అయిన బెంగాలీ భాషను రక్షించుకోవటానికి ఉద్యమాలు నడిపారు. అందుకోసం జరిగిన పోరాటాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. మాతృభాష కోసం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా యునెస్కో ఐక్యరాజ్య సమితి మద్దతుతో 17 నవంబర్ 1999న మాతృభాషా దినోత్సవాన్ని నిర్ణయించింది. ప్రజలు తమ మాతృభాషలోని మాధుర్యాన్ని ప్రతీ ఏటా గుర్తుచేసుకోవాలని ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని యూనెస్కో ప్రకటించింది. ఇక అప్పటి నుండి మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తించటం, భాషా వైవిద్యాన్ని ప్రోత్సహించటం జరుగుతుంది. అదే విధంగా విద్యాబోధనలో మాతృభాషకున్న గొప్పతనాన్ని చాటిచెప్పటం జరుగుతుంది. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, ప్రభాతవార్త పాఠక దేవుళ్ళకు అందిస్తుంది ఈ ప్రత్యేక కథనం.

## న్యాయ శాస్త్ర అవగాహన సదస్సు

యలమంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



న్యాయ శాస్త్ర అవగాహన సదస్సును సోమవారం యలమంచిలి పట్టణంలో నందు లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్ప్ ఆర్గనైజేషన్ యలమంచిలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యలమంచిలి సీనియర్ సివిల్‌జడ్జ్ ఏ. సాయికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సమాజంలో పోరుహక్కులను వినియోగించుకోవాలని నేర ప్రవృత్తి విడనాడి ఉత్తమ పౌరులుగా సమాజంలో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు, జైలు సూపరింటెండెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్పింగ్ ఆర్గనైజేషన్ చైర్మన్ కృష్ణ సబ్ జైలుకు ఫ్రిడ్జ్ ఫ్యాన్స్ అందించారు. డి.మోహన్ బి.రాజేష్, టీ.సత్య నారాయణ, డి.వెంకట్రావు హెల్ప్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులే కిడ్నాపర్లు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో సంచలనం రేపిన రియల్టర్ మధుసూధనరావు కిడ్నాప్ కేసు కంచెకు చేరింది. ప్రత్యేక పోలీస్ బృందాలు రంగంలోకి దిగి కిడ్నాపర్లను వేటాడి కనిపెట్టారు. అయితే ఈ కేసులో ట్విస్ట్‌తో కూడిన సంచలనం చోటుచేసుకొంది. కిడ్నాపర్లలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ ఉండడంతో అందరూ అవాక్కయ్యారు. నేరస్తులను వేటాడాల్సిన పోలీసులే కిడ్నాపర్లతో చేతులు కలిపి నేరస్తులుగా మారడం చూసి సాక్ష్యాత్ పోలీసులే ముక్కున వేలేసుకున్నారు. పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ వివరించారు. పేద ఋషి కొంద ప్రాంతానికి చెందిన కొప్పోజు మధుసూధనరావు రియల్ ఎస్టేట్ వ్యాపారం, స్టాక్ ట్రేడింగ్ చేస్తున్నాడు. రెండేళ్ల క్రితం కోలా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భీమిలి చెందిన రౌడీ షీటర్ కోల వెంకట హేమంత్ కుమార్ పరిచయమయ్యాడు. ఈ ఏడాది జనవరిలో మధుసూధనరావు వద్ద అమ్మకానికి ఉన్న విల్లా కోసం హేమంత్ కుమార్ అడిగాడు. వీళ్ళను కొనుగోలు చేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని నమ్మబలికాడు. ఈ మేరకు కొనుగోలుదారుని కలవడానికి ఈ నెల 15న వెళ్లేందుకు సిద్ధండ ఉండాలని మధుసూధనరావుకు హేమంత్ సూచించాడు. దీంతో మధుసూదనరావు తన కారులో బాలాజీ బే మౌంట్ రోడ్డుకు చేరుకున్నాడు. అక్కడ హేమంత్‌తో మరో ఇద్దరు కూడా ఉన్నారు. అందరూ కలిసి హేమంత్ కారులో కొనుగోలుదారును వద్దకు వెళ్తున్నట్టు నటించారు. ఈ క్రమంలో మార్గం మధ్యలో మధుసూదనరావుని ఆ ఇద్దరు వ్యక్తులు కట్టేసి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించి బంగారు గొలుసు, 4 బంగారు ఉంగరాలను బలవంతంగా లాక్కున్నారు. తర్వాత మదుసూదరావుని నగర శివార్లలోని లేఅవుట్‌కి తీసుకెళ్లి విడిచిపెట్టాలంటే రూ.30లక్షలు ఇవ్వాలని హేమంత్ డిమాండ్ చేశాడు. అంత డబ్బు తన వద్ద లేదనీ మధుసూదనరావు చెప్పాడు. ఏదో విధంగా తమకు డబ్బును సమకూర్చి ఇవ్వాలని బెదిరించడంతో తన బ్యాక్ ఖాతా, ఫోన్ పేల ద్వారా రూ.4 లక్షలు ఇచ్చాడు. తర్వాత ఈ నెల 16న తన స్నేహితుడు జగదీష్ ద్వారా యాక్సిస్ బ్యాంక్‌లో తన భార్య బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి మరో 8 లక్షలు ఏర్పాటు చేశాడు. అదే రోజు సాయంత్రం మధుసూదనరావు కిడ్నాపర్‌లలో ఒకరైన బాలిరెడ్డి నానాజీ (25)ని విడిపించమని సహాయం కోరాడు. తప్పించుకోవడానికి సహాయం చేస్తే చెప్పడంతో ఆ కిడ్నపర్ కారు ఏర్పాటు చేసి కొత్తవలస వద్ద వదిలిపెట్టి రూ.50 వేలు తీసుకొన్నాడు. వెంటనే రియల్టర్ పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**కిడ్నాప్‌కు ప్రణాళిక రచించింది ఇలా..**

రౌడీ షీటర్ హేమంత్ కుమార్ సెంట్రల్ జైలు నుండి ఈ ఏడాది జనవరి 13న బెయిల్‌పై విడుదలయ్యాడు. బెయిల్ నుండి విడుదలైన తరువాత, హేమంత్ తన చెడు అలవాట్లను తీర్చుకోవడానికి భారీగా డబ్బు సంపాదించాలని తలంచాడు. దీంతో రుషికొండ ప్రాంతానికి చెందిన వ్యాపారవేత్తను కిడ్నాప్ చేయాలని ప్లాన్ చేశాడు. హేమంత్‌కి జైలు సమయంలో పరిచయమైన పోలీస్ కానిస్టేబుళ్లు జీరెడ్డి అప్పల నాయుడు, బింపోలు రాంబాబు, దువ్వాడ పీఎస్ రౌడీషీటర్ గండవరపు తరుణ్ కుమార్, మరో వ్యక్తిని సంప్రదించాడు. ఆ తర్వాత మరికొందరితో కలిసి గత నెల 28న రుషికొండ ప్రాంతంలో సమావేశమయ్యారు. రౌడీ షీటర్ హేమంత్ కుమార్ కిడ్నాప్ ప్రణాలికను వివరించాడు. రియల్టర్, వ్యాపారవేత్త మధుసూదనరావు కిడ్నాప్ వ్యవహారం విజయవంతమైతే ఒక్కొరికి రూ.1 లక్ష ఇస్తానని హామీ ఇచ్చాడు. ముందుగా ఒక్కొరికి రూ.5వేలు అడ్వాన్స్ చెల్లించాడు. ఆ తర్వాత రౌఇడీ షీటర్ తన ప్లాన్‌ను అమలు చేసి రియల్టర్ నుండి సుమారు 8 లక్షలు, బంగారు నగలను బలవంతగా రాబట్టారు. అనంతరం రియల్టర్ వ్యూహాత్మంగా కిడ్నపర్ల నుండి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించాడు.

**నిందితుల అరెస్ట్.. రికవరీ..**


రియల్టర్ మధుసూదనరావు కిడ్నాపర్ల నుండి తప్పించుకొని పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ నార్త్ ఏసీసీ చుక్క శ్రీనివాసరావు నేతృత్వంలోని 10 బృందాలను కిడ్నపర్లను కనిపెట్టడానికి రంగంలోకిదించారు. కిడ్నపర్లలో ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్ ఇంకో కిడ్నాపర్ దమ్ము శరత్ తేజ(21)తో కేజలిసి హైదరాబాద్ వెళ్లి అక్కడ నుండి గోవా పారిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో స్పెషల్ బృందాలు కిడ్నపర్లను జల్లెడపట్టి గాలించి మొత్తం నిందితులు భీమిలి ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ కోల వెంకట హేమంత్ కుమార్, ఎస్.కోట, విజయనగరం జిల్లాకు చెందిన పాండ్రంకి ప్రసాద్(31), అనకాపల్లి జిల్లా, తాండవ జంక్షన్‌కు చెందిన గుడపర్తి చిన్న(19), అనకాపల్లి జిల్లా, కేడీ పేట గ్రామంకు చెందిన సుర్ల నాగ గణేష్ (21) దొండపర్తికి చెందిన దమ్ము శరత్ తేజ (21), దమ్ము సాగర్ నివాస్ (22), మన్యం జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ జీరెడ్డి అప్పల నాయుడు, విజయనగరం జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ బింపోలు రాంబాబు, వడ్లపూడి, కూర్మన్నపాలెంకు చెందిన గండవరపు తరుణ్ కుమార్(32), విజయనగరం జిల్లా, ఎస్.కోటకు చెందిన తమ్మన జగదీష్(32), అనకాపల్లి జిల్లా, చెట్టిపల్లి గ్రామంకు చెందిన బాలిరెడ్డి నానాజీ (25)లను అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం వారి నుండి రూ.7.75 లక్షల నగదు, 11 మొబైల్ ఫోన్లు, 2 కార్లు, బెల్టులు, 2 విజిల్ కార్డులు, 1 క్యాప్‌తో సహా రెండు జతల పోలీసు యూనిఫాంలను స్వాధీనం చేసుకొన్నారు. ఎంతో సమర్థవంతగా కిడ్నాపర్లను కనిపెట్టి అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన నార్త్ ఎసిసి చుక్కా శ్రీనివాసరావుతో పాటుగా పిఎంపాలెం సిఐ వై.రామకృష్ణ భీమిలి సిఐ కె.లక్ష్మణమూర్తి, సిబ్బంది వెంకటరావు, ఎన్.సునీత, ఎ.హరీష్, నరసింహమూర్తి ఇతరులను సీపీ శ్రీకాంత్ అభినందించారు.

**కిడ్నాపర్లలో ఇద్దరు కానిస్టేబుళ్లు...**

విశాఖ నగరంలో సంచలనం రేకెత్తించిన రియల్టర్ మధుసూదనరావు కిడ్నాప్ వ్యవహారంలో పాత్ర పోషించిన వారిలో ఇద్దరు పోలీస్ విభాగానికి చెందిన కానిస్టేబుల్స్ రాంబాబు, అప్పలనాయుడులు ఉండడం ఈ కేసులోని ట్విస్ట్ చోటుచేసుకొంది. ఈ ఇద్దరి కానిస్టేబుల్స్ అల్లూరి జిల్లాలో గంజాయి స్మగ్లింగ్ కేసులో గతంలో అరెస్ట్ కూడా అయ్యారు. జైలులో హేమంత్‌తో పరిచయం పెంచుకొని ఈ కిడ్నాప్‌లో పాలుపంచుకొన్నారు. ప్రధాన నిందితుడు హేమంత్‌పై త్వరలో పిడి యాక్ట్ తెరుస్తామని ఈ సందర్భంగా సిపి శ్రీకాంత్ మీడియాకు తెలిపారు.

## మైనర్ రైడర్లకు అవగాహన

చోడవరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



చోడవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.అప్పలనాయుడు తన సిబ్బందితో సోమవారం సాయంత్రం మైనర్ రైడర్లను, త్రిబుల్ రైడర్లను పట్టుకొని వారి భద్రత విషయంలోనూ, చట్టపరమైన నిబంధనలను వారికి చెప్పి కౌన్సిలింగ్ ఇచ్చి మరల ఇలాంటి పరిస్థితులు ఎదురైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిలిచిపోయిన నిధులు.. ఆగిన భవన నిర్మాణాలు

## బిపిఎం హైస్కూల్‌లో విద్యార్థులు ఇక్కట్లు



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, విద్యారంగానికి గతంలో ఎన్నడూ లేనంతంగా నిధులు ఖర్చు చేసి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం పాఠశాల భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయకపోవడం విజయనగరం నగరపాలక సంస్థ బిపిఎం హైస్కూల్‌లో చోటు చేసుకుంది. గోరుముద్ద, విద్యాకానుకలు అందిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్న పాలకులు బిపిఎం హైస్కూల్‌లో మౌళిక సదుపాయలు గురించి కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. ఆర్.ఎం.ఎస్.ఇ గ్రాంట్ కింద 2018లో 27 లక్షల రూపాయల వ్యయంతో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ రూమ్, లైబ్రరీ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. అయితే నిధులు విడుదల చేయక పోవడంతో సగంలోనే పనులు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు నేలపై కూర్చొని చదువులను కొనసాగించాల్సి వస్తోంది. పిడి అకౌంట్ ఓపెన్ కాక పోవడంతో భవన నిర్మాణానికి అవసరమైన నిధులు జమ కాలేదని తెలుస్తోంది. అదే విధంగా నాడు-నేడు రెండోదశ కింద కోటి 75 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. 12 గదులు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. అయితే ఇక్కడ కూడా పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. ఈ హైస్కూల్‌లో 693 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు సరిపడే ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మౌళిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాల నిర్వ హణపై ఇటు పాలకులు, అటు అధికారులు దృష్టి సారించకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిసారించి పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





## పటిష్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి




**పార్వతీపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్నారు. ఎన్నికల నిర్వహణ అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వస్తున్న పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఓటరు జాబితాపై వచ్చిన క్లయిమ్‌లు, అభ్యంతరాలు తక్షణం పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన పెండింగ్ అంశాలు ఏమి లేవని చెప్పారు. డూప్లికేట్ ఓటరుగా పిర్యాదులు అందిన 12 దరఖాస్తులను పరిశీలించామని, విచారణలో అర్హతలు సరిపోతాయని ఆయన చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని బృందాలను నియమించామని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా.ఓ.దిలీప్ కిరణ్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## సేవాభావంలో ముందున్న అయ్యరక యువజన సంక్షేమ సంఘం



**కొత్తవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త :**
జనవరి 28వ తేదీన మరణించిన పెది రెడ్ల సన్నిబాబు కుటుంబానికి అయ్యరక యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అధ్యక్ష కార్యదర్శులు లంక శ్రీను, కె.పాత్రుడు గౌరవ అధ్యక్షులు బంగారు రమేష్ అసోసియేట్ అధ్యక్షులు పెదిరెడ్ల వెంకట సత్యనారాయణ(శ్రీను) తదితరుల సమక్షంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పిఎస్ఎన్ పాత్రుడు, గ్రామ నాయకులు పెదిరెడ్ల సూర్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లంక రాములు తదితరుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పి.ఎస్.ఎన్.పాత్రుడు సూర్యనారాయణ మాట్లాడుతూ యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కనబడుతున్నారని మా గ్రామంలోనే గతంలో రెండుసార్లు ప్రమాదవశాత్తు గాయపడిన క్షతగాత్రులకు సహాయం అందించారని ఇప్పుడు చనిపోయిన కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందించడం ఆ కుటుంబానికి మా గ్రామానికి ఎంతో గర్వకారణ మని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా యువజన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మాకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సంఘం స్థాపించమని భవిష్యత్తులో మాకు అవకాశం ఉన్న మేర సహాయం చేస్తామని వారి కుటుంబం మనోధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దన్నిన రవికుమార్, లంక ఈశ్వరరావు, కర్రీ సూర్య నూకరాజు, లంక నర్సింగరావు, సభ్యులు రామదాసు, కాశి పెదిరెడ్ల రాజేష్, పెదిరెడ్ల ప్రకాష్, లంక అర్జున్ గ్రామస్తులు పెదిరెడ్ల నాగేశ్వరరావు ఎస్.వి.రమణ మురళి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు నేరస్తులు అరెస్టు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
గత సంవత్సరం అక్టోబర్ నెల 18న పార్వతీపురం పట్టణం లోని సారికవీధిలో షేక్ రఫీ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో సోమవారం ఇద్దరు నేరస్తులను టౌన్ పోలీసు అరెస్టు చేయడం జరిగింది. స్థానిక ఇందిరా కాలనీ వాసులు అయిన సొండి శ్రీధర్ అతని స్నేహితుడు దేవు పల్లి నవీన్ మరొక వ్యక్తి కలిసి గత సంవత్సరం అక్టోబర్ 18 రాత్రి వారాలు పండగ పూర్తి అయిన తరువాత షేక్ రఫీ ఇంటికి సరిగా తాళాలు వెయ్యకుండా నిద్రిస్తున్న విషయం గమనించి మూడవ వ్యక్తిని కాపలాగా ఉంచి, వీరిద్దరూ ఇంట్లో చొరబడి, బంగారు వస్తువులు, డబ్బు ఒక సెల్ ఫోన్ దోచుకొని, వాటాలు వేసుకొని అక్కడినుంచి పరారయ్యారు. సిసిఎస్ కానిస్టేబుల్ ఉదయ్‌కుమార్ ఇచ్చిన సమాచారం ఆధారంగా, టౌన్ పోలీసులు సోమవారం ఇద్దరినీ అరెస్టు చేసి వారి నుంచి చోరీ సొత్తు రెండు బంగారు ఉంగరాలు, చెవి దుద్దులు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మూడవ వ్యక్తి, మరికొంత చోరీ సొత్తుపై పోలీసులు గాలిస్తున్నారు.

## పెట్రోల్ బంకులను తనిఖీలు చేసిన అధికారులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన తాహశీల్దార్ ఎ.రాజారావు, సిఎస్‌డిటి సాయి కృష్ణ సోమవారం స్థానిక గ్రోత్ సెంటర్‌లో వున్న హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంకులు తనిఖీ చేశారు. బంకు నిర్వ హణ సాంద్రత తదితర పరీక్షలు నిర్వ హించారు. కల్తీ ఏమైన జరుగుతుందా అని పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ అధికారులు బొబ్బిలి, తెర్లాం, దత్తిరాజేరు మండలాల్లో ఉన్న పెట్రోలు బంకులను తనిఖీ నిర్వహించారు.

## భూముల రీసర్వేల అవసరమైన చర్యలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో భూముల మీ సర్వేల అవసరమైన చర్యలు చేపడుతున్నామని మండల తహశీల్దార్ కార్యాలయానికి సర్వే కార్య క్రమం డిప్యూటీ తహశీల్దార్ పొంగలి శివున్నాయుడు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమంను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని భూములు సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రీసర్వే కార్యక్రమంను ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రస్తుతం ఆయా గ్రామాల్లో చేపడుతున్న రీసర్వే కార్యక్రమంను తొలి తరగతి పూర్తి చేసేందుకు సర్వే సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉల్లిభద్రం, గరుగుబిల్లి, గొట్టివలస తదితర గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అదికారి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న రైతులు భూములు పట్టాలకు హామీ



**బొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మండలంలోని నెలివాడ గ్రామంలో దళితులు ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు పట్టాలను ఇచ్చే విధంగా రెవెన్యూ అధికారులు అనిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నెలివాడ గ్రామానికి చెందిన దళితులు 58 కుటుంబాలు వారు కలిసి 1992 సంవత్సరం నుంచి సాగు చేస్తున్న గ్రామాల్లోని కొండపోరంబోకు భూమిని పట్టాలివ్వాలని కోరారు.

## దేవాడ మాంగనీస్ తవ్వకాలకు అనుమతి రద్దు చేయాలి



**గరివిడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మండలంలోని దేవాడ మాంగనీస్ మైన్‌బ్లాక్ తవ్వకాలు అనుమతి రద్దు చేయాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి, ఇతర ఉన్నతాదికారులకు సోమవారం దేవాడ, దువ్వాం, శేరీపేట, గంగిరెడ్లపేట, కొండపాలెం, గెడ్డపు వలస, కొండలక్ష్మీపురం, తాటిగూడ, చింతపల్లిపేట గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చీపురుపల్లి జనసేన నాయకులు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు నేతృత్వంలో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేశారు. మైనింగ్ తవ్వకాలు వల్ల మా గ్రామాలు నాశనమవుతాయని, ప్రజలు వ్యాధులు బారిన పడాల్సి వస్తోందని, పంటలు పాడై బతుకులు వీధిన పడాల్సి ఉందని, తాగునీరు, సాగునీరు కలుషితమై రోగాలతో సహజీవనం చేసే దుర్భర బతుకులు అనుభవించాల్సి వస్తోందని వారు తమ ఫిర్యాదులో ఉన్నతాధికారులకు విన్నవించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజావ్యతిరేకత వచ్చినా అధికారులు మిన్నకుండిపోవడం దారుణమన్నారు. 80 శాతం ప్రజలు వ్యతిరేకించే పరిస్థితి ఉందని వారన్నారు. ప్రతీ గ్రామంలో ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలన్నారు. జనసేన నాయకులు తుమ్మగుంటతోపాటు శ్రీను గ్రామాల ప్రజలు, విసినిగిరి శ్రీనివాసరావు, అడ్డాల రామచంద్రరాజు తదితరులు జనసేన ప్రతినిధులు వినతిపత్రం అందించారు.

## అనధికారిక తనిఖీలను ప్రోత్సహించవద్దు

- అంగన్వాడీ కేంద్రాల్లో అనధికారిక తనిఖీలపై కలెక్టర్ స్పందన
- ఎంఈవోలకు, ఐసీడీఎస్ సీడీపీఓలకు పీడీ ద్వారా సర్క్యులర్లు



**విజయనగరం, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
అంగన్వాడీ కేంద్రాల్లో అనధికారిక తనిఖీలను ప్రోత్సహించవద్దని, అధికారిక కార్యకలాపాలకు ఇబ్బంది కలిగించవద్దని ఐసీడీఎస్ సీడీపీవోలను, ఎంఈవోలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కొన్ని చోట్ల జరిగిన అనధికారిక తనిఖీలపై ఆమె స్పందిస్తూ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. తనిఖీలు నిర్వహించే క్రమంలో తప్పనిసరిగా సంబంధిత శాఖ నుంచి లేదా జిల్లా యంత్రాంగం నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. అనధికారిక వ్యక్తులు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని పేర్కొన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు జిల్లా శిశు సంక్షేమ అధికారికి సమాచారం అందించి పూర్వాపరాలు తెలుసుకోవాలని, ఆ తర్వాతే వారికి స్పందించాలని సూచించారు. తనిఖీ రిజిస్టర్ నిర్వహించి వాటిలో తనిఖీకి వచ్చిన వారి వివరాలను తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల కొంతమంది అనధికారిక వ్యక్తులు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన విషయం తన దృష్టికి రావడంపై స్పందించిన కలెక్టర్ సూర్యకుమారి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా సీడీపీవోలకు, ఎంఈవోలకు సర్క్యులర్లు జారీ చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 21 ఫిబ్రవరి 2023

## స్పందనకు 112 వినతులు



**విజయనగరం, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన స్పందన (జగనన్నకి చెబుదాం) వినతుల కార్యక్రమానికి వివిధ సమస్యలకు సంబంధించిన 112 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 78 ఫిర్యాదులు వచ్చాయి. డీపీవోకు 10, డీఆర్డీఏ, గృహ నిర్మాణ శాఖలకు చెరో ఏడేసి ఫిర్యాదులు రాగా ఈపీడీసీఎల్‌కు 5, మున్సిపాలిటీకి 3, డీఎం అండ్ హెచ్‌వోకు, సచివాలయ విభాగానికి చెరో ఒకటి వచ్చాయి. ప్రజల నుంచి వినతులపై సత్వరమే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో ఎం.గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు సుదర్శనదొర, సూర్యనారాయణలు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సురేష్‌బాబుకు మరో ఛాన్స్



**విజయనగరం, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
పెనుమత్స సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)కు ఎమ్మెల్సీగా మరో ఛాన్స్ దక్కింది. స్థానిక సంస్థలు, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల జాబితాను వైసీపీ నాయకులు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం ప్రకటించారు. అందులో ప్రస్తుతం మన జిల్లా నుంచి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా వున్న సురేష్‌బాబు పేరును ఖరారు చేసినట్టు పేర్కొన్నారు. తఎమ్మెల్సీ కోటాలో సురేష్‌బాబుకు మరోసారి అవకాశం దక్కడం పట్ల ఆయన అనుచరుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పదవీ కాలంలో వివాద రహితుడిగా, సౌమ్యుడిగా సురేష్‌బాబు పేరొందారు.


## లింక్ క్లిక్ చేస్తే.. రూ.5.25 లక్షలు హాంఫట్

- ఎస్పీకి ఓ బాధితుడు ఫిర్యాదు - పోలీసు స్పందనలో 24 ఫిర్యాదులు



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త :**
తన మొబైల్‌కు వచ్చిన లింక్‌ను క్లిక్ చేయడం వల్ల తన బ్యాంకు ఖాతా నుంచి రూ.5.25 లక్షలు పోయాయని న్యాయం చేయాలని కోరుతూ విజయనగరం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా భర్త చనిపోయిన తర్వాత ఆస్తి కోసం తన కొడుకు వేధిస్తున్నాడని బొబ్బిలికి చెందిన ఓ మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ ఎం.దీపిక ప్రజల నుండి 24 ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. విజయనగరం పట్టణం కె.ఎల్.పురంకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ తన ఇంటిలో ఒక వ్యక్తి అద్దెకు ఉన్నారని, గత 12 మాసాలుగా ఇంటి అద్దె చెల్లించలేదని, తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇటీవల ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయాడని, తన అద్దె డబ్బులు గురించి అడిగితే స్పందించడం లేదని, అద్దె డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. చీపురుపల్లికి చెందిన ఒకామె ఫిర్యాదు చేస్తూ చీపురుపల్లికి చెందిన ఒక వ్యక్తి తమకు విశాఖపట్నంలో గల ఇంటిని అమ్ముతానని నమ్మించి, తమ వద్ద నుండి రూ.33 లక్షలు అడ్వాన్సుగా తీసుకున్నారని కానీ, ఇంత వరకు ఎటువంటి ఇంటిని తమ పేరున రిజిస్ట్రేషను చేయలేదని, తాము అడగగా, అడ్వాన్సుగా తీసుకొన్న నగదులో రూ.10 లక్షలు చెల్లించారని, ఇంకనూ రూ.23 లక్షలు చెల్లించలేదని, న్యాయం చేయాలని కోరారు. దత్తిరాజేరు మండలం గదబవలన గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ తమ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని, అక్రమంగా పైపు లైను ఏర్పాటు చేసారని, తనకు న్యాయం చేయాలని కోరారు. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను, వెంటనే తనకు నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, ఎస్‌బి సిఐ జి.రాంబాబు, ఎస్ఐలు వాసుదేవ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ బాలసాదు సన్యాసమ్మ తీర్థ మహోత్సవాలు



**గంట్యాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మండలంలోని మదనాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల సాదు సన్యాసమ్మ 58వ తీర్థ మహోత్సవం నేటి నుంచి రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు రంది చిన్న రామనాయుడు తెలిపారు. నేడు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమై 22వ తేదీన బుధవారం మ్యూజికల్ చైర్ గేమ్స్, ఎడ్ల బండి పోటీల కార్యక్రమం, స్లో బైక్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఆలయం ఆవరణలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు మంది తీర్థ మహోత్సవానికి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని సుబ్బిరామి రెడ్డి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కేంద్ర రాష్ట్రాలభివృద్ధి జరుగుతుందని అందుకు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసందర్భంగా హత్ సేహత్ జోడో అభియాన్(చేయి చేయి కలుపుదాం,రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దాం) అంటూ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ కోట కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిబాబు, నానాజీ, బంగారునాయుడు, చీమల అచ్చిబాబు, దిలీప్, అప్పారావు, కిరణ్, గోపి, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెలాఖరకు పత్తి పంట పూర్తి చేయాలి



**పాచిపెంట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
పత్తి పంట పండించిన రైతులు డిసెంబర్ నాటికి పత్తి పంట పూర్తిగా ముగించే విధంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. రైతులు జనవరి ఫిబ్రవరి నెల వరకు పంట పొలాల్లో పత్తి ఉన్నట్లయితే పత్తి మోడులలో గులాబీ రంగుకాయ తోలుచు పురుగు ఆశించి తర్వాత ఖరీఫ్‌లో ఉధృతమై పంటను నష్టపరిచే అవకాశం ఉందని ఆయన అన్నారు. మండలంలో కర్రివలస పంచాయతీలో గల అమ్మవలసలో సోమవారం డాక్టర్ వైయస్సార్ పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన పత్తి పంటను రోటోవేటర్ సహాయంతో కలియ దున్నేయాలని లేదంటే గులాబీ రంగు కాయితలచు పురుగు యొక్క కోసస్తదశ రాబోయే ఖరీఫ్ సీజన్లో బయటపడి పంటను నష్టపరిచి గుడ్డి పత్తి తయారవుతుందనీ అంతేకాకుండా పత్తిపై గులాబీ రంగులోకి మారి పత్తి నాణ్యత దెబ్బతింటుంది ఆయన అన్నారు. కాబట్టి రైతులు పత్తి మోడులను రోటవేటర్ సహాయంతో కలియు దున్నాలి మరియు గుడ్డి పత్తి పువ్వులను ఏరితగులు పెట్టాలి వేసవి కాలంలో లోతైన దుక్కులు దున్నాలి, ఫిబ్రవరిలో కూడా పత్తిని కొనసాగించాలనుకున్న రైతులు తప్పనిసరిగా గుడ్లను చంపే వేప కషాయం లేదా వేప నూనె లేదా ధయోడికార్డ్ మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాలను రైతులకు తెలియజేయాలని విఎఎలకు సూచించారు. అనంతరం మొక్కజొన్న పంటలో వచ్చిన రసం పీల్చు పురుగులను చూపించి నివారణ చర్యలను సూచించారు పొడి వాతావరణం ఉన్నందున మొక్కజొన్న పంటలో రసంపీల్చు పురుగులు పేను బంక ఎక్కువగా ఆశించిందని పంట ఎక్కువ రోజులు బెట్టకు గురికాకుండా చూసుకోవాలని వీలైతే వేప సంబంధిత మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏపీసీఎన్ఎఫ్ ప్రతినిధుల ద్వారా ద్రవ జీవామృతం తయారీని వివరించారు ఈ కార్యక్రమంలో సిఆర్పిలు యశోద తిరుపతినాయుడు బాలకృష్ణ విఏఏ మోహన కృష్ణ రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు

## వైసీపీ శ్రేణులు శ్రమించాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన సీతం రాజు సుధాకర్‌ను గెలిపించే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ మేరకు సోమవారం వివిధ జోనల్ కార్యాలయాలలో పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా రంజిక పాలన సాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాలను, జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గృహసారథులను, సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేసామన్నారు. జరగనున్న శాసనమండలి ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి అభ్యర్థుల గెలుపునకు వారిలో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా అర్హులను గుర్తించి పథకాలను ప్రతి ఒక్కరికి అందించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో అభ్యర్థి గెలుపుకై పార్టీ ప్రతిష్టాత్మకంగా స్వీకరించిందన్నారు. అందువల్ల గెలుపు బాధ్యతను వైసిపి శ్రేణులపై ఉంచిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. నగరంలో నాటి పరిస్థితి, నేటి పరిస్థితిని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. అభివృద్ధి చేసి, సమస్యలు లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2024లో వైసీపీ గెలవడం చారిత్రక అవసరమని అన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టి రాష్ట్ర భవిష్యత్తును ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దగలరని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తమన్న శెట్టి, డా.వి.ఎస్.ప్రసాద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డుల కోసం డబ్బులు వసూలు తగదు



**పార్వతీపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
మహిళా మార్ట్ పేరుతో డ్వాక్రా మహిళల వద్ద నుండి స్మార్ట్ కార్డులకోసం డబ్బులు వసూళ్లు ఆపాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ పాకల సన్యాసి రావు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 1200 పొదుపు సంఘాల మహిళల వద్ద నుండి సుమారు 18 లక్షలు రూపాయలు మహిళా మార్ట్ స్మార్ట్ కార్డుల కోసం డబ్బులు వసూళ్లకు పూనుకోవడం సమంజసం కాదని అయన విమర్శించారు. ఎంతో ఆర్భాటంగా మహిళామార్ట్‌లు ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించి ఇలా మహిళల వద్ద నుంచి షేర్ క్యాపిటల్ రూపంలో డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్పొరేట్ ప్రపంచంలో మహిళలు వ్యాపారంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం సబ్సిడీ రేట్లకు సరుకులను అందజేసి, మార్కెట్లో అమ్మకం చేసేవిధంగా నిబంధనలు రూపొందించి మహిళామార్ట్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అప్పుడే ఈ మహిళ మార్ట్‌లు విజయవంత అవుతాయని లేనిచో మహిళలు తీవ్ర నష్టాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిధులతో మహిళమార్ట్‌లు ఏర్పాటుకు ప్రయత్నించాలని, మహిళల వద్ద నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటీయు నాయుకులు జి.వెంకటరమణ,కొల్లి సాంబమూర్తి పాల్గొన్నారు.

## గంజాయిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన రైల్వే జిఆర్‌పిఎఫ్



**బొబ్బిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
స్థానిక రైల్వేస్టేషన్‌లో రైల్వే జిఆర్ పిఎఫ్ పోలీసులు గంజాయిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సోమవారం బొబ్బిలి ఇన్‌చార్జి ఈశ్వరరావు,ఆర్‌పిఎఫ్ శ్రీనివాసరావు సిబ్బంది . ప్రతీ బోగీలు పరిశీలించారు. ఇటీవల ఒడిసా, చతీస్‌గడ్ నుంచి ఆంధ్రాలోకి ఎక్కవగా రవాణా అవుతుందని దీనిపై డిఐజి స్థాయి అధికారులు ఆదేశాలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.

## పనులు వేగవంతం చేయండి : ఎంపీడీవో శ్రీనివాసరావు



**వంగర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వావిలపల్లి. శ్రీనివాస రావు సోమవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన బిల్డింగ్ పనులు వేగవంతం చేయాలని. అలాగే హౌసింగ్ రిజిస్ట్రేషన్లను స్పీడ్ అప్ చేయడంతో పాటు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ తదితర వాటిపై పలు సూచనలు సలహాలు అందించారు. వీటి విషయంలో వేగవంతం చేయడంతో పాటు నిర్లక్ష్యం చేయవద్దని అలా చేసిన వారి పట్ల చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందన వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి లోపింటి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ కేసులో ఇద్దరు అరెస్టు



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త :**
దారి దోపిడీ కేసులో ఇద్దరు వ్యక్తు లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 17న రాత్రి ఆసూరి దిలీప్ కుమార్ సైకిల్‌పై వెళుతుండగా పెద్ద చెరువు రోడ్డులోని పివిఆర్ హాస్పిటల్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అడ్డగించి కొట్టి తన వద్ద సెల్ ఫోన్, రూ. 150 నగదు పట్టుకెళ్లాలని, ఇదే సమయంలో తనను కాపాడేందుకు వచ్చిన వెంకట్రావుపై దౌర్జన్యం చేసి అతని వద్ద సెల్ ఫోన్ దొంగిలించడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో అల్లు సాగర్, చండి భానుకిషోర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా ఆ నేరానికి పాల్పడ్డట్లు అంగీకరించడంతో ఇరువురిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

## సంగమేశ్వరుని అభివృద్ధికి సహకరిస్తా

### – సీఎంఆర్ ఎండి మావూరు వెంకట రమణ





**వంగర ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
సీఎంఆర్ ఎండి మావూరు వెంకటరమణ సంగమేశ్వర ఆలయ నూతనంగా నిర్మాణ దశలో ఉన్నటు వంటి స్టేజు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు వరకూ సహకరించనున్నట్లు తెలియజేశారు. సోమవారం సంగమేశ్వరుని దర్శనానికి వచ్చిన ఆయనను కలిసిన విలేఖర్లతో మాట్లాడారు. ప్రస్తుతం సంగమేశ్వరుని వద్ద గల స్టేజ్ నిర్మాణం పునాదులు దశలో నిలిచిపోయిందని ఆయన దృష్టికి తీసుకెల్లగా, ఆలయ అభివృద్ధికి 1 లక్ష రూపాయలు, స్టేజి నిర్మాణం పూర్తి చేయడానికి మూడు లక్షల రూపాయలు తన వంతు సహకరించనున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా స్టేజి నిర్మాణానికి సిమెంట్, స్టీల్ సమకూర్చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముందుగా ఆయనను స్థానికి ఎంపీపీ సురేష్ ముఖర్జీ సాదరంగా స్వాగతం పలికి ఆ సంగమేశ్వరుని దర్శనానికి తీసుకెళ్లి సంగమేశ్వరుని వద్ద ఆయన సతీసమేతంగా రద్రాభిషేకాన్ని ప్రధాన అర్చకులు ఎస్.గణపతి చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ, ఆలయ చైర్మన్ బోను ఆనందరావు, ఎలకల వాసునాయుడు, పిఎంపి డాక్టర్ ఊగిరి ముత్యాలరావు, వావిలపల్లి సూర్యనారాయణ, ఎస్ఐ బి.లోకేశ్వరావు, ఆవు చిన ప్పలనాయుడు, సిహెచ్‌వో చొక్కాపు రామారావు తదితరులు ఆయన వెంటవున్నారు.

## అదృశ్యమైన యువకుడు.. శవమై కనిపించాడు



**రాజాం, ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
విజయనగరం జిల్లా రాజాం మండలం మెంతిపేట ఎస్సీ కాలనీకి చెందిన దేవులపల్లి వెంకటేష్ (25) అనే యువకుడి అనుమానాస్పద మృతి ఉద్రిక్తకు దారి తీసింది. గత నెల 19వ తేదీ నుంచి కనిపించకుండపోయిన వెంకటేష్.. ఫిబ్రవరి 18వ తేదీన రాజాం మండలం గోపాలపురం గ్రామం సమీపంలో కుళ్లిన శవమై కనిపించాడు. దీంతో మృతుడి తల్లిదండ్రులు, బంధుమిత్రులు యువకుని మృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. మెంతిపేట కాలనీకి చెందిన వారే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆరోపించారు. మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్తూ మెంతిపేట కాలనీ వాసులపై కొంత మంది యువకులు దాడులు చేశారు. బాణాసంచా కాల్చుతూ, రాళ్లను రువ్వి భయానక వాతావరణం సృష్టించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దాడుల్లో మెంతిపేట కాలనీకి చెందిన కొందరి ఇళ్లు, కార్లు దెబ్బతిన్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గత నెల 19వ తేదీన విజయనగరం జిల్లా రాజాం మండలం మెంతిపేట ఎస్సీ కాలనీకి చెందిన దేవులపల్లి వెంకటేష్ (25) కనిపించడం లేదని అతని తల్లిదండ్రులు అప్పలస్వామి, పార్వతులు జనవరి 23వ తేదీన రాజాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. వెంకటేష్ ఆచూకీ కోసం గాలించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 18వ తేదీన రాజాం మండలం గోపాలపురం గ్రామ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించింది. మృతదేహం వద్ద ఉన్న దుస్తులను, వస్తువులను బట్టి తల్లిదండ్రులు గుర్తించారు. అనంతరం తమ కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయని, న్యాయం చేయాలంటూ పోలీసులకు మరోసారి ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెంకటేష్ మృతితో రగిలిపోయిన కుటుంబ సభ్యులు, బంధువులు.. మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్తుండగా మెంతిపేట కాలనీ వాసులపై కొంతమంది యువకులు దాడులు చేశారు. బాణాసంచాలు కాల్చుతూ, రాళ్లను రువ్వి భయానక వాతావరణాన్ని సృష్టించారు. ఈ దాడుల్లో మెంతిపేట కాలనీకి చెందిన కొందరి ఇళ్లు, కార్లు దెబ్బతిన్నట్లు పోలీసులు దాడి వివరాలను తెలియజేశారు. మరోవైపు వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలంటూ దళిత సంఘాలు ర్యాలీని చేపట్టాయి. వెంకటేష్ మృతిపై అనుమానాలు ఉన్నాయని, పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎక్కడ ఉద్రిక్త పరిస్థితులు గానీ, దాడులు గానీ, వివాదాలు జరగకుండా పోలీసులు పహారా కాశారు.

## సంగమేశ్వరుని వద్ద తగ్గని భక్తుల రద్దీ

**వంగర ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త) :**
పవిత్ర పుణ్యక్షేత్రం సంగాం సంగమేశ్వర ఆలయానికి భక్తుల రద్దీ రోజు,రోజుకు పెరుగుతుంది. భక్తులు ఆలయం, త్రివేణి సంగమం, అలయం వద్ద క్యూలోనేకాకుండా జాతరలో కూడా భక్తులతో నిండిపోయింది. సోమవారం అయినందున శివునికి ఇష్టమైన రోజైనందున భక్తులురద్దీ అమాంతంగా పెరిగింది. పాలకొండ శాసనస సభ్యులు విశ్వాసరాయి కళావతి, ఎంపిపీ సురేష్ ముఖర్జీ సతీ సమేతంగా ఆ పరమేశ్వరుని వద్ద ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్ధరాత్రి 12 గంటల నుండి సంగమేశ్వరుని భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఇటు గుడి వద్దను, అటు త్రివేణి సంగమం వద్దను ఎక్కడ చూసినా భక్తులే కనిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆనందరావు, ప్రధాన అర్చకులు ఎస్.గణపతి, వావిలపల్లి సూర్యనారాయణ తదితరులువున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను 12 గంటల్లోనే అప్పగింత



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త :**
ఒక వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను 12 గంటల వ్యవధిలోనే రూరల్ పోలీసులు అప్పగించారు. జామి మండలం అట్టాడ గ్రామానికి చెందిన జి.శ్రీనివాస్ పార్వతీపురం మన్యం జంఝావతి ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఉద్యోగం చేస్తున్నారు. ఈయన విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. వెంటనే రూరల్ పోలీసులుకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి 12 గంటల్లోనే ఆ మొబైల్ ఫోన్‌ను పోగొట్టకున్న వ్యక్తి శ్రీనివాస్‌కు రూరల్ సీఐ తిరుపతిరావు సోమవారం అప్పగించారు. మొబైల్ ఫోన్ విలువ 30 వేల రూపాయలు ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. తాను ఫిర్యాదు చేసిన వెంటనే రూరల్ పోలీసులు స్పందించి తన మొబైల్ ఫోన్ తమకు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## సైకోపాలన నుండి ప్రజలను కాపాడాలి : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
సైకో ముఖ్యమంత్రి జగన్ పరిపాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాడాలని ఆ పరమేశ్వరుడుకు మొక్కుకున్నామని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. సోమవారం మండలంలోని ధర్మవరం శ్రీసన్యాశేస్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామి వారికి పంచా మృతభిషేకాలు, బిల్వార్చనలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయ ప్రకారం ఆలయ ఈఓ శ్రీనువాసరావు,అర్చకులు, కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కోళ్లకు స్వాగతం పలికారు. అనంతరం కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ సైకో ముఖ్య మంత్రి జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు అన్ని రకరకాలుగా నానా ఇబ్బందులుకు గురవుతున్నారని అన్ని వ్యవస్థలు నాశనమైయ్యాయని ప్రస్తుతం రాష్ట్రం పీకల్లోతులలో అప్పుల్లో కూరుకుపోయిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి లేదని సంక్షేమ పథకాల పేరిట వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచేస్తుందని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం పాలన సాగుతోందని ఆమె ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని గెలిపించాలని ఆమె తెలిపారు.సైకో ముఖ్యమంత్రి జగన్ పాలననుంచి ప్రజలను కాపాడాలని స్వామి వారికి పూజలు నిర్వహించేమని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసయ్య,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్కుమార్,టిడిపి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీను,టీడీపీ నాయకులు తిరుపతి, ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల షెడ్యూల్ ముందుగా తెలియజేయాలి

### – జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగన్నాధరావు



**వీరఘట్టం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**
ఫ్యామిలీ డాక్టరు విధానం (ఎఫ్‌డిసి) లో గ్రామాల పర్యటన షెడ్యూల్ ముందుగా తెలియజేయాలని వైద్యాధికారు లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు ఆదేశించారు. సోమవారం మండలంలోని నడుకూరు గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యశిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను, కేస్ స్టడీ షీట్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. వైద్య శిబిరం వద్దకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడారు. వైద్య సేవలు, ముందులు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మందులు సూచనల మేరకు వేసుకోవాలని తద్వారా వ్యాధులు త్వరగా నయం అవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆనందంగా, సంతోషంగా, సంతృప్తిగా ఉండటం అనునిత్యం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్యానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ప్రేమ, అప్యాయతతో కూడిన వైద్యసేవలు అందించాలని డిఎంహెచ్ఓ వైద్యులు, వైద్యసిబ్బందికి సూచించారు. పౌష్టికాహారం గురించి వివరించాలని, సంపూర్ణ పోషణ అభియాన్ కిట్లు అందుతున్నదీ లేనిది గుర్తించాలన్నారు. బిపి, మధుమేహం, కిడ్నీ, కేన్సర్ వంటి అంటువ్యాధులు (ఎన్.సి.డి) కాని వాటితో పాటు అంటు వ్యాధులు (సి.డి)పై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమా మహేశ్వరి, డెమో వై.యోగేశ్వరరెడ్డి, హెచ్.వి.ఓ.శాంతకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


**రికవరీ అధికారి వారి కార్యాలయము-II**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
**ఆర్థిక సేవల యొక్క విభాగము**
**ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము**
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
ఫోన్ నెం : 0891-2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

सत्यमेव जयते

**అమ్మకం ప్రకటన-కమ్-ఇ-వేలం అమ్మకం ప్రకటన**
(ఆదాయము పన్ను శాఖ చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ 52(2) చూడండి)
**RP/74/2013 in OA/250/2011**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి గారిచే బ్యాంక్‌లకు చెల్లించవలసిన బకాయిలు మరియు ఆర్థిక సంస్థలు చట్టం, 1993 నందలి సెక్షన్ 19(22) క్రింద, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయనగరం బజార్ బ్రాంచి, విజయనగరం జిల్లా వర్సెస్ మెస్సర్స్ మోడర్న్ అగ్రో ఇండస్ట్రీస్ & ఇతరులు** మధ్యన గల **O.A.No.250/2011** ద్వారా **తేది.28.05.2013** న రికవరీ సర్టిఫికేట్ జారీ చేయబడినది మరియు సదరు ఆదేశములు అమలు చేయుటకు పంపడమైనది.

2. ఈ దిగువ వివరముగా చెప్పబడిన సర్టిఫికేట్ ఋణగ్రహీతల నుండి **R.P. No.74/2013** నందు ఆదేశముల ప్రకారం **రూ.49,95,717/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** తిరిగి వసూలు చేసుకొనుటకు ప్రారంభించిన చర్యలు ప్రకారం రికవరీ సర్టిఫికేట్ నందు వివరముగా చెప్పబడిన వడ్డీ, కాస్ట్స్, మొ॥వి కూడా వసూలు చేయబడును.

(సిడి 1) **మెస్సర్స్ మోడర్న్ అగ్రో ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్స్, గాదిరాజు వెంకట రామకృష్ణం రాజు మరియు గాదిరాజు త్రినాధ వర్మ,** డి.నెం.8-18-1/1, ప్రదీప్ నగర్, వైజాగ్ రోడ్డు, విజయనగరం జిల్లా.
(సిడి 2) **శ్రీ గాదిరాజు వెంకట రామకృష్ణం రాజు, తండ్రి. రాజన్ రాజు,** ప్లాట్ నెం.5, శ్రీ విద్య అపార్ట్‌మెంట్స్, పి.ఎస్.ఆర్.కాంప్లెక్స్, విజయనగరం, విజయనగరం జిల్లా.
(సిడి 3) **శ్రీ గాదిరాజు త్రినాధ వర్మ, తండ్రి. వెంకట రామ రాజు,** శ్రీ రామ్ నగర్ కాలనీ, విజయనగరం, విజయనగరం జిల్లా.

3. **తేది.30.11.2022 నాటికి రూ.83,64,261/- (తేది.30.11.2022 నాటి వరకు మాత్రమే వడ్డీ లెక్కించబడినది)** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఖర్చులు, బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు చేయు / చేయబడు అన్ని ఇతర ఖర్చులతో కలిపి చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది.

4. కావున ఇందుమూలముగా ఈ దిగువ సంతకందారుడు రికవరీ సర్టిఫికేట్ ప్రకారం ఈ దిగువ వివరముగా చెప్పిన ఋణగ్రహీతల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం"** జరుపగలమని ఆదేశించినారు. ఈ దిగువ చెప్పిన ప్రతి ఐటమ్ / షెడ్యూల్ ఆస్తికి ఎదురుగా వేలం తేదీలు, బిడ్ ప్రతులు సమర్పించు చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు జమ, బిడ్ పెంపుదల మొత్తము మరియు వేలం సమయం వివరములు చెప్పబడినవి.

**బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది : 20.03.2023** **ఇ-వేలం తేది : 23.03.2023**

| షెడ్యూల్ | ఆస్తి యొక్క విస్తీర్ణం | రిజర్వు ధర రూ.లలో | జమచేయవలసిన ధరావత్తు రూ.లలో | బిడ్ పెంపుదల మొత్తం రూ.లలో | ఇ-వేలం సమయం |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్-'ఎ' | ఎకరా 0-65 సెంట్లు వ్యవసాయ భూమి | రూ.4,55,000/- | రూ.45,500/- | రూ.10,000/- | ఉ॥ 11.00 గం॥ల నుండ మ॥ 12.00 గం॥ల వరకు |
| షెడ్యూల్-'బి' | ఎకరా 0-45 సెంట్లు వ్యవసాయ భూమి | రూ.1,90,000/- | రూ.19,000/- | రూ.10,000/- | |
| షెడ్యూల్-'సి' | ఎకరా 0-37 సెంట్లు వ్యవసాయ భూమి | రూ.1,57,000/- | రూ.15,700/- | రూ.10,000/- | |
| షెడ్యూల్-'డి' | ఎకరా 6-47 సెంట్లు వ్యవసాయ భూమి | రూ.27,49,000/- | రూ.2,74,900/- | రూ.10,000/- | |

* వేలం సమయం – అపరిమిత 5 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్నచో ఇ-వేలం సమయం ప్రతీసారి 5 ని॥లు పొడిగించబడును.

5. సర్వీస్ ప్రొవైడరు యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం"** నందు పాల్గొనవలసినదిగా కొనుగోలుదారులను ఆహ్వానించుచున్నారు. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరములు : **మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., సంప్రదించు వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com.**

6. కాగోరు కొనుగోలుదారులు / బిడ్డర్లు తమ బిడ్ ప్రతులను సమర్పించుటకు మరియు ఇ-వేలం ద్వారా అమ్మకం విధానములు, ఆన్‌లైన్ నమోదు, యూజర్ ఐ.డి, పాస్‌వర్డ్, ఆన్‌లైన్ శిక్షణ పద్ధతులు లేదా ఏ సహాయము కొరకు సర్వీస్ ప్రొవైడరును సంప్రదించవలసి ఉంటుంది. మా వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** దర్శించటం ద్వారా ఇ-వేలం అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలిసికొనవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

7. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు తమ ధరావత్తు మొత్తము RTGS/NEFT/నిధులు బదిలీ **ఖాతా సంఖ్య 37608379799, ఖాతా పేరు : బ్రాంచ్ పార్కింగ్ అకౌంట్, బ్యాంక్ & బ్రాంచ్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయనగరం బజార్ బ్రాంచి, IFSC Code : SBIN0001955** వారి ఖాతాతో జమచేయవలెను మరియు ఆన్‌లైన్ బిడ్ ప్రతులు సంబంధిత వివరములు అనగా ధరావత్తు జమచేసిన ధృవీకరణ, పాన్‌కార్డ్, చిరునామా & గుర్తింపు ధృవీకరణలతో పై టేబుల్ నందు చెప్పబడిన చివరి తేదీన కానీ లేదా ముందుగా సమర్పించవలెను మరియు బిడ్ ప్రతులు పూర్తిగా నింపబడి పై డాక్యుమెంట్లు స్వీయ ధృవీకరణలతో పాటుగా రిజిష్టర్ పోస్ట్ / స్పీడ్ పోస్ట్ / కొరియర్ ద్వారా ఈ దిగువ సంతకందారునకు **తేది.21.03.2023 సాయంత్రం 4.00 గం॥లలోగా** లేదా ముందుగా చేరునట్లుగా పంపవలెను. తపాలా ఆలస్యములు అంగీకరించబడవు.

8. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు పూర్తి నియమములు, నిబంధనలు, సందేహములు, సహాయము, షెడ్యూల్ ఆస్తులు తనిఖీ, ఆస్తి దస్తావేజులు మరియు ప్రస్తుత తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్స్ తనిఖీ చేసికొనుటకు దయచేసి **శ్రీ టి. రాజేంద్రనాథ్, బ్రాంచ్ మేనేజర్, (సంప్రదించుటకు నెం.9912111486 & బ్రాంచ్ ల్యాండ్ లైన్ నెం.08922-223898) ఇ-మెయిల్ : sbi.01955@sbi.co.in** సంప్రదించవలసినదిగా కోరడమైనది. వేలంనకు ఉంచిన ఆస్తి తనిఖీ చేసికొని తమంతట తామే సంతృప్తి చెందినట్లుగా భావించడమైనది. బ్యాంక్ యొక్క ప్రధాన అధికారి ఆస్తి బదిలీ మరియు సంబంధిత హక్కు దస్తావేజులు విజేత బిడ్డరు పేరుపై బదిలీ చేయుదురు. ఈ దిగువ సంతకందారునిచే అమ్మకం ధృవీకరించబడును.

**ఆస్తుల యొక్క పూర్తి వివరములు**

**షెడ్యూల్ – 'ఎ' ప్రతివాది నెం.2 జి. వెంకట రామ కృష్ణం రాజు గారికి చెందిన సేల్ డీడ్ తేది.16-02-2005, దస్తావేజు నెం.344/2005 ప్రకారం ఆస్తి**

విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, బొబ్బిలి సబ్-రిజిస్ట్రీ, పారడి పంచాయితీ మరియు గ్రామం వద్ద ఎకరా 0-65 సెంట్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి సర్వే నెంబర్లు మరియు విస్తీర్ణం :

| | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|
| 1. | 156-39 | ఎకరా. 0-16 సెంట్లు |
| 2. | 156-40 | ఎకరా. 0-15 సెంట్లు |
| 3. | 156-28 | ఎకరా. 0-04 సెంట్లు |
| 4. | 156-29 | ఎకరా. 0-06 సెంట్లు |
| 5. | 156-33 | ఎకరా. 0-14 సెంట్లు |
| 6. | 156-32 | ఎకరా. 0-03 సెంట్లు |
| 7. | 156-37 | ఎకరా. 0-03 సెంట్లు |
| 8. | 156-38 | ఎకరా. 0-04 సెంట్లు |
| | మొత్తం విస్తీర్ణం | ఎకరా. 0-65 సెంట్లు |

**షెడ్యూల్ – 'బి' ప్రతివాది నెం.2 జి. వి. రామ కృష్ణం రాజు గారికి చెందిన సేల్ డీడ్ తేది.7-1-2008, దస్తావేజు నెం.33/2008 ప్రకారం ఆస్తి**

విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-రిజిస్ట్రీ, బాడంగి మండలం, తెంటువలస పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం.49, పి.నెం. 364 లోని ఎకరా 0-45 సెంట్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి. **హద్దులు : తూర్పు** : పప్పల తమ్మన్న గారికి చెందిన భూమి, **దక్షిణం** : బాలి కృష్ణంనాయుడు గారికి చెందిన భూమి, **పడమర** : బల్జీలు గారికి చెందిన భూమి, **ఉత్తరం** : బల్జీలు గారికి చెందిన భూమి.

**షెడ్యూల్ – 'సి' ప్రతివాది నెం.2 జి. వి. రామ కృష్ణం రాజు గారికి చెందిన సేల్ డీడ్ తేది.15-03-2005, దస్తావేజు నెం.677/2005 ప్రకారం ఆస్తి**

విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-రిజిస్ట్రీ, దట్టిరాజేరు మండలం, పెదమనపురం పంచాయితీ మరియు గ్రామం నందు పి.నెం.92, సర్వే నెం.22/34 లోని విస్తీర్ణం ఎకరా 0-20 సెంట్లు మరియు సర్వే నెం.22/37 లోని విస్తీర్ణం ఎకరా 0-17 సెంట్లు మరియు మొత్తం విస్తీర్ణం ఎకరా 0-37 సెంట్లు. **హద్దులు : తూర్పు** : రాస్తా, **దక్షిణం** : బోను రామకృష్ణ గారికి చెందిన భూమి, **పడమర** : గాడి కృష్ణమ్మ గారికి చెందిన భూమి, **ఉత్తరం** : చుక్క రామణమ్మ గారికి చెందిన భూమి.

**షెడ్యూల్ – 'డి' ప్రతివాది నెం.2 జి. వి. రామ కృష్ణం రాజు గారికి చెందిన సేల్ డీడ్ తేది.28-03-2008, దస్తావేజు నెం.566/2008 ప్రకారం ఆస్తి**

**ఐటమ్ నెం.1 :** విజయనగరం సాలూరు సబ్-రిజిస్ట్రీ, మక్కువ మండలం, కొయ్యనపేట పంచాయితీ మరియు గ్రామం నందు సర్వే నెం.52/17 లోని ఎకరా 0-26 సెంట్లు మరియు సర్వే నెం.52/18 లోని ఎకరా 0-10 సెంట్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి మరియు మొత్తం విస్తీర్ణం ఎకరా 0-36 సెంట్లు. **హద్దులు : తూర్పు** : వడ్డివాని చెరువు, **దక్షిణం** : వడ్డివాని చెరువు, **పడమర** :గవర గౌరునాయుడు గారికి చెందిన భూమి, **ఉత్తరం** : ఒమ్మెర స్వామినాయుడు గారికి చెందిన భూమి.

**ఐటమ్ నెం.2 :** సర్వే నెం.56/17 లోని విస్తీర్ణం ఎకరా 0-10 సెంట్లు **హద్దులు : తూర్పు** : రౌతు పోలినాయుడు యొక్క భూమి, **దక్షిణం** : లాడి మోహనరావు యొక్క భూమి, **పడమర** : రౌతు అన్నంనాయుడు యొక్క భూమి, **ఉత్తరం** : తాడి అప్పలనాయుడు గారికి చెందిన భూమి.

**ఐటమ్ నెం.3 :** సర్వే నెం.57/14 లోని విస్తీర్ణం ఎకరా 0-84 సెంట్లు, సర్వే నెం.52/15 లోని విస్తీర్ణం ఎకరా 1-05 సెంట్లు మరియు మొత్తం విస్తీర్ణం ఎకరా 1-89 సెంట్లు. **హద్దులు : తూర్పు** : బురిడి లక్ష్మణరావు యొక్క భూమి, **దక్షిణం** : కొనుగోలుదారుకు అమ్మిన భూమి, **పడమర** : పనసవాని చెరువు, **ఉత్తరం** : ఆర్. అప్పలస్వామి నుండి కొనుగోలు చేసిన రెల్లిపారమ్మ గారికి చెందిన భూమి.

**ఐటమ్ నెం.4 :** సర్వే నెం.54/7 లోని విస్తీర్ణం ఎకరా 0-76 సెంట్లు **హద్దులు : తూర్పు** : రౌతు అన్నంనాయుడు యొక్క భూమి, **దక్షిణం** : దేముడుబాబు యొక్క భూమి, **పడమర** : సురపాటి సీతయ్య యొక్క భూమి, **ఉత్తరం** : రోడ్డు.

**ఐటమ్ నెం.5 :** సర్వే నెం.57/3 లోని విస్తీర్ణం ఎకరా 0-51 సెంట్లు **హద్దులు : తూర్పు** : రౌతు పోలినాయుడు యొక్క భూమి, **దక్షిణం** : రౌతు సత్యంనాయుడు యొక్క భూమి, **పడమర** : రౌతు పోలినాయుడు యొక్క భూమి, **ఉత్తరం** : ఆర్. అప్పలస్వామి గారికి చెందిన భూమి.

**ఐటమ్ నెం.6 :**

| | | |
|---|---|---|
| 1. | 55-2 | ఎకరా. 0-37 సెంట్లు |
| 2. | 56-10 | ఎకరా. 0-14 సెంట్లు |
| 3. | 55-8 | ఎకరా. 0-29 సెంట్లు |
| 4. | 56-4 | ఎకరా. 0-14 సెంట్లు |
| 5. | 55-9 | ఎకరా. 0-27 సెంట్లు |
| 6. | 56-15 | ఎకరా. 0-29 సెంట్లు |
| 7. | 55-4 | ఎకరా. 0-21 సెంట్లు |
| 8. | 55-7 | ఎకరా. 0-40 సెంట్లు |
| 9. | 56-9 | ఎకరా. 0-13 సెంట్లు |
| | మొత్తం విస్తీర్ణం | ఎకరా. 2-24 సెంట్లు |

**మొత్తం హద్దులు : తూర్పు** : వడ్డివాని చెరువు, **దక్షిణం** : రౌతు తిరుపతినాయుడు & అన్నంనాయుడు యొక్క భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : గోర్జ మరియు వడ్డివాని చెరువు.

**ఐటమ్ నెం.7 :** సర్వే నెం.55-10 లోని విస్తీర్ణం ఎకరా 0-49 సెంట్లు మరియు సర్వే నెం.56-16 లోని విస్తీర్ణం ఎకరా 0-12 సెంట్లు మరియు మొత్తం విస్తీర్ణం ఎకరా 0-61 సెంట్లు. **హద్దులు : తూర్పు** : వడ్డివాని చెరువు **దక్షిణం** : రౌతు నారాయణమ్మ యొక్క భూమి, **పడమర** : రౌతు సత్యంనాయుడు కొనుగోలు చేసిన భూమి, **ఉత్తరం** : కోనేరు మరియు వడ్డివాని చెరువు.

**(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.06 ఫిబ్రవరి, 2023 న జారీచేయబడినది)**

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

# ఎన్టీఆర్ 30మూవీ లాంచ్ వాయిదా

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ కెరీర్‌లో30వచిత్రం లాంచ్ ఈవెంట్ వాయిదా పడింది. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ చిత్రం షూటింగ్ ఈనెల24న ప్రారంభంకావాల్సి






ఉంది.. కాగా నటుడు తారకరత్న హఠాన్మరణంతో మేకర్స్ ఈ ఈవెంట్‌ను వాయిదా వేయటానికి నిర్ణయించారు.. త్వరలో కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపారు.కాగా మేకర్స్ నివేదిక ప్రకారం, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇందులో హీరోయిన్‌గా నటించనుందని తెలిసింది.. మృణాళ్ ఠాకూర్‌కూడ ఈచిత్రంలోనటించనుందని సమాచారం.. అనిరుధ్ సంగీతం అందించబోతున్నారు. యువ సుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందనుంది.. మరింత అధికారిక సమాచారం కోసం వేచిచూడాల్సిందే.


# పవర్‌ఫుల్ రోల్‌తో 'రామబాణం'



గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్‌కాంబినేషన్‌లో హ్యాట్రిక్ మూవీగా రాబోతోంది రామబాణం..ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో ఈచిత్రంరూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులోగోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో గోపీచంద్ విక్కి అనే వపర్‌ఫుల్ పాత్రలో కన్పించ నున్నారు. మహాశివరాత్రికానుకగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, అనూహ్య స్పందన వస్తోంది.. ప్రత్యేక వీడియో ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఇది యాక్షన్‌ఫిల్మ్ కాదని, తమ గత చిత్రాలతరహాలో ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుందన్నారు.. వీడియోలో హీరోపాత్రను చూపించిన వ్యత్యాసానికి తగ్గట్టుగా మీక్కీ జే మేయర్ నేపథ్యం సంగీతం అందించారు.

# 'ధమ్కీ'యూనిట్ న్యూ ప్లాన్

ఫలక్‌నుమా దాస్ మూవీతో మాస్‌కా దాస్‌గా పేరొందిన యంగ్ హీరో విశ్వక్‌సేన్.. ఒకవైపు హీరోగానటిస్తూనే మరోవైపు దర్శకత్వం వహించిన చిత్రం ధమ్కీ.. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో విపరీతమైనక్రేజ్ ఏర్పడింది. ఈచిత్రాన్ని పాన్‌ఇండియస్థాయిలో రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాదు విశ్వక్ సేన్‌షూటింగ్ పనుల్లో బిజీగాఉన్నారు. ఈచిత్రంలో నివేధాపేతురాజ్



హీరోయిన్‌గా నటిసప్తోంది.. ఈచిత్రానికి సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. ఏడాది ఫిబ్రవరి 17న రిలీజ్ చేయాలని మొదట భావించారు. అయితే కొన్నికారణాలతో రిలీజ్ వాయిదా పడింది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించి ఒకపాట డబ్బింగ్ పనులు పూర్తికాలేదని, అందుకే సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈసినిమాను సమ్మర్‌లో అంటే ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలుచేస్తున్నారని తెలిసింది. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.. విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్‌లో ఈచిత్రం నిర్మాణం జరుగుతోంది.. వివిధ భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

# యాక్షన్ థ్రిల్లర్‌గా 'నో ఎంట్రీ'

కోలీవుడ్‌లోని మల్టీటాలెంటెడ్ హీరోయిన్లలోఆండ్రియా జెరెమియా ఒకరు. ఆమెఇప్పటి వరకు ఫ్యామిలీ, లవ్ కామెడీ చిత్రాల్లో నటించారు..అయితే ఈసారి ఆండ్రియా యాఓన్ హీరోయిన్‌గా



ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అటవీ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న నో ఎంట్రీ చిత్రంలో ఆమె సరికొత్త పాత్రలో అలరించ నున్నారు. ఈమూవీలో ఆండ్రియా ఎంతో సాహసంతోకూడిన యాక్షన్‌థ్రిల్లర్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లకు మంచిస్పందన వచ్చింది. తాజాగా నోఎంట్రీ మూవీకి సంబంధించి ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, దట్టమైన అటవీ ప్రాంతానికి విహార యాత్రకు వెళ్లిన కొంత మంది స్నేహితులు అడవిలో కొండ శిఖరంలో ఉన్న లగ్జరీ విల్లాలో బసచేస్తారు. ఆ ఇంటిని క్రూరమైన అడవి కుక్కలు చుట్టుము డతాయి.. ఆ కు క్కల బారినుంచి వారు ఏవిధంగా తప్పించుకున్నా రనేది ఈచిత్రం కథగా ఉందని తెలుస్తోంది.. ఎంతోథ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో, రోమాలు నిక్కబొడుకునేలా ఇందులోని సన్నివేశాలు తెరకెక్కించినట్టు దర్శకుడు ఆర్., అళగు కార్తీక్ వెల్లడించారు.. జంబోసినిమాస్ బ్యానర్‌పై శ్రీధర్ అరుణాచలం ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. అదవ్ కణ్ణదాసన్, రన్యరావ్, మానస్,. జయశ్రీ, జాన్వీ ఇతర కీలక పాత్రల్లో నటించారు. త్వరలోనే ఈచిత్రం తెలుగు,తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# హీరోలోనే విలన్ తరహా పోరాటం

బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తాజామూవీ 'పఠాన్'తో బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్నారు.. కాగా ఆయన మరో తాజా చిత్రం 'జవాన్' చిత్రంలోదర్శకుడు అట్లీ ఆయన్ని ఎలా చూపించ బోతున్నారనే విషయం ఆసిక్తికరంగా మారింది.. ఇదిలా ఉండగా షారూఖ్‌ఖాన్ అభిమానులకు అట్లీ మంచి సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నారు.. జవాన్ మూవీలో షారూఖ్‌ను పూర్తివిభిన్నంగా చూపించ




బోతున్నారని తెలిసింది. ఇది హాలీవుడ్ తరహా యాక్షన్ సన్నివేశాలతో కొన సాగినప్పటికీ పఠాన్ చిత్రంతో ఏమాత్రం పోలిక ఉండదని తెలిసింది.. ఇందులోహీరోనే విలన్‌తరహా పోరాటాలతో జవాన్ సినిమా ఆద్యంతం రక్తికట్టించనుందని తెలిసింది.. ఈసినిమాలో హీరోఒక్కడే విలన్ ఒక్కడే అన్నతరహాలో ఉండబోతోంది.. షారూఖ్‌ఖాన్ తనతో తానే పోరాడితే ఎలా ఉంటుంది? అనేది తెరపై విజువల్ ట్రీట్‌గా ఉండనుందని సమాచారం.




# ఇండియన్ స్టార్ డైరెక్టర్లు కలుసుకున్న వేళ

ఇండియన్ మూవీ నుంచి ప్రపంచవ్యాప్తంగా పేరొందిన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకులు రాజమౌళి, సంజయ్ లీలా బన్సాలీ... వీరిద్దరూ ఇండియన్ చలన చిత్ర పరిశ్రమ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌చిత్రాన్ని రాజమౌళి, పద్మావత్, రామ్‌లీలీ, బాజీరావ్ బస్తానీ



,గంగూభాయ్ వటి వంటి చారిత్రాత్మకచిత్రాలనుప్రేక్షకులకు అందించారు.. తాజాగా వీరిద్దరూ ఒకే ఫ్రేమ్ కన్పించారు.. ముంబైలో నెట్‌ఫ్లిక్స్ ఇండియా నిర్వహించిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ బాలీవుడ్ ప్రముఖులు, సౌత్ ఇండియన్ స్టార్స్ పాల్గొన్నారు.. ఈసందర్భంగా వీరిద్దరూ కలిసి సందడి చేశారు.

# 'సార్'పై భారతీరాజా ప్రశంసల జల్లు

ప్రముఖ భారతీయ దర్శకుడు భారతీరాజా తాజాగా స్టార్ హీరో ధనుష్ నటించిన చిత్రం సార్(తెలుగు), వాతి(తమిళ) పట్ల అభిమానం వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన ఆయన ఈచిత్రాన్ని ఒక ప్రత్యేకమైన చిత్రంగా అభివర్ణించారు.. 'నా సినీ జీవితంలో ఎన్నోమైలురాళ్లుచూశాను.. కొన్ని విషయాలు నన్ను ఆశ్చర్యపరుస్తున్నాయి.. అలాంటి వాటిలో సార్ ఒకటి.. నేనుచాలా సినిమాలు చూస్తున్నాను. నేను



ఇందులో భాగమైందున ఇది ప్రత్యేకమైంది. సినిమాలు వినోదం పంచటం కంటే ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి.. అలాంటి సినిమాల్లో సార్ ఒకటి ఈ చిత్రంలో విద్య ప్రాధాన్యత గురించి నొక్కిచెప్పారు.. ' అని పేర్కొన్నారు.. ధనుష్ యొక్క బాధ్యతాయుతమైన దృష్టిని భారతీరాజా ప్రశంసించారు. ఈచిత్రానికి సంగీతం అందించే అవకాశం జివి ప్రకాష్‌కు రావటం ఆయనకు ఆశీర్వాదం అన్నారు. ఆయన ఈ ఏడాది అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ ఏడాది ఆయన జాతీయ అవార్డు అందుకోవటం ఖాయం అన్నారు. నేను ఇపుడే సినిమా చూసి వచ్చాను.. ప్రేక్షకులు సినిమాను ఆదరిసుతన్న తీరు బాగుంది.. ఇటీవల కాలంలో వచ్చిన అత్యు త్తమ చిత్రాల్లో ఇదొకటి.. థియేటర్లలో తప్పక చూడాల్సిన సినిమా అన్నారు. కాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్త సితార ఎంటర్‌టైన్‌మెంట్‌స, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. ఇందులో ధనుష్, సముద్రఖని,సంయుక్త మీనన్ ప్రధానపాత్రలు పోషించారు.

# 'విక్టరీ' వెంకటేష్ 'సైందవ్' ముచ్చట్లు

విక్టరీ వెంకటేష్ తాజాచిత్రం సైందవ్ టైటిల్‌తో ఓ సరికొత్త ప్రయత్నంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైవిధ్యమైన థ్రిల్లర్ చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను తెచ్చుకున్న శైలేష్‌కొలను ఈచిత్రంలో వెంకటేష్‌ను సరికొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారు. ఇప్పటికే భారీ తారాగణం ఈచిత్రంలోనటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీని ఓ కీలక పాత్రకు ఎంపిక చేశారు. ఆయన ఎంట్రీతో సినిమాకు మంచి హైప్‌క్రియేట్ అవ్వబోతోంది..



తాజా సమాచారం ప్రకారం ఈచిత్రంలోతమిళస్టార్ హీరో ఆర్య కూ0డ చేశారని తెలిసింది. ఇందులో ఆయన ఓ కీలకపాత్రలోకన్పించనున్నట్టు సమాచారం.. ఈచిత్రంలో ఆయన పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందని ఇప్పటి వరకూ ఆర్య ఇలాంటి పా త్ర చేయలేదని తెలిసింది.. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన షూటింగ్ మార్చినెలాఖరు, ఏప్రిల్ తొలి వారంలో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది.. వెంకటేష్ కెరీర్‌లోనేభారీ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీ లో కూడ చిత్రాన్ని రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.

# 'ఖుషీ' ఖుషీగా షూట్‌కు బిజీ

స్టార్ హీరోవిజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ దర్శకుడు శివనిర్వాణ దర్శకత ంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఖుషీ'.. ఇప్పటికే 50శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈచిత్రంలో స్టార్ హీరోయిన్ సమంత రూత్‌ప్రభు హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే..ఇటీవల ఆమె హెల్త్ ఇబ్బందులతో షూటింగ్ నిలిచిపోయింది..ఆ తర్వాత ఆమె కోలుకోవటం వేర్వేరు షూట్‌లో బిజీ అయినప్పటికీ ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ పున: ప్రారంభంకాలేదు.ఇదిలా ఉండగా, ఖుషీ




చిత్రం కొత్త షెడ్యూల్ ఫిక్స్ అయినట్టు సమాచారం. .ఈనెల 27 నుంచి విజయ్ సెట్స్‌కు హాజరుకానున్నారని వారంపాటు ఆయనతో ఏకధాటిగా షూటింగ్ జరుగుతుందని తెలిసింది. కాగా మార్చి 8 నుంచి సమంత సెట్‌కు హాజరుకానున్నారని తాజా సమాచారం.. ఈ షెడ్యూల్‌మొత్తం దాదాపు నెలరోజులపాటు హైదరాబాద్‌లోనే ఉంటుందని తెలిసింది.. విజయ్, సమంతపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని తెలిసింది.. ఈచిత్రంలపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ షెడ్యూల్ అనంతరం కేరళలోకొత్త షెడ్యూల్ ప్రారంభంకానుందని తెలిసింది..

# స్టైలిష్ లుక్‌లో సీత!



సీతారామం మూవీతో నటి మృణాల్ ఠాగూర్ యువత కలల రాణిగా మారింది..ఒక్క సినిమాతోనే స్టార్‌హీరోయిన్‌గా ఎదిగింది.. ఆన్ స్క్రీన్‌పై ఈ బ్యూటీ హోమ్లీ లుక్ ఆఫ్ స్క్రీన్‌లో ట్రెండీగా కన్పిస్తుందనే విషయం తెలిసిందే.అయితే బయట మాత్ర మోడరన్ లుక్‌లో అదర గొడుతుంది.. తాజాగా ఈ భామ ట్రెండీ లుక్‌లోకన్పించింది. గన్‌ను చేతితో పట్టుకుని షర్ట్ ప్యాంట్ వేసుకుని పోలీసు ఆఫీసర్గఆ కన్పించింది.. దీనికి నెటిజన్లు 'సీత ఇన్ మల్లీ యూనివర్స్ మృణాల్ ఎంటర్ ఇన్ పబ్జీ అనికామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ భామ అక్షయ్‌కుమార్ ఇమ్రాన్ హాష్మీ కలిసినటిస్తున్న సెల్ఫీమూవీ నుంచి సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ సాంగ్‌లోఅమ్మడు నటించింది.. గ్లామర్‌షో ప్రదర్శించింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా మోడ్రన్ లుక్‌లో అదరగొట్టింది.. కాగా, ఈ భామ ప్రస్తుతం నానితో కలిసి ఓ సినిమా చేస్తోంది.

# యంగ్ బ్యూటీకి లక్కీ ఛాన్స్



యంగ్‌బ్యూటీ మళవికా మోహనన్. ఈ మలయాళీ భామ కేరళలోపుట్టి ముంబై పెరిగింది.. మలయాళ,కన్నడ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. చాలా కాలం తర్వాత తెలుగులోచిత్రాలు చేసేందుకు ముందుకొచ్చింది.. ఇదిలా ఉంగా ఈ బ్యూటీ తెలుగులో త్వరలో డార్లింగ్ ప్రభాస్‌తో సినిమా చేయబోతోందని టాక్ విన్పిస్తోంది.. మారుతి దీనికి దర్శకత్వం వహించ నున్నారు. ముగ్గురు హీరోయిన్లులోమాళవిక ఒకటిగా ఎంపికైందనే రూమర్స్ విన్పిస్తున్నాయి. అయితే ఈవిషయంపై అధికారికంగా ఎలాంటి క్లారిటీ రాలేదు.. అయితే ఈమెఎంపిక దాదాపుగా ఖరారైనట్టే అని సినీవర్గాల టాక్‌గా ఉంది.. తాజా సమాచారం ప్రకారం వచ్చేవారం రెగ్యులర్ షూటింగ్ జరగనుందని ఇందులోనే ఆమె ఎంట్రీ ఇవ్వనుందని అంటున్నారు. కెరీర్ గురించి విషయాలు పక్కనపెడితే సోషల్‌మీడియాలో ఈ భామ బోల్డ్ ఫొటోలతో కుర్రకారు మదిలో కుంపట్లు రాజేస్తుందనే సంగతి తెలిసిందే. తన గ్లామరస్ ఫొటోలను ఎప్పటికపుడు సోషల్‌మీడియాలో పోస్ట్‌చేస్తూఫ్యాన్స్‌కు అందాల విందు వడ్డిస్తూ నిత్యం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటుంది.

# విధేయతకు పట్టం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒకేసారి రాష్ట్రంలో ప్రకటించిన 18 ఎమ్మెల్సీ స్థానాల్లో ఇచ్ఛాపురం నుంచి ఎమ్మెల్సీగా నర్తు రామారావుకు చోటు దక్కడం విధేయతకు పట్టం కట్టడమే. ప్రస్తుతం రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న నర్తు రామారావును స్థానిక సంస్థల కోటా నుంచి శాసనమండలి సభ్యునిగా వైఎస్సార్ పార్టీ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావు తొలి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్నారు. కవిటి మండలం కొత్తపల్లుగుకు చెందిన నర్తు రామారావు తొలుత సర్పంచ్‌గా రాజకీయ జీవితం ప్రారంభించారు. అనతికాలంలోనే తన భార్య నర్తు చామంతిని కవిటి మండల ఎంపీపీగా గెలిపించుకుని పీఠం దక్కించుకున్నారు. కాంగ్రెస్‌పార్టీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో పని చేస్తూ ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అనుచరులలో ఒకడిగా ఆయన వెంటే మొదటి నుంచి నడుస్తున్నారు. 2009లో ధర్మాన ప్రసాదరావు ద్వారానే ఎమ్మెల్యే టిక్కెట్‌ను కాంగ్రెస్‌పార్టీ నుంచి దక్కించుకున్నారు. అప్పటి రాజకీయ సమీకరణాల నేపథ్యంలో స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత రాష్ట్ర విభజన అనంతరం ధర్మాన ప్రసాదరావు వెంట పార్టీలో చేరిన కొద్ది రోజులకే 2914లో మరోమారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్‌ను దక్కించుకున్నారు. రెండోసారి కూడా ఓటమి పాలైనప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా పార్టీని నియోజకవర్గస్థాయిలో గ్రామాల్లోకి తీసుకు వెళ్లి బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. 2019లో ఇక్కడి స్థానంలో పోటీలో చేసిన పిరియా సాయిరాజ్‌ను గెలిపిస్తే ఎమ్మెల్సీ సీటును రామారావుకు ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అప్పటి నుంచి పార్టీకి విధేయుడుగా పని చేస్తూ వచ్చారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఉన్న యాదవ సామాజికవర్గం ఓట్లును సమీకరించేందుకు నర్తు రామారావుకు పదవి కట్టబెట్టాలని ధర్మాన ప్రసాదరావు తీవ్రంగా కృషి చేశారు. యాదవులకు ఏదో ఒక స్థానాన్ని చట్టసభల్లో కల్పిస్తే ధర్మాన ప్రసాదరావుకు కూడా యాదవ ఓట్ల ప్రభావం చూపుతాయనే ఆలోచన ఉంది. జిల్లా యాదవ సామాజికవర్గంలో కీలకంగా ఉన్న రామారావు ఇతర ముఖ్యనేతల ఆధ్వర్యంలో ఇటీవల యాదవ గర్జన నిర్వహించారు. చట్టసభల్లో తమకు ప్రాధాన్యత కల్పించాలన్న డిమాండ్ కూడా బలంగా వినిపించారు. ఎట్టకేలకు రామారావుకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లోను, ఆ సామాజిక వర్గంలోను, ఆయన అభిమానుల్లోను ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి. మొన్నటి ఎంపీటీసీ ఎన్నికల్లో తన కవిటి మండలం నుంచి తన కుమారైన కడియాల పద్మను ఎంపీపీగా గెలిపించుకుని మరోమారు తన మార్కు రాజకీయం చూపించారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా పేరు పొందిన రామారావు జీవిత కాలంగా చట్టసభల్లో అడుగు పెట్టాలన్నదే ధ్యేయంగా పని చేస్తుండేవారని ఆయన అభిమానులు ఉటాచా. ఎప్పటికైనా అసెంబ్లీలో అడుగుపెట్టి స్పీకర్ ముందు అధ్యక్షా అంటూ ప్రమాణస్వీకారం చేసి 70 ఏళ్లుగా వెనుకబడిన తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే పట్టుదలతో విక్రమార్కునిలా పని చేస్తూ వస్తున్నారు. ఈయన కృషిని గమనించే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవిలో నియమించింది. అనతి కాలంలోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల మేర నిధులు మంజూరు చేసేలా కృషి చేశారు. ఎమ్మెల్సీ స్థానం రావడంతో కనీసం శాసన మండలిలోనైనా అడుగు పెట్టాలనే తన కోరిక, కల నెరవేరబోతుందని ఆయన అత్యంత ఆప్త అభిమానులు ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు.

# రోగుల కుటుంబాలకు బెల్లుపడ కాలనీవాసుల వితరణ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు బెల్లుపడ కాలనీకి చెందిన బుట్టు భువనేష్‌ప్రసాద్ మరియు బచ్చల సింహాద్రి అనే ఇద్దరు వ్యక్తులు గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ నేతృత్వంలో బెల్లుపడ కాలనీ సేవాసమితి 15వేల రూపాయలు విరాళాలను పోగు చేసి ఇరుకుటుంబాలకు అందజేసింది. వీటితో పాటు బియ్యం బస్తాలు మరియు కిరాణా సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గువ్వాడ దిలీప్, గవరయ్య, అయ్యప్ప, గణేష్, దివాకర్, శేఖర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తారకరత్న మృతి తెలుగుదేశానికి తీరని లోటు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సినీనటులు నందమూరి తారకరత్న మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ పట్టణాధ్యక్షులు కాళ్ల ధర్మారావు అన్నారు. తారకరత్న మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాళ్ల దిలీప్‌దేవ్, ఆశి లీలారాణి, నారాయణబెహరా, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, నందిణి జాని, కృష్ణయ్య, రెయ్యి జాని, నరసింహ పండా, బుగత జగన్, కాయ శ్రీను, లోపింటి తారకేశ్వర్‌రెడ్డి, రంగాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలకు రహదారి నిర్మించండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రత్తకన్న ప్రభుత్వ కళాశాలకు రహదారి నిర్మించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి కోరారు. ఆమె డిగ్రీ కళాశాలను పరిశీలించి ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్‌పాడితో సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. రహదారితో పాటు ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో గణపతి, గుజ్జు ఈశ్వర్, శనపతుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో బీసీలకు పెద్దపీట



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు పెద్దపీట వేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్ అన్నారు. అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావుకు స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యాదవుల ఆకాంక్ష మేరకు సామాజికన్యాయం పాటించాలని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు, డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, కార్పొరేషన్ చైర్మన్లు సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, కడియాల పద్మ, పైల దేవదాసు, నిమ్మన దాసు, జెడ్పీటిసిలు ఉప్పాడ నారాయణమ్మ, ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, ధన్యవాదాలు తెలియజేశారు.

# ధాన్యం పరిస్థితి దైన్యం

గార, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం పండించిన పంటలు అమ్ముకునే పరిస్థితి కరువైంది. ప్రభుత్వ విధి విధానాలు మంచివైనప్పటికి చిన్న,సన్నకారు, కౌలు రైతుల నానా అవస్థలు పడుతున్నారు. పండిన పంట అమ్ముకోవడానికి సర్వర్ సమస్య, దానికి తోడు పాస్‌బుక్‌ల సమస్యలతో సతమతమవుతున్నారు. పైగా గతంలో అమ్మిన ధాన్ని 40 రోజులు అయినప్పటికి డబ్బులు చేరలేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికి రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో విజేత 'పాలకొండ'

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడ పంచాయతీ కెజెపీ ప్రో కబడ్డీ పోటీలలో పాలకొండ జట్టు విజేతగా నిలిచింది. మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో పాలనాయుడుపేట, జగన్నాధపురం, కూర్మనాధపురం గ్రామస్తులు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రోకబడ్డీ పోటీలు జరిగాయి.గత రెండురోజులుగా నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 92 జట్లు పాల్గొన్నాయి. ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన ఈ కబడ్డీ పోటీలలో చివరికి విజేతగా పాలకొండ జట్టు నిలిచి ప్రథమ బహుమతిగా 25వేలు రూపా యలు షీల్డు కైవసం చేసుకున్నాయి. ద్వితీయ బహుమతిగా సింగుపురం జట్టుకి రూ.20వేలు, తృతీయ, చతుర్ధ బహుమతులు బానడపల్లి, జిఎంపల్లి రూ.10వేలు దక్కించుకున్నారు. విజేతలకు బహుమతులను యమల పేటకు చెందిన డాక్టర్ ముదిలి వసంతరావు బ్రదర్, ముదిలి జగన్నాధరావు (వైస్ సర్పంచ్) చేతుల మీదుగా నగదు బహుమతిని అందించారు. అలాగే షీల్డ్‌ను ఎండయ్యస్వామి, లోపింటి సింహాచలం, కోట నాగయ్య అందజేశారు. ద్వితీయ బహుమతి పిలక రవికుమార్ (సర్పంచ్) నీలపు దాలయ్య, గిరి, తిరుపతిరావు, కోటేష్ అందజేశారు. ఈ సందర్భంగా ముదిలి జగన్నాధరావు మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రీడలు పట్ల ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలు నిర్వహించడంతో క్రీడాకారులకు మేలు జరుగుతుందన్నారు. మూడు గ్రాములు సంయుక్తంగా గ్రామంలో క్రీడలు నిర్వహించడంతో నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మూడు, నాలుగు విజేతలకు కోట భీమారావు, రామారావు, అప్పలస్వామి, చంద్రారెడ్డిలు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటిసి పాల వసంతరావు, గ్రీన్‌లాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత వెంకటబాబు, అప్పలరాజు, బాబ్జీ మరియు కెజెపి కమిటీ మెంబర్లు నాగిరెడ్డి, రాజు, వెంకటి, రాజు, సూరి, రాజు, రామకృష్ణ, శ్రీధర్, శంకర్‌రెడ్డి, కిషోర్, సాయి, దొర తులసిపాల్గొన్నారు.

# రామారావుకు ఎమ్మెల్సీ కేటాయించడం పట్ల పలువురు హర్షం

కంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీ కేటాయించడం పట్ల కంచిలి మండలంలో పలువురు హర్షం తెలియజేస్తున్నారు. యాదవులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తగిన గుర్తింపునిచ్చారని, బీసీలకు జగన్మోహన్‌రెడ్డి గౌరవం ఇస్తున్నారని పలువురు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఈ నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు,లడ్డుకేశ్వరపాత్రో, వజ్జ మృత్యుంజయరావు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# మిల్క్ షేక్ జ్యూస్ షాప్‌పై చర్యలు శూన్యం

ఆమదాలవలస, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలో లక్ష్మీనగర్ జంక్షన్ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న మిల్క్‌షేక్ జ్యూస్ షాప్‌పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఫ్రూట్ జ్యూస్ పేరుతో రసాయనాలు వినియోగించి ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తున్న మిల్క్ షేక్ జ్యూస్ షాపుపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి పలు శాంపిల్స్‌ను విచారణ నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ ప్రక్రియ జరిగి దాదాపు నెల రోజులు గడుస్తున్నా శాంపిల్స్ వివరాలు ఇంకా బయట పడలేదు. వాస్తవంగా ఫుడ్ షేఫ్టీ అధికారులు దాడులు నిర్వహిస్తే వాటి శాంపిల్ వివరాలు వచ్చే వరకు షాపు తెరవకుండా మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ చేయాలి. ఫుడ్‌షేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించిన గంట వ్యవధిలోనే షాపు యజమాని యధావిధిగా షాపు తెరిచి జ్యూస్ అమ్మకాలు సాగిస్తున్నాడు. రసాయనాలతో తయారు చేసిన జ్యూస్ వలన ప్రజలు చాలా మంది అనారోగ్యాలకు గురవుతున్నారు. కొందరికి వాంతులు, విరేచనాలు, తలనొప్పి వంటి వ్యాధులు వస్తున్నాయని పలువురు ఫిర్యాదు చేయడంతో షాపుపై అధికారులు దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించిన అధికారులు నెల రోజులు గడిచినప్పటికీ ఫలితాలు వెల్లడించలేదు. దీనికి గల ప్రధాన కారణం రాజకీయ ఒత్తిళ్లే అని మున్సిపల్ అధికారులు చర్చించుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న షాప్ యజమానికి వత్తాసు పలకడంపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ల్యాబ్‌కు పంపిన శాంపిల్ ఫలితాలు ఇంత వరకు రాకపోవడంపై రాజకీయ కోణంలో ఒత్తిళ్లే కారణమని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మరోవైపు షాపు యజమాని ఫుడ్ షేఫ్టీ అధికారులు ఇవ్వాల్సిన మామూళ్లు అందజేశానని ఆరోపణలు చేస్తున్నాడు. మిల్క్‌షేక్ జ్యూస్ పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు సాగించే వ్యాపారంపై తగు చర్యలు తీసుకోకుంటే ప్రజల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని పలువురు అంటున్నారు. జ్యూస్ షాప్‌లో తీసిన శాంపిల్స్‌తో ఎటువంటి చర్యలు తీసుకున్నారని ఫుడ్‌షేఫ్టీ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు వద్ద ప్రభాతవార్త వివరణ కోరగా తీసిన శాంపిల్ హైదరాబాద్‌లో ఉన్న ల్యాబ్‌కు టెస్టుల కోసం పంపించామని ఇంకా వివరాలు రాలేదని వెల్లడించారు.

# ఇద్దరు బైక్ మెకానిక్‌ల మధ్య వివాదం



ఆమదాలవలస, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలో కోటి కాంప్లెక్స్ వద్ద బైక్ రిపేర్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇరువురి మెకానిక్‌ల మధ్య గత కొంత కాలంగా మొదలైన వివాదాలు కొట్లాటకు దారి తీసింది. గత రెండు రోజుల నుంచి ఇరువురు మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి పోలపోలమ్మ సైకిల్, బైక్ మెకానిక్ పైల ఎర్రంనాయుడు పలు రకాల ఇంజన్ ఆయిల్ తక్కువ ధరకు వాహనదారులకు ఇస్తున్నాడు. అభయాంజనేయ బైక్ మెకానిక్ యజమాని మామిడి ఆదినారాయణకు ఎర్రంనాయుడు మధ్య వివాదం జరుగుతుంది. ఆదివారం సాయంత్రం సరుబుజ్జిలి మండలం ఇసుకలపాలెం నుంచి తన బంధువులను రప్పించి వారితో పోయి కొంత మంది బైక్ మెకానిక్‌లను తీసుకు వచ్చి పైల ఎర్రంనాయుడుపై ఆదినారాయణ వర్గీయులు ఒక్కసారి విరుచుకు పడ్డారు. అక్కడ ఏమీ జరుగుతుందో పరిసర ప్రాంత ప్రజలకు తెలియలేదు. ఆదినారాయణ, ఎర్రంనాయుడు గొంతు నులిమే ప్రయత్నంలో ఇసుకపాలెం నుంచి వచ్చిన కొంత మంది ఆదినారాయణ వర్గీయులు ఆ షెడ్ వద్ద ఉన్న దొరికిన సామానులతో బలంగా కొట్టారు. ఈ తరుణంలో ప్రత్యర్థికి కొట్టాల్సిన ఇనుపచువ్వ ఆదినారాయణ తలపై తగిలింది. మిగతా ఆదినారాయణ వర్గీయులు ఒక్కసారి ఎర్రంనాయుడుపై కొట్టడంతో ఒక్కసారి కుప్పకూలిపోయాడు. దీంతో స్థానికులు అక్కడకు చేరుకుని ఇరువురిని సముదాయించి 108 వాహనం ద్వారా ఆమదాలవలస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎర్రంనాయుడు పరిస్థితి విషమం కావడంతో ఆయన్ని పోలీసుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ఎర్రంనాయుడు పరిస్థితి విషమంగా ఉందని, శ్వాస ఆడటం లేదని వైద్యులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఆమదాలవలస సిఐను వివరణ అడగుగా బందోబస్తులో ఉన్నానని ఎస్సైని అడగండని అన్నారు. ఎస్సైను వివరణ అడుగగా స్పందించలేదు

# ధాన్యం కొనుగోలు లేక రైతులు గగ్గోలు



కంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామంలో రైతులు ధాన్యం మిల్లులకు తీసుకోకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పంట చేతికి వచ్చి మూడు నెలలు గడచినా ఎక్కడి ధాన్యం అక్కడే ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని చివరి గింజ వరకు కొంటామని ప్రకటనలు చేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని వాపోతున్నారు. ఇటీవల కంచిలి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సంఘం నాయకులు ధర్నా చేయడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వలన కొన్ని ప్రాంతాల నుంచి మాత్రమే ధాన్యం మిల్లులకు తరలించారని కాని తమ బూరగాం గ్రామంలో ధాన్యం మాత్రం ఒక్క గింజ కూడా వెళ్లడం లేదని అన్నారు. ధాన్యం రోడ్డుపై నిల్వ ఉండిపోవడంతో ఎలుకల బాధ వల్ల ధాన్యం మొత్తం పాడవుతుందని చెప్పారు. ఇప్పటికే చాలా వరకు అప్పులు చేసి పంటలు పండిస్తే ధాన్యం అమ్మకాలు లేక మరింత అప్పుల పాలవుతున్నామని అన్నారు. అధికారులకు రైతులంతా కలిసి వినతిపత్రం అందజేసినా స్పందన మాత్రం లేదని బూరగాం రైతులు పేర్కొంటున్నారు. సోమవారం సర్పంచ్ ప్రతినిధి అప్పారావుతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని చెప్పారు. రెండు రోజుల్లో బూరగాంకు చెందిన రైతుల యొక్క ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే తీవ్రస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని అన్నారు.

# ఎమ్మెల్సీ పదవి యాదవ కులానికి దక్కడం హర్షనీయం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో యాదవ కులానికి చెందిన నర్తు రామారావుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యాదవ కులానికి ఉన్నతమైన గుర్తింపు తెచ్చారని సంతబొమ్మాళి మండల వైకాపా నాయకులు, ఆకాశలకువరం సర్పంచ్ సుగ్గు రామిరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం సంతబొమ్మాళిలోని మండల పరిషత్ ఆవరణలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీంతో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి, ప్రతి కులానికి వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం దక్కుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరూపించారని ఆయన సీఎం అని కొనియాడారు. వైఎస్సార్ సీపీలో అన్ని కులాలకు సమన్యాయం దక్కడ పార్టీ కార్యకర్తలుగా మా అందరికీ గర్వకారణమని అన్నారు. ఈ సమావేశంలో దుక్క భూషణ్‌రెడ్డి, యర్ణగుల రామరాజు, సిమ్మ సోమేష్, సూరాడ రాజారావు, అట్టాడ రమణ, అనంత్ హన్నురావు, గొర్సు సవరయ్య, బొంగు కొండయ్య, సుగ్గు శ్రీనివాస్‌రెడ్డి, పొట్నూరి సురేష్, కల్లూరి పాపారావు, కర్రి ఢిల్లేశ్వరరావు, పల్లి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

# సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలంటూ తహశీల్దార్‌కు వినతి

కొత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



దళితుల సాగులో ఉన్న భూములకు తక్షణమే పట్టాలివ్వాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి చెందిన మహసింగి గ్రామంలో దళితులు అనేక సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నా నేటికి దళితులకు సాగుభూములకు పట్టాలు మంజూరు చేయకపోవడం అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే దళితుల సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని లేకుంటే హక్కు పత్రాలు సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ఇదే విషయమై కొత్తూరు తహశీల్దార్ పాము బాలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు, ప్రకాష్, సుందరరావు, రమేష్, నరసింహులు పాల్గొన్నారు.

# వైకాపాని వీడి స్వచ్ఛందంగా తెదేపాలో కలిసిన గిరిజన కుటుంబాలు

కొత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పాతపట్నం మండలం చాకిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చాకిపల్లి, జంతిగూడ గ్రామం నుంచి సుమారు 20 గిరిజన కుటుంబాలు సోమవారం కొత్తూరు మండలం మాతలలో గల కలమట క్యాంపు కార్యాలయానికి ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా విచ్చేసి పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి మరియు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో వైకాపాని వీడి తెదేపాలో చేరారు. చేరిన వారిలో అజారి కరువులు, వార్డు మెంబర్ మామిడి లక్ష్మినారాయణ, మారడ్ల కృష్ణ, రాజన బుయ్య, రాయల జోగన్న, రోసోనో బూర్య, పొత్రకొండ సాయిలతో పాటు పలువురు గిరిజన సభ్యులు ఉన్నారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావు

సోంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఎంపీపీ నిమ్మన దాసు మాట్లాడుతూ బిసి కమ్యూనిటీ యాదవ కులమునకు చెందిన స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా ఇచ్ఛాపురం నియోజకవర్గం సీనియర్ నాయకులుగా పేరు పొందిన నర్తు రామారావుకి ఇవ్వడం వలన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు, అన్ని కేటగిరిలకు చెందిన వారికి ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయం, అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావుకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, మండలంలో గల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, రైతుసంఘ అధ్యక్షులు కర్రి కామేశ్వరరావు, వెంకటనారాయణ మాస్టర్ (కుత్తుం), బతకల సతీష్, టెంక కృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వివో లేటెస్ట్ మ్యూజిక్ వీడియోతో కలర్‌మై స్టైల్‌కు స్టెప్పులు వేసి సారా అలీఖాన్

ఎల్.ఎన్.పేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వినూత్న గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో తన సరికొత్త వై100 స్మార్ట్ ఫోన్‌ను విడుదల చేసిన సందర్భంగా సారా అలీఖాన్ నటించిన ఫుల్ లెంగ్త్ మ్యూజిక్ వీడియో కలర్‌మై స్టైల్‌ను విడుదల చేసింది. వీడియోలో సరదాగా పెప్పీగా ఉన్న పాటను పాడేందుకు సింగర్ షాల్మాలి ఖోల్గాడేను వివోరంగంలోకి దింపింది. మెరుగైన, సరళీకృత సాంకేతిక పరిజ్ఞానం, అనుభవాల ద్వారా ఆనంద ప్రపంచాన్ని సృష్టించాలనే వివో బ్రాండ్ ఉద్దేశానికి అనుగుణంగా వివో తాజా ఆఫర్ వై100 స్మార్ట్ ఫోన్ యూజర్ ఫ్యాషన్ పర్సనాలిటీకి ప్రతిబింబం మాత్రమే కాదు, వారి వ్యక్తిత్వానికి పొడిగింపు కూడా, రంగును మార్చే గాజు ఉపరితలాన్ని కలిగి ఉన్న వై-సిరీస్ యొక్క తాజా సభ్యుడు ప్రయోగాలు చేయడానికి మరియు వారి వ్యక్తిగత శైలిని వ్యక్తీకరించడానికి ఇష్టపడే వ్యక్తులకు అనువైన ఎంపిక.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఒకటైన మెట్టూరు బిట్ 1లోని శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర, నవగ్రహ, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య, నాగబంధ, చండీశ్వర, బలిపీఠ, తులసికోట గ్రామదేవత మహాశివరాత్రి యాత్ర మహోత్సవ కార్యక్రమాల్లో సోమవారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె స్వామి వారికి విశేష పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని పలువురు భక్తులకు విద్యార్థులకు తీర్థప్రసాదాల పంపిణీ చేయడం విశేషం. కార్యక్రమంలో మెట్టూరు వైకాపా నేత జిల్లా వైకాపా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావులతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సూర శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రధానం



ఎచ్చెర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మానవసేవే మాధవసేవ సమాజ హితమే తన అభిమతంగా అనేక సేవా కార్యక్రమాలు చేసి అందరితో సేవా శూరుడు అనిపించుకున్న ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు, ఆయన చేసిన సేవలకు గానూ విశాఖపట్నం సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాల డైరెక్టర్ రెవ. డాక్టర్ కెవిఎన్ పాల్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. సోమవారం సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాల స్నాతకోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త సూర శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రెవ. డాక్టర్ కెవిఎన్ పాల్ మాట్లాడుతూ కోవిడ్‌సమయంలో మానవాళికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. కోవిడ్ మహమ్మారి కబళిస్తున్న వేళ ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు నిరాశ్రయులకు, అనాధలకు, నిరుద్యోగులకు అన్నీ తానై అండగా నిలిచి సూర శ్రీనివాసరావు ఆహార పొట్లాలను, నిత్యావసర సరుకులను అందజేశారని తెలిపారు. అదే విధంగా పాఠశాలల అభివృద్ధికి, స్మశానాల ఏర్పాటుకు, నిరుపేద విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి నగదు బహుమతులతో పాటు క్రీడాపోటీల నిర్వహణకుతన వంతుసహకారం అందజేశారని తెలిపారు. తన సాయం అవసరం ఉందని తెలిసిన వెంటనే లేదనకుండా సాయం చేసి అందరికీ సేవకుడయ్యాడని కొనియాడారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే తనకు నిజమైన సంతృప్తి ఉంటుందన్నారు. తాను ఏనాడూ అవార్డుల కోసం ప్రశంసల కోసం ఆలోచించలేదన్నారు. కోవిడ్ వేళ అవసరమైన మేరకు లక్షలాదిగా ఆహారపొట్లాలు, వేలాదిగా నిత్యావసర కిట్లు అందజేసి వారిని మానవత్వంతో ఆదుకున్నామన్నారు. తనను గౌరవ డాక్టరేట్‌తో అందించిన సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ డాక్టరేట్‌తో తనపై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్ ఎంతో మందికి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు

# స్టార్టప్ బ్లాక్‌బక్ ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణలో లక్షకుపైగా ట్రక్కర్ల డిజిటలైజ్

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ట్రక్కింగ్‌ప్లాట్‌ఫారమ్ బ్లాక్‌బక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లక్షకు పైగా ట్రక్కర్లను డిజిటలైజ్ చేసినట్లు బ్లాక్‌బక్ సీఈఓ, కోఫౌండర్ రాజేష్ యాబాజీ తెలిపారు. ఈ ప్రాంతాల్లోని ట్రక్కర్లు మొత్తం వ్యాపారాన్ని వారి స్మార్ట్‌ఫోన్‌లలో నిర్వహించవచ్చన్నారు. నగదు లావాదేవీలను తొలగించవచ్చని, వారి ట్రక్కులపై మెరుగైన నియంత్రణను కలిగి ఉంటారని తెలిపారు. 2015లో రాజేజ్ యాబాజీ, చాణక్య హృదయ, రామసుబ్రమణియన్ బి ద్వారా స్థాపించబడిన బ్లాక్‌బక్ ట్రక్కింగ్ పర్యావరణ వ్యవస్థలో డిజిటల్ విప్లవాన్ని తీసుకు వస్తుందన్నారు. బ్లాక్‌బక్‌లో ట్రక్కర్లు లోడ్‌లను కనుగొనవచ్చని, కొత్త షిప్పర్‌లతో కనెక్ట్ అవ్వవచ్చని పేర్కొన్నారు. ఫాస్ట్ ట్యాగ్‌ని రీచార్జ్ చేయవచ్చన్నారు. ఇంధన కార్డులను ఉపయోగించవచ్చని, ట్రక్కులను జీపీఎస్‌తో ట్రాక్ చేయవచ్చని తెలిపారు. తక్కువ వడ్డీ రేటులో ట్రక్కు రుణాలను కూడా పొందవచ్చన్నారు. బ్లాక్‌బక్ యాప్ సరళమైనది, భారీ ఫీచర్ కాదన్నారు. ఇది దేశీయ సాంకేతికతపై నిర్మించబడిందని, వాయిస్ మద్దతుతో ఏడు భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు.



# సామాజిక న్యాయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఎమ్మెల్సీల ఎంపికలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజికన్యాయం పాటించారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. సోమవారం తన చాంబర్‌లో కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల కోటాలో జిల్లాకు చెందిన నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకరమన్నారు. జిల్లాలో యాదవ సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. బడుగు, బలహీనవర్గాలను పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వచ్చి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈయనతో పాటు జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు తదితరులు ఉన్నారు.

# భారీ అన్నసంతర్పణ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని తులసిపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీకాశీ విశ్వనాధ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకుని గత మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 15వందల మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయనకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు అన్నెపు రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# జోరుగా జనసేన సభ్యత్వ నమోదు

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసేన ముఖ్య నాయకుడు ఎన్.క్రాంతి ఆధ్వర్యంలో జోరుగా సాగుతోంది. పాతపట్నం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన నల్లబొంతు గ్రామంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. 500 రూపాయలకు పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు సంవత్సరానికి 5వేల రూపాయలు ప్రమాదబీమా (500 సభ్యునిది) స్వచ్ఛందంగా చెల్లిస్తూ ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తిపై సంవత్సరానికి 4500 రూపాయలు పవన్‌కళ్యాణ్ చెల్లించడం ఆయన ఉదారతకు, పెద్దమనసుకు నిదర్శనమని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు క్రాంతి మాట్లాడుతూ అధికారంలో లేనప్పుడే తన ప్రజల కోసం ఇంత మంచి చేస్తున్న వ్యక్తి అధికారంలోకి వస్తే ఇంకా ఎంత చేస్తాడో ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లోకి ధన దాహంతో రాలేదని, బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయడానికి మాత్రమే ఆయన జనసేన పార్టీని ఏర్పాటు చేసి ముందుకెళుతున్నారని అన్నారు. చాలా సంవత్సరాలుగా ఆయన చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు పవన్‌కళ్యాణ్ ఉదారతకు ప్రత్యక్ష సాక్ష్యాలని అన్నారు. నల్లబొంతు గ్రామంలో ప్రజలు నివశించేందుకు సరైన ఇల్లు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు

# ఘనంగా శివపంచాయతన సుబ్రమణ్యేశ్వర స్వామి చక్రతీర్ధ స్నానాలు

జలుమూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని సుబ్రమణ్యపురం గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అతి పురాతనమైన క్రీ॥శ॥ 17వ శతాబ్దంలో (1773)లో శివ పంచాయతన సుబ్రమణే ్యశ్వరస్వామి దేవస్థానం నందు శివరాత్రి జాతర జరిపారు. చివరిరోజు అయిన సోమవారం ఉత్సవ మూర్తులను పల్లకిలో తీసుకెళ్లి గ్రామ కోనేనులో చక్రతీర్ధ స్నానాలు పురోహితులు పాలవెల్లి మాధవశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మూడు రోజులు అన్న సంతర్పణ కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కూన రమణ, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



21-2Pg10:Layout 1 2/21/23 12:14 AM Page 1






# ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులు!

## ఉత్తమ కెప్టెన్ రోహిత్‌శర్మ


## ఉత్తమ బ్యాటర్ కింగ్‌కోహ్లీ

**న్యూఢిల్లీ:** తొలి ఐపిఎల్ వేలం 2008 ఫిబ్రవరి 20న జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్‌స్పోర్ట్స్ ఇఎస్‌పిఎస్ క్రిక్ ఇన్ఫో భాగస్వామ్యంలో ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను ప్రకటించింది.మొత్తం ఆరువిబాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్‌స్పోర్ట్స్ క్రిక్ ఇన్ఫో ఐపిఎల్‌చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌వర్మను ప్రకటించింది. 2013:22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపినందున ఆతడిని ఈప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికచేసారు. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌ల్లో 79సార్లు ముంబయి ఇండయన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్, గంభీర్, ఎంఎస్‌ధోని, లేట్‌షన్త్రవార్న్ నామినేట్ అయినా హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది. ఉత్తమ బ్యాటర్ కేటగిరీలో ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్‌రైనా నామినేట్‌కాగా ఎబిడిని అవార్డువరించింది. మిస్టర్ 360 డిగ్రీస్‌ప్లేయర్ 2008:21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు 40 అర్ధశతకాలు సాయంతో 39.71సగటున 5162 పరుగులుచేసాడు. ఎబిడి 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 168.97 స్ట్రైక్‌రేట్‌తో 687 పరుగులు చేసాడు.

ఉత్తమ బ్యాటింగ్ కేటగిరీలో విరాట్‌కోహ్లీ, క్రిస్‌గేల్, డేవిడ్‌వార్నర్, జోస్‌బట్లర్‌పోటీపడగా కోహ్లీ విజేతగా నిలిచాడు. 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 152.03 స్ట్రైకర్రేట్‌తో 973 పరుగులుచేసాడు ఉత్తమప్రభావవంతమైన క్రికెటర్‌కేటగిరీలో సునీల్ నరైన్ ఆండ్రీ రస్సెల్,షేన్ వాట్సన్, రషీద్‌ఖాన్‌లు నామినేట్‌కాగా ఆండ్రీ రస్సెల్‌ను అవార్డు వరించింది. ఉత్తమ బౌలర్‌కేటగిరీలో రషీద్‌ఖాన్, జస్ప్రీత్‌బుమ్రా, సునీల్ నరైన్; యుజ్వేంద్రచాహల్‌లు నామినేట్‌కాగా బుమ్రా విజేతగా నిలిచాడు. ఇక ఐపిఎల్ సీజన్‌లో ఉత్తమప్రదర్శన కేటగిరతలో సునీల్‌నరైన్ 2012లోను, రషీద్‌ఖాన్ 2018లోను, జోఫ్రా ఆర్చర్ 2020లోను, యుజ్వేంద్రచాహల్ 2022లోను నామినేట్‌కాగా చాహల్‌ను ఈ అవార్డువరించింది.

# మూడో టెస్టులో రాహుల్‌కు నో ఛాన్స్

## తేల్చేసిన మాజీ లెజెండ్!



**ముంబయి:** ఆసీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కెఎల్ రాహుల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. అతని బ్యాటింగ్ చూసిన వాళ్లంతా విమర్శలు చేస్తున్నారు. అతన్ని జట్టులో నుంచి తొలగించి ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అయితే రాహుల్ ఈ జట్టులో వైస్ కెప్టెన్ కావడంతో అతన్ని తొలగించడం అసాధ్యంగా కనిపించింది. ఇప్పుడు సెలెక్టర్లు కూడా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతన్ని వైస్ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించారు. దీంతో ఈ చర్చ మరింత జోరుగా కొనసాగుతోంది. కెఎల్ రాహుల్ విషయంపై టీమిండియా మాజీ లెజెండ్ హర్భజన్‌సింగ్ తన అభిప్రాయం వెల్లడించారు. ఆసీస్‌తో జరిగే మూడో వన్డేలో రాహుల్ దాదాపుగా ఆడడని తేల్చేశాడు. ఇప్పుడు అతను వైస్ కెప్టెన్ కూడా కాదు కదా. జట్టు ప్రకటన సమయంలో రాహుల్‌ను వైస్‌కెప్టెన్‌గా ప్రకటించలేదు. దీనికి కారణం నాకు కనిపిస్తోంది ఒకటే తర్వాతి మ్యాచ్‌లో గిల్‌ను ఆడించడానికి. వన్డేలు, టీ20లు అన్నింట్లో గిల్ తన ఫామ్ చూపించుకున్నాడు. తన సత్తాతో గిల్ ఇప్పుడు సూపర్ హీరో అయిపోయాడు. అందుకైనా అతనికి అవకాశం ఇస్తారని నేను అనుకుంటున్నా అని భజ్జీ తేల్చేశాడు. ఇక రాహుల్ విషయానికొస్తే ఢిల్లీలో రెండో ఇన్నింగ్స్‌లో అతను అవుటైన తీరు చూస్తుంటే కాలం కూడా అతనికి అనుకూలంగా లేదని స్పష్టం అవుతోందని భజ్జీ చెప్పాడు. రాహుల్ మంచి క్వాలిటీ ఆటగాడని, ఒక గొప్ప ఆటగాడని ఒప్పుకున్న భజ్జీ కానీ రాహుల్ గణాంకాలు ఇంకా మెరుగ్గా ఉంటే బాగుండేదన్నాడు. అలాగే రాహుల్ కొంత కాలం అంతర్జాతీయ మ్యాచులకు దూరంగా ఉండాలని, దేశవాళీలు ఆడి తన ఆటకు మెరుగులు దిద్దుకోవాలని భజ్జీ సూచించాడు. అదే సమయంలో రాహుల్ చాల సత్తా ఉన్న ఆటగాడని, ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బ్యాటర్లలో ఒకడని కొనియాడారు. అయితే ప్రస్తుతం అతనికి కొంత సమయం కావాలని చెప్పాడు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బ్యాటర్లలో రాహుల్ ఒకడని నేను నమ్ముతా. అందుకే చెప్తున్నా రాహుల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకుని దేశవాళీలు ఆడితే మంచిది. ఆ మ్యాచుల్లో రాణించి మళ్లీ కాన్ఫిడెన్స్ పొందిన తర్వాత అతన్ని మళ్లీ తీసుకోవాలి. అతనో క్వాలిటీ ప్లేయర్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు అని భజ్జీ తేల్చేశాడు.



## సిరీస్‌మధ్యలోనే స్వదేశానికి ఆసీస్‌కెప్టెన్

**న్యూఢిల్లీ:** భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు. కుటుంబసభ్యుల అనారోగ్యం కారణంగానే కమిన్స్ స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారమే సిడ్నీ బయలుదేరి వెళ్లిన కమిన్స్ మూడోటెస్టు ప్రారంభంలోగా భారత్ వచ్చే అవకాశం ఉంది.సిడ్నీలో ఉన్నప్పటికీ కమిన్స్ ఆటగాల్లతో టచ్‌లో ఉంటాడని, ఇండో టెస్టుకోసం ప్లానింగ్‌లోనూ భాగంగా ఉంటాడని ఆసీస్‌కోచ్‌మెక్ డొనాల్డ్ తెలిపాడు. మరోవైపు పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంకారణంగా భారతపర్యటనకు దూరం అయ్యాడు. హేజిల్‌వుడ్ కూడా రీహాబిలిటేషన్‌కోసం ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడని ఆ జట్టుకోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. హేజిల్‌వుడ్ ఇటీవల శిక్షణ సెషన్‌లో పాల్గొన్నా తొలిరెండు టెస్టుల్లో ఆడలేదు. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్, మిచెల్‌స్టార్క్ ఆస్ట్రేలియా జట్టులోచేరే అవకాశం ఉంది. మూడో టెస్టునాటిక ఇగ్రీన్ నూరుశాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని కోచ్‌తెలిపాడు. గ్రీన్,స్టార్క్ ఇద్దరి వేలికీ గాయాలైన సంగతి తెలిసిందే. ఒక వేళ కమిన్స్ మూడో టెస్టు ప్రారంభంలోగా భారత్ తిరిగి రాకపోతే వైస్‌కెప్టెన్ స్టీవ్‌స్మిత్ జట్టును నడిపే ఛాన్స్ ఉంది. కమిన్స్ కెప్టెన్సీ చేపట్టాక అందుబాటులోలేని రెండు సందర్భాల్లో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం అవుతుంది.

# శుభ్‌మన్ ఇన్.. రాహుల్ ఔట్!

## కెఎస్ భరత్ డౌట్! ఆసీస్‌తో మూడో టెస్ట్ ఆడే భారత జట్టు



**హైదరాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో రసవత్తరపోరుకు సిద్ధమవుతోంది. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి 2,0తో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మార్చి 1న ఇండోర్ వేదికగా ప్రారంభమయ్యే మూడో టెస్ట్‌లోనూ గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు భారత్ చేతిలో ఘోర పరాజయాలు చూసిన ఆసీస్ విజయం కోసం తండ్లాడుతోంది. భారత స్పిన్‌ను సమర్ధవంగా ఎదుర్కొనడంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. రెండు టెస్ట్‌ల్లో జరిగిన తప్పులపై రివ్యూ చేస్తున్న ఆసీస్ మేనేజ్‌మెంట్ ఇండోర్‌లో ఇండియాకు షాకివ్వాలనుకుంటోంది.

# రొనాల్డో సీక్రెట్స్ బయటపెట్టిన జోస్ బ్లీసా



**న్యూఢిల్లీ:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు అభిమాన గణం ఎక్కువే. ఆరడుగుల అందగాడు ఏం తింటాడు, ఫిట్‌నెస్ ఎలా మెయింటెన్ చేస్తున్నడన్న సీక్రెట్స్ తెలుసుకోవాలని అతన్ని ప్రేమించే అభిమానులకు కుతూహలం ఉండటం సహజం. అంతేకాదు మ్యాచ్‌లో కనిపించిన ప్రతిసారి రొనాల్డో చేతులకు రెండు రింగులు కనిపిస్తాయి. అందులో ఒకటి ఫిట్‌నెస్ రింగ్ అయితే మరొకటి బ్రేస్‌లెట్. బ్రేస్‌లెట్ అనేది తన పర్సనల్ కాబట్టి దాని గురించి మాట్లాడుకోనవసరంలేదు. కానీ రొనాల్డో ఫుట్ సీక్రెట్ ఏంటి, ఫిట్‌నెస్ రింగ్ ఎందుకు ధరించాడనే దానిని ఒక వ్యక్తి బట్టబయలు చేశాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్ న్యూట్రిషనిస్ట్ జోస్ బ్లీసా. ఒక ఇంటర్వ్యూలో రొనాల్డో ఫుట్ సీక్రెట్స్‌తో పాటు అతని ఫిట్‌నెస్ రింగ్ రహస్యాన్ని పంచుకున్నాడు. రొనాల్డో తన ఫుడ్‌లో కొవ్వు తక్కువగా ఉండే పదార్థాలకు ఎక్కువ చోటిస్తాడు. అతను పాటించే స్ట్రిక్ట్ డైట్ ఫిట్‌గా ఉంచేందుకు దోహదపడుతుంది. తినే ఆహారాన్ని బట్టి ఆ రోజు ఎన్ని కేలరీలు కరిగించాలనేది రొనాల్డో ముందుగానే నిర్ణయించుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే తనను తాను ప్రిపేర్ చేసుకుంటాడు. ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్‌లోని ఆటగాళ్లంతా రొనాల్డో కఠినమైన డైట్‌ను ఫాలో అవుతున్నారు. దీనివల్ల ఆటగాళ్లలో 90 శాతం మార్పు కనిపిస్తోంది. కొవ్వు తక్కువున్న పదార్థాలను తీసుకుంటూ ఆటగాళ్లు గంటల తరబడి ఎక్సర్‌సైజులు చేస్తూ తమ ఫిట్‌నెస్‌ను రోజురోజుకు మరింత మెరుగుపరుచుకుంటున్నారు. ఇక రొనాల్డో చేతులకు రెండు రింగులు ఉంటాయి. ఒకటి బ్రేస్‌లెట్, మరొకటి ఫిట్‌నెస్ రింగ్. ఈ ఫిట్‌నెస్ రింగ్ రొనాల్డో ఎంతసేపు నిద్రపోతున్నాడు. ఎంతసేపు ఫిజికల్ యాక్టివిటీస్‌లో చురుగ్గా ఉన్నాడనేది లెక్కిస్తుంది. అతను పడుకున్నా, కదలికలు ఉన్నా ఫిట్‌నెస్ రింగ్ పని చేస్తూనే ఉంటుంది. అంతేకాదు హార్ట్‌బీట్‌తోపాటు శ్వాసరేటును, శరీర ఉష్ణోగ్రతను, కదలికలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఇక బ్రేస్‌లెట్ అతని పర్సనల్ విషయం. దాని గురించి ఆరా తీయలేదు. ఇక రొనాల్డో గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. పోర్చుగల్ జట్టును విజేతగా నిలపడంలో విఫలమైన రొనాల్డో కేవలం ఒకే ఒక్క గోల్ కొట్టి దారుణ ప్రదర్శన చేశాడు. అటుపై మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌తో జరిగిన వివాదం తెగదెంపులకు దారి తీసింది. అయితే రొనాల్డో క్రేజ్ మాత్రం ఏం తగ్గలేదు. అల్‌నసర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో రొనాల్డో రెండేళ్ల కాలానికి భారీ ఒప్పందం చేసుకున్నాడు.

# భారత్‌లో మెరుగైన మొబైల్ స్పీడ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశంలో 5జి సేవలు విస్తృతం కావడంతో మొబైల్ స్పీడ్‌లో భారత్ మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా సగటు మొబైల్ వేగంలో మన దేశం జనవరిలో 10 స్థానాలు ఎగబాకింది. డిసెంబర్‌లో 79వ స్థానంలో ఉన్న భారత్ జనవరిలో 69వ స్థానానికి చేరుకున్నట్లు ఊక్లా నివేదిక పేర్కొంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లోనూ భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. డిసెంబర్‌లో 81వ స్థానంలో ఉండగా, జనవరిలో 79వ స్థానానికి చేరుకుందని నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్, కనెక్టివిటీ ఇన్‌సైట్స్ ప్రొవైడర్ ఊక్లా నివేదించింది. ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటు డిసెంబర్‌లో 49.14 ఎంబిపిఎస్ ఉండగా జనవరిలో 50.02 ఎంబిపిఎస్‌కి స్వల్పంగా పెరిగింది. కాగా ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటులో భారత్ నవంబర్‌లో 105వ స్థానంలో ఉండేది. ఈ ఓవరాల్ మొబైల్




స్పీడ్ సగటు గత డిసెంబర్‌లో 25.29 ఎంబిపిఎస్ ఉండగా, జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కు మెరుగుపడింది. జనవరి స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచ ఓవరాల్ సగటు మొబైల్ స్పీడ్ చార్ట్‌లో యుఎఇ అగ్రస్థానంలో ఉంది. ఇదే సమయంలో పపువా న్యూగినియా ర్యాంకు ఏకంగా 24 స్థానాలు మెరుగుపడడం విశేషం. ఇక ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటులో సింగపూర్ మొదటిస్థానంలో ఉండగా సైప్రస్ 20 స్థానాలను మెరుగుపరుచుకుంది.

# అదానీకి రుణాలు కొనసాగుతాయి: బిఒబి చీఫ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లకు గట్టి షాక్ తగిలింది. స్టాక్ మార్కెట్లలో ఆ గ్రూప్ షేర్లు పేక



మేడల్లా కుప్పకూలాయి. ఇప్పటికే స్టాక్ మార్కెట్లో ఆ కంపెనీల షేర్లు ఒడుదుడుకులకు లోనవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూపునకు రుణాలు ఇచ్చిన బ్యాంకుల గురించీ చర్చ జరిగింది ఏయే బ్యాంకు ఆ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ బయటపెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజర్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదుడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబైలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. రూ.5వేల కోట్లకు ఈ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్టు కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంకు ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్‌బెర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి చేరిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది. ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.


# వైశ్యాబ్యాంకు వడ్డీరేట్లు పెంపు




**ముంబై, ఫిబ్రవరి 20:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు (కెవిబి) తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వడ్డీని పెంచామని, సవరించిన రేట్లు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. కెవిబి అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సాధారణ ఖాతాదారులకు 7 రోజుల నుంచి 6యేళ్ల కాల వ్యవధి కలిగిన డిపాజట్లపై వడ్డీ 4 శాతం నుంచి 6.25 శాతం వరకు లభిస్తుంది. కొన్ని ఎంపిక చేసిన కాలవ్యవధులపై గరిష్టంగా 7.50 శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాలవ్యవధులపై అదనంగా 0.50 శాతం ఎక్కువ వడ్డీ వర్తిస్తుంది. 7-30 రోజుల డిపాజిట్లపై 4శాతం వడ్డీ, 31-90 రోజులకు 5.25శాతం వడ్డీ, 91-180 రోజులకు 6 శాతం, 181-270 రోజులకు 6.25 శాతం, 271 రోజుల నుంచి యేడాది డిపాజిట్లపై 6.50శాతం, యేడాది నుంచి 443 రోజుల డిపాజిట్లపై 7శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. అత్యధికంగా 444 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనుంది. 445-554 రోజుల డిపాజిట్లకు 7శాతం, 555 రోజుల డిపాజిట్లకు 7.25శాతం, 556 రోజుల నుంచి 3యేళ్లకు 7శాతం, 3-6 యేళ్లకు 6.25శాతం వడ్డీని బ్యాంకు ఇవ్వనుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలోనే నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో కొనసాగిన సూచీలు, మధ్యాహ్నం కాస్త నష్టాల నుంచి కోలుకున్నప్పటికీ, ప్రధాన సూచీలు కీలక మద్దతు స్థాయిలకు దిగువనే ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచుతుందన్న భయాలు ఇన్వెస్టర్ల అప్రమత్తతకు కారణమయ్యాయి. దీంతోదేశీయంగా ఆటో, ఐటిరంగాలు మినహా మిగిలిన రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. సోమవారం చివరికి సెన్సెక్స్ 311 పాయింట్లు క్షీణించి 60,692 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 100 పాయింట్లు క్షీణించి 17,845పాయింట్ల వద్ద ముగిసింది. దివీస్ ల్యాబ్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, హిండా



ల్కో, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, బిపిసిఎల్, బ్రిటానియా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకుయుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9పైసలు పుంజుకొని రూ.82.73గా ఉంది.

# ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు షాక్..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 20:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా సంచలన నిర్ణయంతో ముందుకు వచ్చింది. ట్విట్టర్ మాదిరిగానో ప్రీమియం వెరిఫికేషన్ సేవను ప్రకటించింది. సోషల్ మీడియా దిగ్గజం ప్రీమియం సేవలను ప్రారంభించడంతో ఇకపై యూజర్లకు భారం పెరగనుందని తెలుస్తోంది. అయితే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ పొందాలంటు ఇంటర్నెట్ బ్రౌజర్ యూజర్లు 11.99 డాలర్లు అంటే రూ.993 చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఐఒఎస్ యూజర్ల కోసం రుసుము 14.99 డాలర్లు అంటే రూ.1,241గా మెటా నిర్ణయించింది. మెటా తన ప్రీమియం వెరిఫికేషన్ సేవలను ప్రస్తుతం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో అందుబాటులోకి తెచ్చింది. త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఈ సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ నుంచి దీనికి సంబంధించి ఇప్పటికే ఒక సందేశం వెలువడింది. మైక్రో-బ్లాగింగ్ ప్లాట్ ఫామ్ ట్విట్టర్ ఇప్పటికే రెవెన్యూ పెంచుకునేందుకు సబ్‌స్క్రిప్షన్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. క్రియేటర్లు, బిజినెస్‌లు, దాని కమ్యూనిటీతో సహా ప్రతి ఒక్కరి కోసం విలువైన సబ్‌స్క్రిప్షన్‌ను రూపొందించాలనుకుంటున్నట్లు మెటా పేర్కొంది. పాత పద్ధతి ద్వారా ధృవీకరించబడిన వినియోగ దారులు వారి బ్యాడ్జ్‌ని కలిగి ఉంటారని మెటా స్పష్టం చేసింది. ఈ వారం మెటా వెరిఫైడ్‌ని ప్రారంభించింది. ఇందుకోసం స్థానిక ప్రభుత్వ ఐడితో యూజర్లు తమ ఖాతాను ధృవీకరించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.



# వాణిజ్యం

## పాక్‌లో ఆటోమొబైల్ పరిశ్రమలు మూసివేత!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 20:** ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుండగా, ఇప్పుడు పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. దీంతో వేలమంది ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ముడి పదార్థాలు దిగుమతి చేసుకోలేక పలు కంపెనీలు ఇప్పటికే పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిలిపివేశాయి. సుజుకీ మోటార్ కార్పొరేషన్ మరికొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిలిపివేస్తున్నటు ప్రకటించింది. తాజాగా టైర్లు, ట్యూబ్‌లు తయారు చేసే ఘంధారా టైర్, రబ్బర్ కంపెనీ తమ ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు చెప్పింది. ముడిసరుకు దిగుమతికి ఇబ్బందులు, వాణిజ్య బ్యాంకుల నుంచి కన్‌సైట్‌మెంట్ క్లియరెన్స్



పొందడానికి అడ్డంకులు ఎదురవుతున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ రెండు కంపెనీలు కేవలం ఉదాహరణలే. ఫెర్టిలైజర్స్, స్టీల్, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలు పాకిస్థాన్‌లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పాకిస్థాన్ విదేశీ కరెన్సీ నిల్వలు 3.19 బిలియన్ డాలర్లే ఉండడంతో దిగుమతులకు నిధులు సమకూర్చలేకపోతుంది. నౌకాశ్రయాల్లో వేలాది కంటైనర్ల సరఫరా నిలిచిపోయింది. పరిశ్రమల ఉత్పత్తి ఆగిపోయింది. వేల మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. పరిశ్రమలు మూతపడితే నిరుద్యోగం పెరిగి ఆర్థిక వృద్ధిపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని పాక్‌నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో పరిశ్రమలు మూతపడడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సుజుకీతోపాటు హోండామోటార్,టొయోటా మోటార్ కూడా కొద్ది వారాల క్రితమే కార్యకలాపాలు నిలిపివేశాయి. దీంతో పాకిస్థాన్‌లో కార్ల సేల్స్ జనవరిలో 65శాతం క్షీణించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.